BROWN BOOK

TIGHT BINDING BOOK

UNIVERSAL LIBRARY
OU_204521
UNIVERSAL LIBRARY

OUP—730—28-4-81—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81.6 Accession No G.T363

Author

Title

This book should be returned on or before the date last marked below

# నిశ్శ్రేయసానందము

విద్వత్కవిరత్న
ముత్యా సుబ్బారాయ దైవజ్ఞమణిచే
రచియింపబడి,

శ్రీ మంతెన సత్యనారాయణ రాజుగారి
(చెరుకుమల్లి P. B. ప్రెసిడెంటు)
సంపూర్ణసహాయమున గ్రంథకర్త గారిచే ముద్రింపబడినది

1953

కమల కుటీర్ ప్రెస్,
నరసాపురం.

(All rights reserved to the author)

వెల 1-0-0

# పీఠిక.

విద్వత్కవిరత్న శ్రీ ముత్య సుబ్బారాయుడుగారి నూతనసృష్టి యగు "నిశ్శ్రేయసానందము" నాంధ్రపాఠకులకు బరిచయముచేయు భాగ్యము గల్గినందులకు సంతసిల్లుచున్నాడను. రసరీతి వృత్తాలంకారాదులచేతను కథాసంవిధానకౌశలముచేతను, భాషాపాటవము చేతను పాత్రపోషణాచాతురిచేతను, సకలజనచేతో మోదకరము నున్నతాదర్శప్రదర్శకమును నైన యీకావ్యము కవిగారి యితర కావ్యముల సంప్రదాయము ననుసరించి, వివేకబోధకమై యలరారుచున్నది. ఈ గ్రంథమున నిస్సారమైన పద్యము మందునకైనను గానరాదు. ఏదోయొక చమత్కారమో, అలంకారమో యుత్కృష్టనీతిబోధయో మానవప్రకృతి పరిశీలనమో, బాహ్యప్రకృతి వర్ణనమో, లోకోక్తియో రచనాప్రాగల్భ్యమో లేని పద్యమిందు గన్పట్టదు. లోకోక్తులు, నీతులు, భావానుకూలభాషాగతులు, శబ్దాలంకారములు, అర్థాలంకారములు శ్లేషలు ప్రౌఢకల్పనలు, ప్రాసపాటవము ప్రత్యేక రచలజిహ్వానిరోష్ఠ్యము వంటి చిత్రకవిత్వములు పెక్కులిందు గన్పట్టగలవు. భావములలితము. భాష సుకుమారసదృశము నిర్దుష్టమును.

ఈ కవిశ్రేష్ఠుని కవితాప్రావీణ్యమునకు జోడైనది, కథాసంవిధానకౌశలము. దీని రచన నారంభించిన తొలుదొల్త గ్రీకురాణి యగు క్రిస్టెల్లా, నామదికి గోచరమై పిదప మాయమైనది. ఆమెకథ వలె దుఃఖాంతముగా గాక నిక్కలి యద్భుతమగు సుఖాంతముగా నిది చిత్రింపబడినది. ప్రతిపాత్రమును తీర్చిదిద్దినయట్లుండి వివేకమును వెదజల్లుచున్నవి.

సతీపతిధర్మములు, రాజధర్మములు, సచివధర్మములు, మానవ ధర్మములు, ధర్మవిజయము మున్నగునవిందు చక్కగా వెలయింపబడినవి. ఈ గ్రంథము విద్యార్థులకు భావభాషాభివర్ధకమగుటచే పాఠ్యగ్రంథముగ సర్వవిధముల తగియున్నది. ఇద్ది విద్యార్థులకేకాక విజ్ఞానపిపాసువులకును విందొనర్చుననుట సుంతయు నతిశయోక్తి కానేరదు. చదువుకొలదియు పాఠకులే యిందలి గుణములు గ్రహింపనేర్తురుగాన విస్తరభీతిచే నింకు వ్రాయవిరమించుచున్నాడను.

జటావల్లభుల పురుషోత్తం M. A.

ఓం

# యోగ్యతాపత్రమ్.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యయమనియమాద్యష్టాంగ యోగానుష్ఠాన నిష్ఠాగరిష్ఠ, తపస్సంపన్న, సకలనిగమాగమసార హృదయకాండతత్త్వ ప్రవర్తక, భక్తకామ్యకల్పద్రుమ, సర్వతంత్ర స్వతంత్ర పరమపావనీయ ద్రవిడదేశాంతర్గత చిత్రానదీతీర త్రికూటాచలక్షేత్రనివాస, శ్రీదత్తాత్రేయ మఠాధీశ శ్రీసిద్ధేశ్వర పీఠప్రతిష్ఠాపనాచార్య శ్రీశంకర భగవత్పాద పద్మారాధక, శ్రీమౌనానంద స్వామి పర్యాయపద విరాజమాన శ్రీశ్రీశ్రీ శివచిదానంద సరస్వతీ స్వామినామాజ్ఞానుసారేణ శ్రీసిద్ధేశ్వర పీఠాధిష్ఠితానాం అనేక భాషాకోవిదానాం శ్రీమత్పరమహంసేత్యాది సకలబిరుదావళీ విరాజమానానాం శ్రీశ్రీశ్రీ జగద్గురు విమలానంద భారతీస్వామినాం కరకమల సంజాత శ్రీకుర్తాళపీఠాధీశ్వర శ్రీశ్రీశ్రీ జగద్గురు త్రివిక్రమ రామానంద భారతీస్వామిభిః, అనేకమండల దత్తశిరోన్యపన్యాస విరాజమానైః.

పశ్చిమగోదావరీ మండలాంతర్గత శ్రీ రామానుపురీ వాస్తవ్యస్య శ్రీముత్యవంశదీపక బ్రహ్మ సుబ్బారాయశర్మణో జ్యోతిషకవిత్వ వేదాంత శాస్త్రేషు ప్రజ్ఞావిశేషం పండితసమక్షం పరీక్ష్య నిశ్చిత్య ముదా నారాయణస్మరణపూర్వకే ఆశీర్వాదపురస్సరేచ దత్తే ఇమే బిరుదే.

(1) దైవజ్ఞమణి (2) విద్వత్కవిరత్న ఇతిచ ఇతి నారాయణస్మరణమ్

శ్రీ త్రివిక్రమ రామానందభారతీస్వామి

సిద్ధేశ్వర పీఠాధిపతి, కుర్తాళము. తిరునల్వేలిజిల్లా

లైఫ్ ప్రెసిడెంటు, శంకరవిద్యాలయము బాపట్ల.

శ్రీరామపంచాయతన బ్రహ్మవిద్యాలయం; అనకాపల్లి.

శ్రీవేదపరిషత్. విజయనగరం; శంకరమఠం. విజయవాడ.

# విజ్ఞప్తి

కం. పదితొమ్మిది వందలము
ప్పదియారవ వర్షమందె ప్రభవంబగు ని
య్యది వచ్చెనేటి కచ్చున
కు, దయన్ నెచ్చెలులు హెచ్చుకూరిమిఁ దేరన్.

మ. స్వసృష్టిన్ వేగముగించినన్ గని తమిన్ బద్యావళిన్ వ్రాయఁజే
యక నిద్రింపని గణ్యుఁడౌ గిడుగువంశాంభోధి చంద్రుండు జా
నకి రామాఖ్యునికిన్ గృతజ్ఞుఁడనుతన్ మాన్యాత్ముసాయానఁ గా
కిఁక నేనీపదునేడు వర్షములలో నేకావ్యమున్ వ్రాయమిన్.

మ. వశిమా నాకనకిచ్చునాఁడెకొని కావ్యంబచ్చునందెచ్చి భ
వ్యశుభోక్తిన్ ననుగౌరవించిన లసత్వాంగూరి వంశాంబురా
శి శరత్కాల నిశాతుషార నిలయున్ శ్రీనారశింహాహ్వయున్
దశదిగ్వ్యాప్తయశోవిశాలుగదయన్ దైవంబుకాపాడుతన్.

కం. స్ఫుటభక్తి నీకు వేడెద
నం। కమలకుటీర ముద్రణాలయనాథుం
దం। కున సమయమునకు నా
కిటు సాయంబైన సఖులనెల్లర బ్రోవన్.

మ. అనుబంధమ్ముగ వ్రాసి చేర్పఁబడు పత్రాళిన్ గడున్ వేగ మ
చ్చునకున్ దెమ్పుట హెచ్చుసాయపడు సంశుద్ధాంతరంగాన బొ
ల్చిన యా కేసరి ముద్రణాలయ విభున్ శ్రీపైడిమర్యాఖ్య వం
శ్యుని నైశ్వర్యము లిచ్చిబ్రోచుహరి శ్రీసూర్యప్రకాశాహ్వయున్.

గీ. ఎంతజాగరూకతతోడ నేర్పఱిచిన
నచ్చుతప్పులు దొర్లంగ నయ్యెవిందుఁ
దుదిని జేర్పంగఁబడియె వానిదయఁగాంచి
కలుగు శ్రీమకు క్షమింతురుగాత బుధులు!

శా. శ్రీరమ్యమ్ము బుధాళిగమ్యము గుణశ్రీసౌమ్యముల్ బండితా
లీరాజన్నిలయమ్ము నా చెఱుకుమల్లి గ్రామమందెన్నికన్
మీరం గల్గిన క్షత్రియాన్వయమునన్ జెన్నొందు శ్రీ మంతెన
స్ఫారోద్వంశమునన్ యశంబుగనెఁ బ్రజ్ఞన్ బద్మరాజెంతయున్.

మ. అతివిఖ్యాతి వహించి మించిన ఘనుండా పద్మరాజాఖ్యుఁడా
దృతిఁ బత్నీ తిమ్మయందుఁ గాంచె సుతులన్ ద్రేతాగ్నులో యంచుఁ గీ
ర్తితమూర్తిత్రయమో యటంచు జనులార్యుల్ స్తోత్రముల్ సేయఁగా
నతుల ప్రౌఢవృత్తైన ముఖ్యవ్రతను విఖ్యాత ప్రభావాఢ్యులన్.

సీ. వీరిలో జ్యేష్ఠుండు వేంకటపతిరాజు
వితరణ ఖనియంచుఁ బేరుఁ గాంచె
ధీరుఁడందు ద్వితీయుఁడౌ రంగరాజాఖ్యుఁ
డలిదైన్యపరుఁడుగా యశముఁ గాంచె
నమలుఁడందుఁ దృతీయుఁడగు దుర్గరాజాఖ్యుఁ
డుదకంబులిడి కృష్ణులో నరఁ బెంచె
స్థానిక సంస్థలీలని వహియింపఁ బ్ర
సిద్ధకార్యము లెన్నొ చేసి మించె
నందు రంగరాజాఖ్య సౌమ్యగుణపేటి
కమల లక్ష్మీనరసమాంబ యందుఁ బొడమె
ప్రథితరఘురామ చింతాపరాయణుండు
ప్రణుతి సుగుణుండు సత్యనారాయణుండు.

సీ. భూపతిరాజు లక్ష్మీపతిరాజాఖ్య
దాతయే వాని మాతామహుండు
వేంకట నరసాఖ్య విశ్రుతనామంబగు
నాద్యయే వాని యమ్మమ్మగారు

వేంకటకృష్ణరాజాంకిత యాచక
  త్రాతియవని జ్యేష్ఠమాతులుండు
ప్రథితవేంకటనృసింహరాజాఖ్య సద్గుణ
  మణియెవ్వని ద్వితీయ మాతులుండు
నట్టి సద్గుణవ్రాతు దయాసమేతు
భవ్యగుణపూతు క్షత్రియవంశజాతు
నార్తసురభూజునుతియింతు నమలతేజు
నలఘు తిరసత్యనారాయణాఖ్యరాజు.

శా. లేఖోల్లక్షణమండితంబయిన బల్ పెన్మెత్స వంశంబునన్
ముఖ్యుల్ బంధితకీర్తి తాఖ్యురసదీప్తుల్ సూర్యనారాయణ
ప్రఖ్యాతోన్నత రాజపుంగవుని విద్వల్లోకభిత్తుల్ మామగా
విఖ్యాతింగాంచె నీమహామహుఁడు సంప్రీతాత్ముఁడై యెంతయున్.

ఉ. మాయురె! యేమి చెప్పనగు, మంతెన వంశపయోధిచంద్రుఁడై
శ్రీయుతుఁడున్ సుకీర్తియుతుఁడు శిష్టజనస్తుత సద్గుణాఢ్యుఁడున్
న్యాయపథానువర్తియును నంతయు నేర్చినవాఁడైన సత్యనా
రాయణరాజశేఖరుని మహత్తర సచ్చరితాప్రశస్తులన్.

వ. ఒనవిత్త పవిత్రబలాఢ్యుఁడయ్యుఁ గనఁజీమిత్రాత్రగర్వంబు, సా
గినముల్ శేరఁ డధర్మపద్యనుఁ ఇరహ సుంగట కాంక్షించు, వి
త్యాపిరాడంబరజీవిధ్రైమను సవంతాత్మ్యన్నతిన గ్రాలి, కా
వున. బంచాయతిబోస్థ పొందుపిడ కెన్నం డిరిడవాడ్డుగల్.

కం. సిరియును వాణియు నొక్కట
నరలరు భువినన్న వార్త వమ్ముగ మిగులన్
సిరినొంది కావ్యవిదుఁడై
కరమరుదుగ ననుసీయుండ గాంచెడిటన్.

శా. అసామాన్యాత్ముని లేమ యుప్రతిమురాలౌ నా యశంబాందుల
తీక్ష్ణసీతాఖ్యను దైవభక్తిఁ బతిభక్తిన్ దీనదాసాదర

ధ్యానసక్తిన్ వరదానశక్తి ఘనవిద్యారక్తి యుక్తిన్ మహో
ల్లాసం బేసమయంబునం దెసగి కల్లల్ లేని సద్భక్తులై.

ఉ. ఆయిలు సొచ్చివచ్చు ప్రతియాచకుఁ డర్థియు బంధుగుల్ సఖుల్
శ్రీయుతులైన నిర్ధనులు శిష్యులు పండితులైనఁ గూడ యా
హాయని హాయినొందుచు దదర్పిత సత్కృతి గౌరవాదరా
మేయ విధానముల్ గుఱిచి మేలుగఁ బల్కుదు రెల్లకాలమున్.

గీ. ఆసతీపతులిరువురు నఖిలసద్గు
ణాళినొకరొకరిని మింతురందు మరియు
కేవలము రామగుణసీమ గేముగోము
ప్రేమనోము నేసురకేమి క్షేమమలర

కం. మచ్చునకుఁ బొందుననే
పొచ్చములేనట్టి సుగుణమూర్తుల గనినా
యచ్చపుయుగ్మము ముచ్చట
హెచ్చగ ఘటనొక ప్రసిద్ధిల్లరు బొగడన్.

చం. తనయుఁడు రంగరాజు సుబుధప్రతతి సన్నుతుఁడౌచు నాంగ్లప
ధ్యనుఁ గొనునాండెఁ బట్టము, సుతామణి సీతయు సీతయైన సద్వ
ర్తనమున వంశకీర్తులఁ గరమ్ముఁ దిరమ్ముగఁ జేయు వీ
రిపి సుఖసంపదాయువులఁ బ్రేమనుఁ బ్రోతురుగాత దేవతల్!

ఉ. ఆకులఘుప్రవర్తనుఁ డువంచితకీర్తియుతుండు సత్యనా
రాయణరాజ నామమిమలాత్ముఁడు నేరిచియుంచినట్టి ని
శ్శ్రేయస సచ్చరిత్రమును ప్రేముడి నచ్చునఁ దెచ్చు మూల్యమ
త్యాయతలీల నిచ్చుటకు నాస్థనుఁ జూపెసముత్సుకంబునన్.

శా. ఆయుస్సత్వసుఖాయురున్నతులు సమ్యక్స్థలిఁ బెంపొందగా
నాయీశావి సమస్త దేవతలు ప్రేమానంద పూర్ణాత్ములై
పాయంబొందుదుగాక వీరలకు నీసద్వంశ జాతాళికిన్,
గేయంబైన ప్రసిద్ధకార్యతతులన్ క్షేమంబిడన్ దాన్నస్థలిన్.

శా. శ్రీవాణీశ రమేశ శీతనగజాచేతోధవుల్ భూరిధీ
ప్రావీణ్యంబుల నీజగాలన్ సృజియింపన్ బెంపనుంపంగ నే
భావాతీతుఁడు నిల్పి వారిఘనసేవల్ పొందునామూర్తి నా
కేవేళన్ విజయోన్నత ప్రదుఁడుగా నెంతేనిఁ గాపాడుతన్.

శా. శ్రీమద్దివ్యమునీంద్ర సేవితలసచ్చిద్వ్యాక్రముఁడున్, నిత్య ని
ష్ప్రాక్యముండాద్యుఁడు నామరూపగుణ నిస్సంగుండ యుండున్ జగ
ద్ధాముండయ్యును ధర్మరక్షణకు నిత్యంబున్ బ్రయత్నించు శ్రీ
రాముండీకృతి నెల్లకాలమును సంరక్షించు నాతన్ గృపన్.

కం. గణనాయకరూపంబున
గణుతింపగఁ బడుచు విఘ్నగణ వారణకా
రణచణుఁడై తగుశివుచ
రణమెంచెద నాదు కృషికరమ్ము ఫలింపన్.

చం. అమలినలీల నాదుహృదయాంతర పీఠమునందు నీదు ది
వ్యమహితరూపమున్ నిలిపి ప్రాంచితభక్తి నుతించెదన్ భవ
ద్విమల కృపార్ద్రదృష్టి నను వేఁగని నాకులలిన్ స్రవింపఁజే
యుము సుకవిత్వధారను మహోత్తము లెల్లరు మెచ్చ భారతీ!

మ. సరసజ్ఞాన కవిత్వ చూతవిటపీశాఖాస్థితుండై నిరం
తరమున్ నిస్తుల రామనామ మధుకోద్యన్నామ గానంబు సుం
దరలీలన్ దిశలెల్ల మ్రోఁగొన దద్దన్ జేయు వాల్మీకి భా
స్వర సత్కోకిల నాశ్రయింతు సుకవిత్వంబబ్బ నత్యంతమున్.

కం. వేదవయోనిధులన్నిటి
మేదురమతిమె మథించి మేలగుసారం
బాదృతి కవితల గూర్చిన
యాదివ్య కళా విలాసు వ్యాసునుతింతున్.

గీ. తక్కరగు సంస్కృత కవీంద్రతతికి మ్రొక్కి
యాంధ్రకవినేత లెల్లరు నభినుతించి

భవ్యులగు పెద్దలకు భక్తి వందనమిడి
తొలఁగఁగాకవికాకముల లలివేఁడి.

కం. లోకంబున సత్కవిజన
లోకోచ్ఛిష్టముల నేరి లోఁగొని మను నా
కాకవికాకములను గడు
నాకాంక్షించెదను దూరమందున నుండన్.

చం. గురువులభక్తిఁ గొల్చి కవికుంజరులన్నుతిజేసి దేవతా
స్మరణభివాదనంబిడి ప్రబుద్ధుల నాత్మఁదలంచి ధర్మవి
స్తరమగునట్లు లీచికుకతన్ రచియింపగ బూనితిన్ సుధీ
వరులు రసమ్మగ్రోపి సహుపందగు నాదగు సాహసక్రియన్.

ముత్య సుబ్బారాయుడు.

# అభిప్రాయములు.

మ. అతిరమ్యమ్ము, లసత్కవిత్వమహిత, మ్మత్యద్భుతాపాదిచా
రిత్రవృత్తమ్ము ప్రశస్త నీతికల నొప్పారెమ్ముఁ జంచత్కళా
న్వితమానందరసైక వాసముగు నీనిశ్శ్రేయసానంద సత్
కృతిరత్నమ్ము ప్రశస్తిఁ జెందు జగతిన్ శ్రీసుబ్బరాయాహ్వయా

సీ. మోహవిస్మయా సంపాది, మేలుకొయ్య
గాధ సురాగంగ స్వకపోల కల్పితంబు
బుద్ధికల యువిధారా, నీబుద్ధియుంక
సుజనులకు నెల్ల స్తుత్యంబు సుబ్బరాయ!

శ్రీకవిరత్న కాకర్ల కొండలరాయ శతావధాని.

ఉ. శ్రీయుతముత్య వంశ్యుఁడు రచించిన యీరమణీయమైన ని
శ్రేయస కావ్యమున్ జదువఁజేకులు మోదము నీతియుబ్బ ధా
రాయుతమై కవిత్వము విరాజిలుచుండుటఁ బారకాళికెం
దేయెడ నాదరంబొదవదే! బుధులెన్నగ! సుబ్బరాయనిన్!

శ్రీ నాదెళ్ళమేధా దక్షిణామూర్తిశాస్త్రి బందరు

శా. శ్రీమద్వేదశిరః ప్రబోధితవచ శ్శ్రీబోధనాథుస్యుఁడై
శ్రీమత్స్తోముఁడు సర్వకర్మవిదుఁడున్ దివ్యత్తపశ్శాలి స
ర్వామర్త్యస్తుత భూరిసద్గుణగణోద్యత్ప్రాభవభ్రాజితుం
డై మానీశ్వరుఁడా వశిష్ఠుఁడతులఖ్యాతి న్వెలుంగొందెనుఁ.

గీ. అతి విమలమైన శాంతశమాదిసుగుణ
మంజరీ కల్పిత సకలామర్త్యమర్త్య
భోగజాలురై యశమును బొందగనిరి
ఛవిశాతమించు మైత్రావరుణులు.

గీ. వేదవేదాంగ వేదాంత వివిధమార్గ
విమల బోధనవర్తన సుమహిత చరి
తాఢ్యుఁడన నొప్పి కడు నొప్పునొంది మిగుల
నెగడి పొగడునుగాంచె కౌండిన్యమునియు.

శా. ఏగోత్రంబిల వీరలాదిబుధులై యేపార నొప్పారు నా
గ్యాకారౌదార్యగమాపునీతవిలసత్కౌండిన్య గోత్రంబునన్
ఁ గుణ్ ముఖ్యసమాఖ్యుఁ గ్రాలు నొక వంశంబందు జన్మించె నం
తే గోమొందుచుఁ బుల్లయాహ్వయుఁడు సర్వేశప్రవృత్తిన్ గడున్

చ. అల హిమశైలజా మృదుహృదంబుజ నాయక పాదవారిజా
తలలిత బంభరుండయి పదానిగమాగమ దివ్యపాండితీ
విలసితుఁడైన యవ్విమలవిప్రునికిన్ నరసాంబకున్ మహో
జ్జ్వలమతు లిర్వురాత్మజులు సంభవమందిరి దృగ్యగంబునాన్.

చం. విమలవివేకి యవ్విదితవేద్యుఁడు వేంకటరామసోమయా
జి మొదటిపుత్త్రుఁడై యశముఁ జేకొని యజ్ఞముజేసి మించెఁ దా
నమలమతిన్ ద్వితీయుఁడు మహత్తర సూనృతవాగ్విలాసియై
విమల యశోన్నతిన్ గనెను వేంకటరామ సమాఖ్యుఁడెంతయున్,

కం. ఆ వేంకటరామునకును
నా విమలుని వెలది సుబ్బమాంబకు గొడుకుల్
దేవి త్రితయంబనగా
నావిర్భవ మొందిరి మువురాత్మజులలర్.

గీ. ధాత్రికవులలోన విఖ్యాతి దాన
ధర్మములఁజేసి మించిన దైవసముఁడు
మాన్యగుణుడు సుబ్బారాయ మహితకీర్తి
యాలమి వేంకటరాముని జ్యేష్ఠసుతుఁడు.

ఉ. శ్రోత్రియవంశమందు స్మార్తమునఁ జక్కనిపాఁడిమెయిమించి సర్వసం
ప్రీతిమెలంగి క్షీరపురిఁ బ్రఖ్యగఁ గ్రాలిన సుబ్బరాయ వి
ఖ్యాతుని కల్లసోమమయు నా నరసాంబయు లక్ష్మిదేవియున్
బూతలు సోదరీమణులు భూరియశః పరిపూర్ణ లెంతయున్.

సీ. "భూసురాన్వయ శుక్తి ముక్తాఫలంబు నా
జనియించి యామ్నాయసమితి నెల్ల
సాంగార్థముగ దాము చదివి శిష్యాళికి
నధ్యాపనముచేసి రార్యసభల
కటుకంగన నొక్కకణమైన యర్థుల
కిడనిచో దివ్యాన్నమిడిరి వీరు
వేంకటరామాఖ్య వెలసె నవ్వారుధాత్రి
వితరణమ్మున కర్ణు వెరగుపరచి

గీ. ఆయనకు సుబ్బరాయాఖ్యు డవతరించె
జీర్ణదేవళముల బాగుచేయుటలును
పేదలకు వివాహములు గావించుటలును
పెరకు సాయపడుటలును వీరివేశ్క."

శా. ఆవంశంబున సుకవీంద్రులెందరో తదీయంబౌ చరిత్రంబు సం
భావింపన్ గనియుండు నిగర్వియగు సుబ్బారాయ ధీశాలి సీ
తామాంబను సాధ్విఁగాఁగొని సుపుత్రశ్రేష్ఠుల ముగ్గురన్
దావాహిన్యత్రయమట్లు కాంచి ఘనమోదంబొప్పఁగా వర్ధిలెన్

శా. శ్రౌతస్మార్తములందు వైద్యమున చంచద్ధర్మశాస్త్రంబునన్
జ్యోతిశ్శాస్త్రమునందు ప్రజ్ఞ గడు విజ్ఞుల్ మెచ్చఁగాఁబొంది వి
ఖ్యాతిన్ గాంచెను రామలింగ లసదాఖ్యున్ జ్యేష్ఠుఁడా ముగ్గురన్
జేతోమోదముఁగాఁగ జేకొనితమిన్ శ్రీసుబ్బమాంబాసతిన్.

ఉ. కోరితసంగ నే నడచి కూరిమిఁ జూపపయిన్ బరుండి వే
నూటికిఁబోయి వచ్చు నొక యోధునిమాదిరి బంధుమిత్రులన్
జేరి యొకొక్కరిన్ గని ప్రసిద్ధముతో హితముల్ వచించి యే
వారును బలత్కరించకుడు వంతను చెందకుడంచుఁ బల్కి సు
స్వారమునంబుతో నుపనిషత్స్వరవంబొనరించి ప్రాణముల్
స్వీలయము సేయను సద్ధిమహిమోన్నతి ప్రస్తుతిన్ గనెన్.

కం. ఈ ముగ్గురిలో గనిష్ఠుం
డౌ మాన్యుఁడు వేంకటరామయాఖ్యుఁడు వెలయున్
గామేశ్వరీ సతీయుతుఁ
డామోదకరాంతరంగుఁడతిధృతిఁ ఘనుడున్.

చం. నిజపురి కేబదామడను నిల్వగనై మృతి పైకొనంగ న
క్కజముగ నప్రయత్నముగ గానగనౌ తన దత్తపుత్రితోఁ
డుఁజనువులీలఁ బల్కుచు హరాన్వితు, శాంతముమీరఁ దారకో
గ్రజపముతో మృతింగను నఖండపవిత్రుఁడు తన్మహాత్ముడున్.

ఉ. స్థాయదమేయకీర్తియు నవార్యమనస్థదార్ఢ్యశోభితుం
డాయత లౌకికాగ్రణి నిరంతర తారకనామ చింతనా

మేయ మతిప్రభాసురుఁడును మేదురవర్తనుఁడైన సూర్య
నారాయణమూర్తి మజ్జనకుఁడందున మధ్యముఁడుత్తమాత్ముఁడున్

చం. తలగడ ఎత్తు జాలపిట దాపుగనుంచు మటంచుఁబిల్చి ని
శ్చలమతి నాయొడిన్ దలను జక్కఁగఁజేర్చి జ్యేష్ఠసోదరుం
డలమిని వేదశీర్షములు నింకొకపక్కనుఁ దారకంబు నేఁ
బలుకుచునుండ సద్విహితబంధులఁ జుట్టును జేరి పిల్వ గుం
డెలఁబయిఁ జేయివైచికొని దీవిగ శాంతమనంబుతోడఁ బ్రో
జ్జ్వలగతిఁ దానుఁ దారకముఁ బల్కు యఖండితహాసవక్త్రుఁడై
యలఘుశిఖిన్ శరీరమును హాయిగ స్వీయగృహంబునందు ని
స్తులగతిఁ బీడు మజ్జనకుఁ గోరపుఁబుణ్యముఁ బ్రస్తుతించెదన్

ఉ. న్యాయపథానువర్తిని యనంతమహాసురదేయనిష్ఠ గా
మ్నాయచయుల్ దపోనిధి ననారతవైదిక ధర్మశీల
రేయు సమస్తసద్గుణగరిష్ఠు విశిష్టుఁడు స్సు సూర్యనా
రాయణ దీక్షితాహ్వయు ధరామరవంశవరిష్ఠుఁ దలంప్రగన్.

ఉ వేదనగంబుఁగాగ పృథివీతలమందు సమస్తదిక్కులం
దాదరణీయవాదులు మహాత్ములుఁడా కనకావధానియుఁ
మేదురకీర్తియుక్తుఁడు నమేయమహోత్తమ ధర్మశాస్త్రవి
ఖ్యాదళితాఘజాలుఁడగు కామయయున్ బినతండ్రులయితగన్.

సీ. జ్యోతిష భైషజ్య సత్కవిత్వకళాప్తిఁ
గ్రాలెడి వేంకటరమణమూర్తి
అతులిత సాంస్కృతవ్యాకరణాది శా
స్త్రముల బోధించిన రామమూర్తి
అతులోపనిషదర్థతతిని హిందీఁ బ్రజ్ఞ
నలరారు సూర్యనారాయణుండు

ఆస్థానముల భూరియశమందుచున్న సం
గీతశాస్త్రజ్ఞుండు కృష్ణమూర్తి

గీ. ప్రఖ్యాతులఁగఁ గ్రాలఁ గాల్నాధభట్ట వంశ
దీపమైన కామేశ్వరీదేవి తనదు
సాధ్విఁగాఁగఁ జేకొనుచు మజ్జనకుఁ డెలమి
సర్వవిధ సౌఖ్యజాలము లుర్విఁ గనియె.

ఉ. ఈశ్వరభక్తిరీఁ గను నిజేశ్వరభక్తి నిమించి సౌమ్యగా
విశ్వనుతాఖిలార్యగుణపేటిగ మీటగ సాటివారిలో
శాశ్వతకీర్తినిన్ గనిన సాధ్వికి నాజనయిత్రియైన కా
మేశ్వరినిన్ మదీయసిత మేదురభక్తిఁ దలంచి మ్రొక్కుదున్.

క. వినయము భక్తియు రక్తియు | బెనఁగొన బిట్టభినుతింతు విమలచరయశో
ధనులును విజ్ఞానఘనులు | ననఘుఁడ వినుతిఁ గన్నయట్టి పితరులన్.

---

## షష్ఠ్యంతములు.

కం. శ్రీకరునకు ముక్తిపద
శ్రీకరునకు భక్తజన వశీకరునకు మో
దాకరునకు జయకరునకు
శ్రీకాకుత్స్థాన్వయాబ్ధిశీతకరునికిన్

కం. ఖండిత చండారికధను
ర్దండునకు ద్దండకీర్తి తతిపూర్ణ బ్ర
హ్మాండునకు కాండకాండా
చ్ఛండితరిపుషండునకు యశశ్శౌండునకున్.

కం. పృథుల రఘువంశదుగ్ధాం
బుధిపూర్ణ సుధాకరునకు మునివరకథి త
ప్రథిత చరితా ప్రకరునకు
బుధనుత కళ్యాణ సుగుణపూతవరునికిన్.

కం. వనజోపమ నేత్రునకును
వనజభవాద్యఖిల దివిజవారవినుత పా
వన జీవన ఘనునకు యా
వర జాతకుగుణభుజంగ పతీంద్రునకున్.

కం. శ్రీరామునకు మునిమనో
భోరుహ హాధామునకు భుక్తిముక్తిప్రద సు
స్ఫారిత నామునకు, దనుజ
వారవిరామునకు భక్తవరకామునకున్

సీ. పాదసరోజయుగ సమర్పణముగాఁగఁ
గనువినయము మెప్పనిపుడు బల్కుంగనున్న
యట్టి నిర్వ్యయసానందమనెడి కావ్య
మునను గల కథాక్రమ మెట్టిదనినఁ గ్రమత.

---

## కవిగారి ఇతరగ్రంథములు

1. భక్తితత్వసుధాలహరి
2. హితైషిని
3. విదుషి (పద్యములలో నవల)

వలయువారు:- ముత్యాసుబ్బారాయుడుగారు, పాలకొల్లు
ప. గో. జిల్లా. అనివార్యుడు,

# నిశ్శ్రేయసానందము.

## ప్రథమాశ్వాసము

కం॥ శ్రీమద్వాణీశ రమే
శోమేశ్వరరూపరత్నకోత్తమ విబుధ
స్తోమా సకలాపనివృత్తామా!
రఘువంశసోమ! రాఘవరామా! 1

కం॥ "శ్రీమంతాబను భాస్వ
ద్ధామశ్రేష్ఠ్యము సమస్తదిగ్వ్యాప్తయశ
శ్శ్రీమంతము నైష్ఠానిక
ధామంబుల నగుచు భారతక్షితి వెలుఁగున్. 2

చం॥ కలుషముల తొలఁగబట్టు బుధకాంక్షము చేరెడి రచ్చపట్టు శ్రీ
కలితుల చేరిపంట యధికాగమదాంఘుల కర్గమంట తేనె
లలనకుఁ బాలగంప విమల శ్రితకోటికి పైడికొండయున్
ఖలతృణవాళికిన్ జ్వాలనఖూకము భారతఖండమొంతయున్. 3

శా॥ కర్మపాత్రిభవమున్ వివేకము నశక్యంబైన యూత్సర్థితిన్
ధర్మాంతర్గతమర్మముల్ చెప్పి శాస్త్రస్తోమముల్ చేవమై
తీర్మానించి సమస్తదిక్తటములన్ జెల్విన్ గనన్ మించియే
కర్మంబివ్వడు హిందుదేశమిటు వెన్కన్ బట్టె నన్నింటిలోన్. 4

కం॥ శ్రీకౌశికునార్చెసి వేళల
నానుచు ధర్మం బధర్మ మెఱుఁగక మని మెం
తేనియుఁ బొఱుకుచుఁ గొందఱు
కానిపనులు సేతురేమి కర్మము జగతిన్! 5

చ॥ అనవరతంబు మృత్యువశులై చరియించుచు నుండఁ బోవు దే
హను సరిగాఁగ నెన్నుచు గొలంతియు రామి, ధనంబు దుఃఖభా
జనమనియుం జరించెడుఁ గళాలిచయు లిబ్బనహుంకృతికే ధనా
ర్జనమును దుష్టకృతులుగ సల్పుచు మృత్యువుఁ డెందెఁ నూయతో! 6

ఉ॥ దేహమునాది నాటకము చేయు సమంగ తిత్తియు చేసనం
తోషము చెలరేఁగ నైజపుఁ దనున్ మఱపొందుచు నాట్యహోమగా
మాపణ మొందు భంగిని తమత్త్వము పొందిన తాను తన్నుఁ దేఁ
ద్వేషము సంగముల్ మఱచి చేలఁగనా సహజేము మాయతో! 7

గీ॥ పాపానము నెక్కి తన్నైవభవముల మఱగి
దిగపడియు పోటు నుగను వెతగును బోలి
యేకో కారణముగ గొన్న యీరేకీర
విషయముల ముగ్గి తనసత్యరీతము మఱచు! 8

చ॥ ఎటకో వనంబులందు వసియించెడి కొండలఁ గూర్చితాని, రయ
శ్కటు నోకజాతిఁ గూర్చియు నోకానోక సంతతిఁ గూర్చితాని యీ
స్ఫుటముగు వేదశీర్షమున బోధజనించెను, మెల్లవారు సం
తటను సమస్తకర్మములఁ దద్దయు గాంచగ గాని నిచ్చలున్! 9

క॥ లో వెలి దానును నాత్మయె
గా విమలవివేకము పోయిఁ గనుగొని ముక్తిం
బొావిధిని స్వీయకర్మము
గావించు నసంగు డెనగగా భువి దివిజా! 10

ఉ॥ ఏది సమస్తపక్షహిత మిద్ధజగత్ప్రతిపాదితంబు గం
చాదిమునుల్ వచింతురో తదాపనిషత్ప్రతిపాదితాంచితా
హ్లాదపథంబు వీడికొని స్వాగ్రమనంబులఁ దోచు మార్గమే
యూని వచించుచున్న యదియుత్తమమౌనె పథమ్మె ప్రపంచదో
ఖ్యోదయుకాగి తాఁగలదొకో మతియుక్ వెతఁగూర్పఁగాని సుం
దేదన జెందకుండవు సుమీ నిగమాంత విచారశాస్త్రసం
వాదము లెందుసంస్కరణ వట్లని కాని సనాతనప్రబో
ధాదులయందు గాని విధియంత్రటి వాకు కడంగియుండినన్
గాదని యొక్కవేళఁ గనుగాసిలి సంస్కరణం బొకండు ను
త్పాదన జేసి యున్నఁ బ్రతిభఁ బ్రకటించి సనాతనంపు న
ర్మాదుల నొందువట్టి యడిగూరపఁ బ్రచారము సల్పినఁ మహా
ఖేదమె యొట్టుకుంగలుగఁ గేవల మాత్మ విధానయత్నమం
దేదిగ జేయు; మాదియుల నేటికి జెల్పగ! నెన్నియొన్నిధ
ర్మాదులు మాచుచుండఁగ రయంబుగ మారుచుచుంట లేమ? ధీ
భేద మతప్రతాది బహుభేదము లన్నియు వేదశీర్షసం
చోదిత ముఖ్యసూత్రము లమాయలచే విడనాడి స్వేచ్ఛమై
సోదపుసం వొకానొక రసభ్రమనంబుల స్వాన్తకాంక్షచే

కోఁదలపుల్ జనించు నెమ్మహోకద లక్ష్మియుఁ బోయి చాతురిన్
వైదికశాస్త్రజాలముల వానిసమర్థనఁ జేయఁజూచుచున్
భోగులమం చహంకృతుల శూన్యవివాదములందు మున్గుచున్
భేదము వృద్ధిచేసికొని బిట్టును జట్టలఁ బుట్టఁ జేయుటన్
గాదె జనించుచుండెడు' నఖండబలంబుల నార్యధర్మముల్
మేదిని నుద్ధరింపు! డికమేయఫలమ్ములుగల్గు శాంతిసం
పాదన కింతకంటెను నుపాయము లేదు ధరిత్రి ధీరలా
సోదరులందు భూరిసుగుణోన్నతులందు మతప్రచారకా
హ్లాదమనస్కులందు సముదంచిత సంస్కరణాభిలాషులం
దాదరమొంది యీవిషయ మాత్మల నిల్పెడినేని భూరిస
మ్మోదకమై యెలర్పం గలిగి పూతతరంబగు దేశమన్నటన్ !”

శా॥ ఈగీతింగడఁ గ్రొప్పేయముగ నెంతే సూక్తి రావంబు లే
తేరం దత్స్వరమంగనాస్వనముగాఁ దీర్ఘానముల్ జేసి తా
తారంబం దబలాస్వనం బెటులు సంధర్భించె నం చంచితుం
డా రాజన్యవతంసు డచ్చెరువుతో నావంక వీక్షించుచున్ ! 18

గీ॥ బహువిధలతాంతసౌరభవాత మలరు
జల్లనగు పిల్లతెమ్మెర మెల్లవీవ
సత్త్వగుణశోభితానేక సత్త్వతతుల
గనుచు నావైపు నడచె నమ్మనుజవిభుఁడు! 19

మ॥ వనముల్ శ్రీఫలపూగతాలకదళీపాలాశపున్నాగచం
దనచూతాదిమహీజభాజనము ప్రాగ్యనైర్మల్యసిద్ధాదిస
జ్జన వాక్సారవిహారపావనము చంచత్పల్లవాహారసం
జనితానందవిహంగజీవనము భూజానేంద్ర వీక్షింపుమా ॥ 20

సీ॥ చిత్రమంటపము లేక చిత్రశాలలు లేక
నిజరమ్యత నెసంగు నమలిగములు
జ్ఞానదీపన లేక ధ్యానవాసన లేక
యానందమునఁ జెందు హరిణగణము
పద్మసంభవు లేక బ్రహ్మజనంబులు లేక
యుత్సాహ మొందు ఖగోత్కరంబు
పరివారములు లేక పరిహారములు లేక
యారోగ్యసంపూర్ణహృష్టతలములు

గీ॥ పరఁగు నుపవనములఁ గని స్వేచ్ఛ నెచట
సహజనిర్మలానందపు సరుకుకొట్టు
పక్షిమృగరమణీమతల్లులను రచ్చపట్టు
నలఘుతరతపోమంత్రాల కొటపట్టు ॥ 21

శా॥ శ్రీనివాసంబును వైన నానిత్యతృప్తిం దివ్యత్వసిద్ధిఁ జేయు నా
కాశ్మీర వ్యాఘ్ర మృగేంద్రసంకులమహాఘోరాటవీమధ్యమం
దారాజన్యుఁడు కాంచె మోదమున శాంత్యానందవిజ్ఞానసు
స్వాంతప్రాభవశోభితోపవనముల్ చాచక్రస్థానముల్ ॥ 22

కం॥ చాలగ నగాటలు పెంచుచు
నేల్పుటకు నపరిమితముగా నొప్పెడి యుశ్లోక
గ్రుంగు శాఖలు నెమలి
నాఁడుఁ గొప్ప పక్షులు దాని నాశ్రమ వసనమో ॥ 23

శా॥ ఆసీనోత్ఫలపుష్పగంధపరితుష్టానేకచేతంబు సు
స్థానోద్యానగ నదీవినిర్మలజలస్నానప్రపూతాంబుజం
దానప్రోత్ఫుల్లమహాలిప్రభూతఘనసౌందర్యస్ఫీతమున్ శీతమున్
ప్రాణిశ్రేణిమనోహరంబు నగుసద్వాతంబు తేఁ బిల్వఁగన్ 24

గీ॥ నవకిసలయసత్ఫలాస్వాదనమ్ము
దితవివిధపక్షిసంతానరుతము వినుచు
నతులితానంద జనకదృశ్యములఁ గనుచు
మెల్లమెల్లగ నరిగె ధూమమీాధవుండు. 25

కం॥ మునిశిష్యుఁ డనుసరింపుచు న
వ్యానుపున నమునసంజ్ఞ భాగ్యఫలం బ
య్యానపిని నాటుకన్గాని యుసి
శకున్నాలోచించు చనగ గాలి నరలఁగోఁ 26

మ॥ వలనొప్పన్ బహుచంద్రిలయ్యానుడు సద్వాసంబు సంచారముల్
సలుపన్ సద్విజగానరాజి సుమనస్సౌఖ్యంబు నభ్రాభమున్
ఫలసంధాయకభూజపంక్తియును భవ్యశ్రీమరుద్వాహినుల్
వెలయున్ పిప్పలదంబు ముట్టినన మొప్పెన్ మోదపూర్ణంబునై. 27

గీ॥ సుమశరమ్ముల గుప్పించు సుందరనుగు
శోభలం మీఱి యామ్రప్రసూనవాటి
యంగభవతాపహారక మ్మైన దనుచు
హామ మై యొప్పె నవ్వనసీమ మిగుల 28

సీ॥ ఫలభారనమ్రమై వరుస నిల్చుకుజాళి
వినత భక్తావళి ననుకరింప
నవని రాలిన ప్రసూనాళులు లనిమీఱి
వరుసదీర్చిన రంగవల్లు లనఁగ

సల్లిబిల్లిగఁ బెల్లు నల్లు పల్లవపాళి
చలువపందిరి లీల వెలయుచుండ
నందంపు రాలు రమ్య కుసుమగుచ్ఛాళి
సన్మాన సన్నాహ సరణిఁ దోప
ద్విజసత్తమమంగళధ్వని వీకఁ దనర
గంధవాహుఁడు ముందుమార్గంబుఁ జూప
నడునఁ బోఁడకైను పుష్పిణీఁ డడవి నగుమఁ
గంపటలు ప్రమంద డెంద మానంద మొంద. 29

క॥ ఆలోనఁ గుబ్జమునిపల
నాలోకించెను నృపాలుఁ డతిసచిరతనూ
లీలం ద్విజసకసేవా
శీలం ధృతమౌంజీమౌంజీచేలం బాలన్ 30

క॥ స్వాధ్యాయభూషితోదయు
సద్గుణమాకుల తాల్చి భాసిల్లు సం
ప్రాప్తరుచిరయశు సర్వ
త్యాగిఁ గని భూమిజాని స్వాంతమునందున్. 31

శా॥ జంబాలోత్పలకంబుబింబమహిభృచ్ఛృంగాగ్రజాంబూకం
జాబుల్ ప్రాణకదుగ్ధిగ్రీష్టకుచ కేశస్తోమ వాగ్గ్రహావ
క్త్రాంబుల్ కన్గొని యొంపు వాడి చెడి కృత్స్నంబై జడంబై యుప
ద్రోహస్థితిఁ గన్న యగంధమయి ప్రయ్యాల వారేఁ దత్సన్నిధిన్ 32

ఉ॥ తెమ్మెరలేల తన్నులు సుధాకరునేలు మొగంబుఁ దేట్లు మొ
త్తమ్ములు నేలసా కుసుంలు దాడిమిగింజల నేలు హంసల న
భ్రమ్ములు నేలు కౌను రుచిరమ్మగు సంగకముల్ కడానిమే
నిమ్మగుకులుకు గుబ్బలహా! యింతటి రమ్యతఁ గంటినే యొకన్! 33

కం॥ అని యిట్టు లనేక రీతులఁ
గనుపను రమణీయగాత్రి యందము నెంతే
మనమునఁ దలపోసికొనుచుఁ
దన మోహాగ్ని జ్వలించి నదను దృఢయుఁ బ్రీతిన్ ॥ 34

ఆ॥ సభమునందుఁ గాంచి యిన్నాళ్లు హొంత
సొలఁగి సోఁపు కిరణి మొలయు దాని
సంగిన్నాత్మనిహానికరా లిజ్జనకు మోత్రిలఁ
దగు కనకగానిఁ గికొను నతాలు ॥ 35

మ॥ ప్రభునంగాత్రింసు సమీపమునందెక ఘనాత్రిం బుష్పత్తింగఁ బూ
గ్రంథవోపాత్రిత్ర్యాఘ్యాఫలసగ్రవ్యాబు నానగ్రాదు
ర్వథపానసర్వవిభాసితాంగి యగు తిద్రావాస్య సీక్షించి ప
స్నాథపు దేకి దీనాగకైనాకదా గర్వన్యా! సంచాంనుమన్. 36

ఉ॥ చిత్రిత్రహాపమో యఘ్నఁ కుచేవబయల్పకవిష్ణుసద్వని
ర్గాత్రము గాస్పృజించిన పసంద గసుందరమూర్తి యో యనం
గాత్రికఁగన్న సమ్మసుకుమారిక కీరనుగాంచి యాలతా
గాత్రిమనో విశేషస గానముని చెనటందు నెంచుమఁకా. 37

కం॥ మునసఁ గదియఁగ జమున
యన్నసమున ననుపములతాంగి యువనతముఖయై
గొనదిగ నొకకుజము వెనుకకు
పెదపనున్నట్టి తలిరుకుబోసకుం గనుఁకా. 38

ఆ॥ కడిసి నృపతి భక్తిఁ గదురఁ నమస్కృతిఁ
జేసి గారవంబుఁ జెంది నృప
దగట జూపినట్టి యాసనంబుచఁ జేరి
సొలుఁగ జేసి తమ్మ నిట్లనియె. 39

మ॥ "భుజవీక్షస్థితకార్య కాంక్షములు సంపూర్ణాస్యవర్చస్సుగాం
చ జనేశాన్వయులంచుఁ దోఁచెడిని, చంచద్వేషభాషాదులన్
సుజనస్తుత్యతపస్విరంశ్యులని తోఁచున్, మీర లెవ్వార లిం
కఁ జరింపం గతమేమి యొంటి మిము సంతోషంబునన్ జెప్పరే! 40

ఉ॥ రూపము విద్య శీలము నిరూఢిగఁ బోఁతనుబోసి యయ్యజుం
డేపుడు నాశలంబు వెలయింప సృజించె ననంగ నొప్పుచున్
రూపుతఁ బట్టి కన్యకఁ బరాభవఁజేయఁగ వచ్చు నీలస
ద్భాషిణి యేమికావలె నకుంగఁగఁ జేయరె మాకు నెమ్మితోన్".

కం॥ అని పల్కిన నాతఁడు
మునుఁ గాశ్మీరపతి యనఁబడు మొదలు తపోవాం
ఛను వనికిఁ జేరు టాదిగఁ
దనచరితముఁ జెల్పి పిదపఁ దరుణి విషయమై। 42

శా॥ "ఇదారేశుల పాలనమున్న డీల నియ్యజ్ఞాతి మార్గల్లిచే
నీదుర్గాంతవనానఁ ద్రోయఁబడి నుంతే స్వీయజన్మస్థలం
బౌ దేశంబగు కోశలన్ జనఁగ నూహంజేయు దా రాజభో
గాదుల్ గోరకు నాటఁగోలె సుతచాయన్ నిల్చె నాచెంగటన్. 43

కం॥ కానను లపోరినై రూప
మ్మునఁ జరితను నమలమైన పుణ్యవతిని నీ
పెనుఁ బ్రేమఁ బిలిచి కొనుచుం
టిని నేను ధరాధినాథ! నిశ్చయ్యసగన్. 44

శా॥ హృద్యస్తంతి సమానగామినికి నీమాన్యాంగలావణ్యస
ద్విద్యాశీలగుణస్వరూపఖని కేదీరాత్మనిన్ గూర్చినన్
మద్యత్నంబు ఫలంప గల్గునని సంభావించి యోకొక్కెటన్
మద్యోగాభ్యసనంబు గూడ మరతున్ సత్యంబు, రాజోత్తమా! 45

శా॥ ఆలోకింపఁ ద్వదీయలక్షణము లీవాపేక్ష మదిఁ గోరునా
ప్రేలన్ గోచరమయ్యె నీముఖకళన్ వీక్షింప నౌదార్యస
చ్ఛీలాఖ్యస్యందవటంచుఁ దోఁచు, నయినన్ క్షేమంబు కా దిట్టిలీ
బాలన్ నిర్ధనరాజ్యహీనఁ గొనుటన్ భావింప నీబోంట్లకున్. 46

కం॥ కయ్యంబా డెడు వేళను
వియ్యంబును బొందఁ జూచు వేళను మిగులన్
నెయ్యము సలుపంగ బోయెడు
సయ్యెదనున సములె వలయు ననుటను వినవే!” 47

కం॥ అని యోగి పలుకుచుండఁగఁ
గని ఘనవేణియును చాటుగా నిల్చియె యా
మనుజవరుఁ గన్నుఁ గొనలనె
కనుఁగొనె తనగుట్టు బయలుగాఁ గుతుకమునన్. 48

మ॥ సౌలిద్దృష్టిన్ బరిభవించియున్ బెనఁగి యున్నిద్రంబు నుద్రిక్తమై
తెలివిం బొల్చి త్రపం దరింగియున్ దేకున్కు ప్రేమంబుతో
మిళితంబైన కటాక్షవీక్షణము నెమ్మిన్ మేదినీకాంతుపైఁ
గలువల్ దండగనై కడింది యతనిన్ గైసేసె నొక్కుమ్మడిన్. 49

కం॥ ఆమాత్రమంత్రితుం బలె
నే మాత్రాకాల మా మహీపతి జడుఁడై
మైమఱచి తేరి తమపయిఁ
దామానసమందు నిట్లు తలపోసెఁ గడున్. 50

శా॥ నానారాజకుమారికామణుల విన్నాణంబు వీక్షించు నాఁ
డేనాఁడున్ జలియింపకున్న దిట్టవౌ యీ నామనంబిట్లు నేఁ
డీ నారీమణిపైని వ్రాలి మఱిసుంతే వీడి రాదేల! క
ర్ణానీతంబిది గాఁగ నోపు!” నని యూహం జేయుచున్ ముగ్ధుడై.

చం॥ సుమశరసంప్రచారముల చొప్పులు సుంత యెఱుంగకుండ జ
న్మము మొదలిట్లు వన్యహరిణప్రియపోతములందుఁ గూడి త
త్సమముగ వృద్ధిఁ గాంచె నిదె సారసలోచన యయ్యె నద్వితీ
యమ్మృగనవోవిలాసముల నందఱమించెను నీమె వింతగన్. 52

కం॥ క్షణమాగి యోగివరు నీ
క్షణసూత్రిక చేత నెడఁగి సకలవిమల ల
క్షణము లనన్యకన్యక
క్షణ మానసమునకుఁ దోఁచె సవిస్మయముగన్. 53

ఉ। "ఆంతర దృష్టి సర్వవిషయమ్ముల దెలుపంగఁ జాలు మీరలి
ట్లెంతకఠినులఁ గూర్చి వచియించుచు నాఱంగును గాంచ నన్న న
త్యంతము హెచ్చరింప నిటులంటిరొ, కాక పరీక్షసేయఁగా
స్వాంతమునం దలంచిరొ యటంచు నతోఁచుఁ దపోధనాగ్రణీ!

చ। అని వినయంబుతోన సచివాదులు రాజెటకేగెనో యటం
చు నటవిమొత్తకేన్ వెదకుచున్ బొదమాటుననుండి యమ్మహీ
పుని స్వనమాలకించి వెలపున్నవపుస్వనయంబుఁ దోఁప నా
తని దరికేగుదెంచి వినితంబగు రీతిని మ్రొక్కి నిల్చినన్. 55

కం। ఒకనాఁడు మఱచిన మదువ్రలఁ
బడతుక యొకఁడయుఁ గడింది వడిఁ బోడఁగని య
వ్వాకవున నుసువఁగఁ దొడఁగెను
గాడమిన తను వెఱలిప్పఁగ ముని కమహితుఁడై. 56

మ। "అనయంబున్ నినుఁ గూర్చి యీపరిసరంబం దెంతయున్ గొప్పగా
వినియుం ద్వాద్వదరాంచితప్రబలగంభీరప్రభావాదులన్
గనియు న్నేనుఁ బ్రిథపరికారముగఁ బల్కంగోరియే యిట్టులే
వచ్చియుంటిన్ గానబోకుమిద్ది యుత్తరంబా జాడ దొందంబునన్". 57

చ॥ అని నదియుం బిపుడాని వికచాంబుజలోచనఁ గాంచి చూపెనె
మ్మినమును లక్షణములు సమానముగా గ్రహియించి మించువే
డ్కను గనె దూరమందు నచటన్ దరియన్ వెరపొందు కోయనొ
స్సనవిరిఁగోలమున్ విమలనాకిసతీసమసుందరాంగులన్. 58

గీ॥ కనుకనె కాంచి మీపస్థ యఖండపురాకృతపుణ్యసత్ఫలం
బనియెన నా మనోహరు ననన్యసమానుఁ నృపాలసూనుఁ, నీ
తని కిల సిరిమె యాగమునకు నితండును నన్నిటను నుత్తమ కరుణ్
ననఘుహంసమ్మ సంఘటన పాటవమునే వెయినోర్వఁ జాలునే। 59

ఉ॥ శ్రీకృత సద్గుణంబులను గిప్పితితుల్య మతి ప్రభాఖ్యఁ దై
నిత్యలీల గురాత్మ హస్తియును భర్తయు నాచు విదేహకంచిత
సూర్యర్షి వినిస్సాటపురి ముఖ్యపురమ్మగు ప్రాల నెంతయున్
గీర్తి చెనగుచుండు నలుకేపడు నేవిని యుంగి సీతనిన్. 60

చ॥ నగరములందు నెంతియు ఘనమ్మని విఖ్యాలఁ దెన్ను నా
రఁ గలిగె విన్నసాటనగరమ్ము నగమ్ముఁ బురమ్ములందు నె
న్నఁగఁ దగినట్టి సిరిసుగుణాలఁ బరస్పర మున్నతిప్రదం
బగు పథమందు వర్తిలఁగలట్టి సతీపతిపుత్రపౌత్రులన్. 61

ఉ॥ ఆపుర మంబరాగ్ర తన హైమకగావళిచేఁ బ్రజాసుఖ
ప్రాపకసాట రాజయగు వైభవధామముఁ దానరాజయా
నేపున కన్యవృత్తులఁగయుం విభరించుచు నుండి రాజయా
ప్రాపయి రక్షఁజేయుచును రాజ్యయనఁ విరియుంగి సీతనిన్. 62

శా॥ నానారీతుల సర్వముఖ్యవిషయాంతర్వర్తియయ్యున్ రవం
తేనవ్వారలఁ పక్షపాతమును గోత్రప్రగ్రాదులున్ లేని ని
త్యానందంబునఁ గ్రాలనేమొ జనులందానందనాముంకు గా
భూనాథుం ప్రసిద్ధిఁగాంచె విబుధుల్ ప్రస్తుంబుగా మెచ్చగన్.

ఆ॥ సకలవిబుధవినుతసచ్చరిత్రుండును
నతులరూపవిభవుఁ డాఢ్యుఁడయ్యు
మదికినచ్చునట్టి మదిరాక్షిదొరకమి
బ్రహ్మచర్యమింతవఱకు విడఁడు. 64

ఉ॥ అందమునందు భావములయందుఁ బ్రవర్తనమందు సత్కులం
బందు గుణంబులందు సముదంచితవిద్యలయందు నెన్ని కో
రందగు కన్యకామణి ధరన్ గనరామిని నెందరెందఱో
సుందరమందగామినులఁ జూచియు బెండిలియాడ డింతకున్. 65

మ॥ మన నిశ్శ్రేయస భూరిసద్గుణవతిన్ మానిత్వమందున్ బ్రవ
ర్తనమందున్ సకలంబునన్ బతికిదద్దన్ దుల్యమై పొల్చి యీ
ఘనదాంపత్యము ధారణీతలికిఁ జొక్కంబైన యాదర్శమై
తనరం గల్గుటఁ దోఁపఁజేయుఁ గనుఁడీ తత్తత్ప్రభాశోభలన్». 66

కం॥ ఈరీతి వాణి పలుకఁగ
నారాజీవాక్షు లెల్ల రనిమిషలీలన్
వారిరువురిఁ గన దొడఁగిరి
ప్రేరని తమకంబుతోడ దివ్యంబెసగన్. 67

తే॥ యోగివరుని సన్నయోషలు గ్రహియించి
నూత్నదంపతుల ననూన వివిధ
సూనమాలికాది శోభితులుగఁ జేసి
హర్షమొంది రంతరంగములను. 68

చం॥ కడు జయరావముల్ సెలఁగఁగాఁ గరతాళములున్ ముదాన న
ర్తకుఁడు చెలరేఁగ యోగి మదకుంజరయానకరమ్ము రాజుచే
సిడి శుభసూక్తులం బలుక నిర్వురు మాలలదీసి మార్చుకోఁ
గడఁగిరి సూనవరము లఖండముగాఁ గురియింపఁగా సఖుల్. 69

మ॥ అటనగ్న్యాటవికుల్ కనంబడుచు ప్రేమానందభక్త్యాళి ము
చ్చటఁ గైసేతయు నుత్సవప్రతతినెంచన్ శక్యమే! యెల్లరున్
దుర్గటిసర్వస్వము గూర్చి పెండ్లిమహిపాదుల్ మెచ్చఁగాఁజేసి ర
చ్చటి గ్రామింతల వైభవాదులకు హర్షంబంద వారెల్లరున్. 70

ప్రత్యత్యార చరణాహ్వాని గోష్ఠ్యము.

ఉ॥ నీరజజాగ్ర నిస్తులిత విగ్జర రాజి సునిశ్చితస్థితీ
సారధృతిన్ నుతింగాను ననంతరసోత్తర! సత్త్వనూజితో
నీగద! గిరశీర్షధృతనిస్తులశాసన! దోషశోషణా!
సారచరిత్ర! ధైర్యజితసానుధరా! ధరణీసుతాసఖా! 71

స్రగ్విణి

జానకీహృత్సరోజాతఖంజ్యోతనా!
మానితోదారసన్మౌని నాగేంద్ర వి
జ్ఞానిబృందారకాకాంక్షితాంచద్గుణా
దీనభవ్యావనాసక్తచిత్తాంబుజా! 72

స్వాగత. స్ఫారదక్షకనుతసద్గుణసీమా!
వీరదైత్యకులభీకరనామా!
వారిజాప్తకులవారిధిసోమా!
సూరివంద్యగుణసుందరరామా!

గద్య:—

ఇతి శ్రీరామానుగ్రహపాత్ర లక్ష్మీపతితాగ్రాణేయ కౌండిన్యగోత్ర
పవిత్ర ముత్యవంశపయఃపారావార రాకాసుధానిల
య కామేశ్వరాంబా సూర్యనారాయణార్య
తనయ విబుధవిధేయ శ్రీ సుబ్బారాయ
ప్రణీతంబైన నిర్భయానంద
కావ్యమందలి ప్రథమాశ్వాసము

సమాప్తము.

శ్రీ

# నిశ్శ్రేయసానందము

## -: ద్వితీయాశ్వాసము :-

కం॥ శ్రీకంఠ ధనుర్భంగ
ప్రాకటలీలావిశేషరంజిత సీతా
స్తోకప్రేమకటాక్ష బ
హూకృతకల్యాణరామ! యోగిస్తోమా!

శా॥ శ్రీకంఠ ప్రదరాసనార్దనలసత్ క్రీడోల్లసత్కాంతసీ
తాకాంతామణి ప్రేమవీక్షణములన్ ధర్మాత్మతా మాను ల
స్తోకప్రేమ నొసంగు నక్షతల సంశోభిల్లి సంతుష్టుఁడౌ
నాకళ్యాణరిపూద్వహుండు మిము నిత్యం బోముగాతఁ గృపన్"

కం॥ ఇటు పరిపరివిధముల బ్రి
స్ఫుటముగ నాశీర్వదించి భూమీపతి నా
దటఁ గని యిట్లు పలికెను ముని
పటుబుద్ధివిశేష వైభవ మ్మెసలారన్.

కం॥ "ఈ తెలుగని యుద్ధంబులు
భూవలయములోన నుండఁబో వయినను నా
భావమునకుఁ దుష్టికలుగఁ
గా వర్ణింతు విను మకల్మష చరితా!

చం॥ కడుపసిబిడ్డయీామె, యవ్వుఁ గాదన నేర్వదు పట్టణంపుసం
దడులకుఁ గ్రొత్త, మాయికమనఃపరిశీలనమన్నసున్న, నీ
నడిగని వర్తిలంగలుగు శక్తియు నున్నటులేఁప దేను నీ
యెడఁదవిశాలతంగని వహించితి ధైర్యము సుంత పంపఁగన్.

మ॥ సకలంబౌ నిగమాంతశాస్త్రగరహస్యంబుల్ గడున్ బూర్వజ
న్మకృతంబౌ ఘనపుణ్యహేతువున సంపాదింపఁగాఁగల్గె నీ
యకలంకాత్మ, ప్రవర్తనంబునను దానారీతినే గ్రాలు నం
టకు శంకంగొనిఁ గాని పిన్నవయసౌటన్ సుంతయోచించెదన్.

ఆ.వె॥ తల్లిదండ్రిలేని తలిరాకుఁబోఁడిని
నగరి మెఱుఁగనట్టి నాతి మిన్న
నిన్నినాళ్లు పెంచి యిప్పుడు నీచేతఁ
బెట్టుచుంటి నెల్లు పేర్మిఁగనఁగ!

కం॥ తనతలిఁదండ్రుల విడుచు
ఘనగోత్రబాంధవపరికరముఁ విడుచుమన్.
[illegible] సతి
[illegible] దాస్యముపక్షోక్షో!

కం॥ కోమలి [illegible]
గోమలితో కార్యరణనకున్ [illegible]
క్షేమంబగు కార్యంబుల
క్షేమంబిడఁ బురుషులును వెలఁగుదురు కదా!

సీ॥ స్త్రీయధర్మంబులనుఁ బాగ్రి చేయుపట్ల
నకలలోకరిమించి జగతిక నుపకరించి
యిలను నానందనిలయమై నెలయఁజేయు
మిథునమేసుమ్ము గణనీయ మిథునమనఁగ.

సీ॥ ఒకరొకరిపైని యధికారమూనబోక
యోరిసద్ధర్మములయందు వారు తెలివిఁ
బెలఁగుచుండుటె స్వాతంత్ర్యసిద్ధి సుమ్ము
అదియె లోకాభ్యుదయ హేతువైన విధము.

కం॥ సతి పతియందును దత్పతి
సతియందును సర్వమయుని జక్కన గనుచున్
ధృతిమెయిఁ బరస్పరసహా
యత నాత్మవివేక మొప్ప హర్షింపఁ దగున్.

కం॥ తనసతి తనయెడ నెటు మనఁ
దనకింపగు నటులె తాను దప్పక యెపుడున్
దనసతి యెడలను నగువాఁ
గను నిర్మలుఁ డొకఁడె సాపె ఘనుఁ డనఁ జొప్పన్"

కం॥ వైవాహిక సంస్కారము
కేవల తాత్కాలికమగు క్రియయగునె? దే
హావసరపు సంబంధము
గా విమలవివేకి గనఁడు క్షేమతి నెక్కన్.॥

మ॥ తమవౌ దేహములట్లె పరివృత్తులను సద్భావాత్మప్రవృత్త్యాళి ను
త్తమపరిణాముల భావిలోకవిమలత్వప్రాభవాళిన్ బ్రపం
చమునం దన్నిట నైక్యమున్నదగు సంస్కారంబె గా పెండ్లి యై
క్యము సంఘంబునకున్ మతంబునకు లేదంటేన్ నిజంబున్నదే!

మ॥ ఒకకుక్షింభరతాప్రయోజనమునే యూహించుచున్ భోజనా
దికముం గూర్చుట కామవాంఛలనె తృప్తిం గోరి పెండ్లాడు టా
ర్థికలాభాప్తికె విద్యనేర్చుటయుఁ గీర్తిప్రాప్తివాంఛన్ బరో
పకృతిన్ జేయుట మూర్ఖకృత్యములుగాఁ బల్కంగ నాలింపవే!

చ॥ మహితసుఖాసుఖంబులు సమానముగా సహియింపఁ దోడుగా
విహితవిధుల్ పొనర్చి సుఖజీవులఁ జేయఁగ నుంచి జోడుగా
సహితభవాబ్ధి దాటఁ బ్లవమై తనరారు సతీమతల్లి నా
బహుసుఖసాధనంబు మన వట్టి యచేతనవస్తువే కనన్?

చ॥ గృహిణియనంగ భార్యయును గేవలమీవు గృహస్థుఁడౌటచే
గృహమునకీవె నాథుఁడవు కేవల మామె తదీయదాసి యం
చహితములౌ తలంపులను స్వాంతతలంబునఁ జేరనీక స
ద్విహితగతిన్ గనుంగొనుచుఁ బ్రేమను గౌరవమొందుచుండుమా.

చం॥ ఎవరిమతానవారు తమకే యితరుల్ కడులొంగి వర్తిలం
గవలె నటంచు నందులకుఁగా, నవమార్గము లెంచికొంచునుం
టవలనఁ గాదె కాఁపురమునన్ నరకంబటుతోఁచు నైజని
త్యవిమలసౌఖ్యవర్తనకు దవ్వయి, భూపతి వంశదీపకా!

ఆ.వెం॥ సౌఖ్యనరకములకు సతియె కారణమౌట
జాడ తెరిగి సతిని వాడవలయు
సతికి సద్గతులు సమకూరకున్నచోఁ
పతికి దేశమునకు భద్రమున్నె?

క॥ మణికంకణమున నాకం
కణమును మణిచేత నొప్పు కరణిని స్త్రీ
మణి నీచే నీకన్యా
మణిచే నీవును నమేయమాన్యత గనుఁడి!

చ॥ పసనిలనోపుచున్ శిశులభర్తలనిల్పుచు దైహికంబు మా
నసికముఁ దాత్వికమ్మును ఘనమ్మగు శిక్షలయందు స్వచ్ఛతన్
రసభరితమ్ము రంజనకరమ్ము రమాయుతమై కరమ్ము సం
తసమిడు గీము గోము నిడు నల్వగురీతినిఁ జెల్వఁ దేవలెన్.

క॥ సతిసాయమునన్ సమ్మతి
ధృతిమై పితృదేవఋణముక్తిని గాం
చి తరించు నుపాయముగని
చతురత వర్ధిల్లి సుఖయశంబులఁ గనుమా.

కం॥ అని యిటు లానరపతి పూ
శినిఁ గూర్చి వచించి పూని, లీలగనా బా
లనుఁ గని పలుకఁగఁ దొడఁగెను
ఘనమృదుగంభీరరీతిఁ గౌతుకమెసఁగన్.

కం॥ పూతుఁడు సుగుణాన్వితుఁడు
ధూతప్రాపంచకోగ్రదుర్మార్గగుణ
వ్రాతుఁడు ప్రతిభాతీతుఁడు
ప్రీతిమెయిఁ బలుకఁ దొడఁగెఁ బ్రియసుతఁ గనుచున్.

చం॥ గురుకులవాసమం దెఱిఁగికొన్న మహాత్మరతత్త్వమెల్ల భా
స్వరగతి సర్వమాక్రియలఁ బాటిలఁ జేయ గృహస్థమార్గమే
యిరవగు నాశ్రయంబగుట నీవు తదగ్నిపరీక్షయందుఁ జె
చ్చెర జయశీలవై యశముఁ జేకొనుమమ్మ, కుమారికామణీ!

చం. సరులును సందడుల్ గనని నట్టడవిన్ బ్రగలాగమాంత వా
క్సరణి మెలంగునీవు జనసంఘములందు సమస్తవైభవా
భిరతులయందు నట్టులు గభీర సునిశ్చలితానుభూతిమైఁ
బరఁగెదవో కనన్ మహాత్మవైభవమబ్బునటంచు నెంచుమా!

ఎం. ఎవరు కలట్టెసర్వధన మీశ్వరభిక్షగ నెంచి యంటకుం
దు విమలులై మహాధృతిని దుఃఖసుఖంబులు లెక్కలేక తా
మవిరళరీతి నాత్మనిభులౌదురొ వారె ప్రపంచజన్మదు
ష్టవికృతులందుఁ గూలక యశస్సుఖముల్ గనుచుందు రెప్పుడున్

చం. ఎఱుఁగుదు రెల్లవారు పరులెవ్వరికేనియుఁ జెప్పఁబట్ట గ్రం
థరచనలందు నీతి, తమదైనికజీవనమందు నీతి వా
గ్దరితిని వర్తిలంగను నఖండవివేకగుణాఢ్యుఁ డొక్కఁడే
ధాత్రిపనీయుఁడో బుధుఁడు దాసమతిన్ విడఁబోకు మెప్పుడున్.

చం. సతిహితకార్యవర్తనలపట్లను దాసిని, యోచనాదులన్
హితసచివున్, సురూపమునసిందిర, నోర్పునఁబృథ్వి, విందులం
దతులితమాత, హాసశయనాదులరంభనుఁ బోలి నాథు సం
తతసుఖవార్ధిఁ దేల్చు గురుతంగను మెల్లవు డిందు నందునన్

చం. సకలకళావిశేషములఁ జక్కనివిద్యలభేషజంబులం
బ్రకటితరీతి, నేర్చి గృహరాజ్యమునెల్ల స్వతంత్రవృత్తిఁ గొం
కక నడుపంగలట్టి యధికప్రతిభాదులనొంది సాధ్వి భ
ర్తకు శిశుపాళికిం బహువిధంబుల బాసటగావలెం గదా!

మ. పతియం దీశ్వరభక్తి పిన్నలయెడన్ వాత్సల్యశక్తిన్ భట
ప్రతతిన్ ఘోరదయాప్రసక్తి సమమర్త్యశ్రేణి రక్తిన్ గుమా
ర్గరతిన్ భూరివిరక్తి ముక్తిని గనంగాసక్తియున్ యుక్తియున్
సతతానందముఁ గాంచితాదృశము నిచ్చల్ గల్గి వర్తిల్లుమా!

మ॥ బలవిద్యాగుణశీలసంపదలచే భాసిల్లి కాంతామత
ల్లులు స్త్రీధర్మము నేఁడు నిల్పఁగలరో లోకంబు నందందెసూ
నెలఁతుక్ సౌఖ్యపరంపరల్ సతము భావిప్రాభవస్ఫీతరీ
తుల స్త్రీమార్గకపాళిఁ గాంచుమని యెందున్ వారియందుంటచేన్.

చం॥ ధనము ఋణమ్ము గోప్యతతి దానము మానము గౌరవంబు నా
శనము గృహలోకపాళి మతితాపము వృత్తిరహస్యముల్ సుమం
త్రిసచయమున్ బయల్పఱుపరాదు యెఱింగి సతీపతుల్ సతం
బును వెలయన్ వలెన్ బరులపోడిమి నోర్చి సమున్నతస్థితిన్.

ఆ॥ ఉభయగౌరవోన్నతుల కింకొకరు భంగ
మావహిలనీక ధర్మనిత్యతను బ్రబలి
తగుపరస్పరాభ్యుదయసాధనము లనఁగ
దంపతులు మన్న భువి స్వర్గతలము గాదె.

చం॥ పతిసెడెనంచుఁ దాను సెడి భర్త యలక్ష్యము సూపెనంచుఁ దా
నతుల విలక్షణంబుఁ గొని యాతఁడు విద్దెను మానఁ దాను మా
ని తలిరుఁబోఁడికంటె నతిసీచత నాతఁడు వాని కంటె నీ
చత విరిబోఁడియున్ గొనుచు సంఘము నొంచగరాదు దీనలన్.

క॥ బహునీతుల నిటు లామిని
తుహినకరాననను గాంచి తోషమ్మునఁ బె
క్కు హితమ్ములఁ బల్కి సుతా
సహవాసినుల దెసఁ గాంచి సుశుభశీలన్.

క॥ పరిణయముమాత్రనే మన
సొగియునువిడ మనకుఁ గన్న నెప్పుడునో కా
యరియఁగ సహవాసమునకు
సరియగు సంగంబులేని జగతిం జూడన్.

క॥ తనయావియోగభవమూ
తన నెల్లను మాని బహువిధంబుల నిటు చిం
తనఁ జేయుచుండె నరపతి
తనపురమునందె యత్నతత్పరుఁ డగుటన్.

శా॥ ఆకాంతామణితోడ నాతని పురప్రాంతంబుఁ జేరంగ వా
రాకాంక్షన్ బతిమాలినన్ ముని యరణ్యంబందె నిల్వంగ దా
సాకల్యంబుగఁ గోర్కెఁ బూనుటను రాజన్యుండు తత్సేవకై
చేకూర్చెన్ గడుయోగ్యమైన భటరాజిన్ దద్వనాంతమ్మునన్.

చం॥ సకలజనంబులన్ దగిన చాయల తేఁడు బహూకరించి పూ
సికి వినయంబుతోఁ బ సతినిం బొనరించి వధూసమేతుఁడై
ప్రకటజయధ్వనుల్ చెలఁగ వాహనమెక్కి చమూసమూహ మ
త్యకలుషభక్తి వెంటఁ జన నాత్మపురాభిముఖంబుగాఁ జనెన్.

మ॥ భువనానందముగాఁగ షోడశకళాపూర్ణేందుఁ డారోహిణీ
ధవళాక్షీ మణినట్టు లామెఁగొని భూదారుండు తేరెక్కుచుం
డ వియోగంబున కోర్వలేక మదిమందాక్రాటంబునున్ బూని యా
యువతీలోకము యోగియున్ నిలచి రత్యుత్కంఠ నిశ్చేష్టులై.

మ॥ వనితాలోకముఁ దదృషిప్రవరుడున్ స్వాంతంబు పర్వల్ గొనన్
గనుచున్ నిల్చిరి మంత్రముగ్ధులటు రంగప్రేక్షకుల్ వోలె నా
తనిఁ దత్స్యందనముం దదీయవితతధ్వానంబుఁ దద్ధూళిఁ ద
ద్ఘనచక్రాదికచిహ్నముల్ క్రమత నంతన్ వట్టియాకాశమున్.

కం॥ ఇరుదెసలనుండి వదలిన
యిరువునకే పొగనువిడుచు చేగడి పొగబం
డ్లరహిని వెనుకకె దృష్టుల
మఱలించుచుఁ జనిరి రెండువైపుల వారల్.

కం॥ ప్రజలెల్ల సంతసింపగ
సుజనస్తుత భూపుఁడరిగె సుటుచికీలన్
నిజపట్టణాభిముఖుఁడై
ధ్వజములు బిట్టెగురుచు శుభవార్తలఁ జాటన్.

చం॥ భళిమనరాజవచ్చె ననువారు వియోగముదుస్సహంబుఁగా
నొలగితి మన్న వారలు నమేయగుణాన్వితమైన లేమని
మ్ములఁగొనిఁనాఁడు మంచిదిమె పో! యనియెంది ముదంబురాశిఁ
గులఁ గడుఁ దేలి నిర్మలత శోభిలువారును నైరి తత్పురిన్.

కం॥ తమమేలిక గొమకత్న్వనిఁ
దమిఁ బెండిలియాడి పురికి దాపైన యుదం
తము నెఱిఁగి జనులు తమతమ
తమకంబుల నుత్సవప్రతతిఁ బ్రకటింపన్

కం॥ తత్సమయంబున వారల
యుత్సాహము ప్రేమభరము నుత్కంఠయు నా
యుత్సవములు గైసేతలు
తత్సంతోషమును జెప్ప ధాతకువశమే!

కం॥ నవదంపతులను కనుగవ
నవలోకించిన జనంబు లయ్యిరువురి గూ
ఢవిలాసభూరిసంప
త్సువిశేషంబులను మిగులఁ జొక్కెడువారై.

ఉ॥ అన్నిటికన్న నిత్యమును నన్నిరవద్యప్రవర్తనంబునం
దెన్నికగన్న సద్గుణము లెన్నియొ చూచుటచేత నామెఁగ
న్గొన్నజనంబు, రూపమునుగొన్నగుణంబులపుంజమంచు లే
మ న్నుతిఁజేసి బిట్టుమది మన్ననసేయనివారు లేరటన్.

ఉ॥ ఆమెయుఁగూడ డంబము నహంకృతియున్ గరువంబు నాదిగా
నేమియు దుర్గుణంబు లొకయింతయు లేక సమస్తజీవులం
బ్రేమను గౌరవించుచు ననేకవిధంబుల నెల్లవారిలో
నీమున వన్నెకెక్కె మనెఁ గేవల ధార్మికమూర్తియో యనన్.

ఉ॥ పిన్నలఁ గన్న బిడ్డలుగఁ బెద్దలఁ దిద్దియు దేవునట్లుగా
నెన్ను సతీలలామ యెపుడెంతయు మాగని హర్షచిహ్నపుం
గన్నులలేమ సర్వజనగణ్యతనొందిన కామ స్వప్నమం
దు న్నయరీతిపీడని వధూమణి యామె యమేయ యెందులన్.

చం॥ ఘనచరితాఖ్య తా నచిరకాలములోననె యెల్లవారి మ
న్ననలనుఁ బొంది సర్వసుగుణంబుల ప్రోవగుచున్ నిజేసు న
మ్మనమును జూఱఁగొఁగలిగి మంజులవాగ్విభవాభిరామయై
యనితరసాధ్యసద్యశము సందెఁ గడిందియు రాజ్యమంతటన్.

మ॥ పురమం దేయొకమాలనో యొకఁడు సంబోధించి నిశ్శ్రేయసా
తరుణీరత్నము జన్మవంశము జనిస్థానంబుఁ బ్రశ్నించినన్
వరరాజ్ఞీమణి సద్గుణప్రతతియున్ భవ్యస్వరూపంబు నె
ల్లర ముగ్ధాత్ములజేసి తద్విషయమెల్లన్ మర్వఁజేసెన్ గడున్.

మ॥ సకలైశ్వర్యములందియున్నను తదైశ్వర్యమ్మునన్మగ్ని స్వీ
యకథన్ విస్మృతినొంద కామె తన కామైశ్వర్యవారాశి కం
తకు సంబంధము గుర్తెఱుంగుటను దద్భంగాన సమ్మోహ మొం
దక యవ్యగ్రంబగురీతి వర్తిలి దిగంతఖ్యాతి గాంచెన్ గడున్.

చ॥ ఉరమున నర్ధగేహమున నూరువునందు ముఖమ్మునందు స్వీ
యరమణులన్ వహించిన యనంతరసోత్తరులా మహామహుల్
వరయుగమందు బిట్టుఁ గనుబట్టు పరస్పరమైత్రియున్ దమిన్
గరుణయు స్వేచ్ఛ మున్నగు గుణంబులఁ గన్గొని వింతనొందరే!

గీ॥ సంపదాదులసంగంబు చాలఁ గలిగి
స్వీయసత్యంబు విస్మృతిఁ జేయలేదు
సంపదాదుల సంగంబు సడలఁజేయు
సంపదలఁ దృణీకారంబు సలుపలేము.

మ॥ అనయం బన్నిటియందు మోదమునె యన్యోన్యంబు చేకూర్చుచున్
ఘనవిశ్వంబును బ్రేమదృష్టి సతమున్ గన్గొంచు విశ్వంబుచే
తను బ్రేమంబునఁ గాంచఁగాఁబడుచు నేతద్దంపతుల్ రూపమం
దిన యానందరసమ్మొకో యనగ నుద్భాసించి రెంతేనియున్.

మ. కమనీయోత్తమ హాసశోభిత లసత్కంజాత వక్త్రంబుచే,
నమృతంబు న్నిరసించు స్వచ్ఛమృదుభవ్యప్రేమ వాక్యాళిచే,
నమలంబైన విశాలమానసముచే నాపద్మపత్రాయతా
క్షి మనోనాథుని మానసమ్మున కతిక్షిప్రమ్ము గానెక్కెడిన్!

కం. రమణీయత ననుకూలత
నమలిన మానసమునందు నన్నిట సమమై
యమరిన సతి గల పురుషున
కమరేశత్వ మ్మికెట్టిహాయినిఁ గూర్చునే॥

మ॥ బలవిద్యాధన రమ్యతాదుల సమత్వం బబ్బి పద్మాక్షులయి
మ్మ్రల నెంతే ననుకూలయై పతికి నింపుగాఁ గూర్చుచుఁ బొల్చి వా
రలకారోగ్యసుఖాయువుల్ విధికృపార్ద్రస్వాంతుఁడై కూర్పని
శ్చలతన్ వారలు కాలఁదన్నరె సురేశత్వం బలక్ష్యంబునన్!॥

ఉ॥ ఆధరణీశుఁడున్ గృహమునం దిటుమోదమహాబ్ధిఁ దేలుచున్
బాధలఁ బాపి స్వప్రజల భవ్యసుఖమ్ములఁ దేల్చుచున్ ప్రజా
ధిపుఁడయ్యె నన్నిటఁ గరమ్ము సమర్థతఁ గ్రాలి లేఁడు భూ
నాధుల యందుఁ దత్సముఁడనన్ యశమందె సమస్తదిక్కులన్॥

చం. అతిసుకుమార మారజనకా! జనకామద! కామదాహకా!
శిత్రి! శ్రితపాల! పాలితశచీహృదయేశ! దయేశ! యీశసం
స్తుతఘననామ! నామపరిశోషితసన్మునికాండ! కాండని
ర్జితరిపుధీర! ధీరగుణసింధువరా! వరజానకీవరా!

సుగంధి. భానువంశవారిధిక్షపాకరా! మనోహరా!
దానవేంద్రభూరిగర్వతాడనప్రభావరా!
మానిశేఖరస్తుతోత్తమప్రభావభాసురా!
జానకీసతీహృదంబుజాతదివ్యభాస్కరా!

మాలిని, అమలినమృదుహాసా! యర్క-కోటిప్రభాసా!
విమలకమలనేత్రా! విశ్రుతోద్యచ్చరిత్రా!
సుమతివినుతనామా! సూర్యవంశాబ్ధిసోమా!
విమతతతివిరామా! విశ్వవిఖ్యాతరామా!

ఇది శ్రీరామానుకంపాకటాక్షలబ్ధకవితాగారేయ కౌండిన్య
గోత్ర పవిత్ర ముత్యవంశ పయఃపారావార రాకా
సుధానిలయ కామేశ్వరాంబా సూర్యనారాయ
ణార్య తనయ విబుధవిధేయ
శ్రీసుబ్బారాయ ప్రణీతం
బైన నిశ్శ్రేయసానంద
కావ్యమందలి
ద్వితీయాశ్వాసము
సమాప్తము.

శ్రీ

# నిశ్శ్రేయసానందము

-: తృతీయాశ్వాసము :-

కం. శ్రీజానకీసతీహృ
ద్రాజా! రాజాధిరాజ రాజితతేజా!
తేజోమయ మునిదివిష
ద్భ్రాజా! భూజానిరాజిపూజితరామా!

మ. ఋణమున్ వహ్నియు మేఘముల్ జినుఁగు సంతేఁజిన్నదై తొల్త దా
రుణమౌ రీతిని వృద్ధియై పిదప మీఱుల్ గాదె కష్టాళిఁ బే
రణమున్ జేయుచు, నట్లె శంకతొలిఁ బ్రారంభించుచో స్వల్ప కా
రణమై పిమ్మట వృద్ధినంది వెతగూర్పంజాలు నెన్నాళికిన్.

చం. తరుణి కళిపూన ఘృణాహీనసుధామసమాస్యను బుత్రికామణిన్
గరము సురూపసంపదలఁ గంతు జయంతుల గేరు పుత్రు, భా
సురగతిఁ గాంచి వర్ధిలెడు చొప్పను గన్గొను భాగ్యమబ్బుటన్
పురజనులందు వర్ధిలెడు మోదము మేరను దెల్ప శక్యమే.

చం. కళిమమునఁ గొంతకాల మిటుగాగ జనంబుల మోదమంతయున్
సమయఁగఁ జోరి మొప్పఁగ విచారము నీసు,నగౌరవంబు ద్వే
షము జనియించి వృద్ధియయి సర్వజనంబుల జేరుచున్ సభా
ళి ముఖమునన్ బయల్పడి బలీయముగాఁ గననయ్యె నల్లెడన్.

చం. ఎటజనియించి యుండెడినొ యొకనెరుంగఁగలేని యూహ తా
నటు తమరాణియాటయుఁ దదాత్మజుఁడున్ దమరాజ్యమేల నుం
డుటయును మేలుగాదనెడి నూతనభావము లుప్పతిల్లి సం
కటపడి రెల్లరున్ గ్రమముగాఁ బురి చిన్నలు పెద్దలచ్చటన్

చం. ప్రేమంబూనిన యేని రాజు కడు సంప్రీతిన్ వివాహంబు నే
భామారత్నము నైనఁ జేసికొనుటల్ భావ్యంబగున్ గాని మా
సీమన్ బాలనసేయు నుత్తమకులస్త్రీరత్న సంజాతుఁడౌ
శ్రీమంతుండె సమస్తుఁ డంచు మహితోద్రేకంబువారొందుటన్.

గీ. గుజగుజలు మారి పైసభాగోష్ఠిఁ జేరి
యాయసమ్మతి ప్రకటన నధిగమించి
సాముదాయక విజ్ఞప్తి సరణి మాఱి
క్రమత మంత్రిపుంగవుని నిర్బంధపఱుప.

ఉ. ఆ సచివాగ్రగణ్యుఁడు ధరాధిపుఁ జేరి నయంబునన్ నతిం
జేసి వచింప నూరకొననేరక గ్రుడ్లను నీరుగ్రుక్కుచున్
వీసముదాప కెల్లెడను విస్తృతమైన సమస్తభావముల్
పూసలుగ్రుచ్చి నట్టులు నృపుండువినన్ వచియించి యాపయిన్.

గీ. సర్వవిధముల యత్నంబు సలిపికూడ
వారితీవ్రతఁ దాను మార్పంగలేమి
తెలిపి కలిగిన ముఖ్యాగ్రిష్ఠలను వడలు
నెడల సుంత శాంతించునం చెఱుకపఱప.

మ. ఒడయం డద్ది సమస్తమున్ విని తదీయోద్వేగసర్వస్వమె
క్కుడు శ్రద్ధన్ గమనించి తాఁ బ్రజలపైఁ గోపంబునుం బూన క
ప్పుడఁతెం దత్కుల గౌరవంబు దనతేనన్ లాతులూహించు టె
ప్పుడశక్యం బగుటన్ దదీయవచనంబుల్ యుక్తమే యంచు దాన్.

చం. "తలకొని యామె జన్మము విధమ్ము గలట్టులు పైకిఁ దేఱ ని
చ్చలుఁ బొనరించు యత్నములు చక్కఁగ సాగెడిలోన నింత లిం
తలు గడునాపరాకపయి దారక్కను నివ్విధిఁ గాంచ సర్వరీ
తుల విధి నోదితంబనియె [illegible]మను నాకది మాన్పశక్యమే !

కం. కోసలదేశములో నీ
వా సంగతి బయలుసేయ నతిచాతురత నెం
తేసలుపు ప్రబలయత్నము
లీసరికి ఫలించి యున్న నిది కలుగునొకో!

చం. ఎటువిధి త్రోయు నావిధిని నేఁగుచు నాపఁగరాని దానికో
పుట విధికార్యమై యెదుటఁ బొల్చెడు కార్యము జంకులేక యు
త్కటమతి స్వార్థబుద్ధి మమతల్ విడిచేయుట కాక సుంతమా
ర్చుటకును వేగిరించుటకు కాలికి శక్యమె? మంత్రిశేఖరా!"

కం. అని యిటు కొన్నిటి సంగతు
లను విశదముగాఁగ నైయిలాపతి యామం
త్రినిఁ గాంచి పలికి పిమ్మట
మనమున యోచించి సుంతమాఁగని ధృతితోఁ.

కం. ఏతత్స్వప్నముఁ దన
నాతి కెరింగింపఁ గోరి సరవఁగఁ దా భా
మాతిలకముగల సౌధము
నాతని ధృతిఁ జేరె సచివుఁ డటకున్ గొనుచున్.

ఉ. "జంకఁడు చీరికిం గొనఁడు సంఘము వేగిరపాటు నొంద నీ
వంకననందు సుస్థిరతఁ బాయఁడు కోసయు లాస్యమందుఁ గో
పాంకము లేనిఁ దేఁడు విధియట్లు విధించె ననందు బాపురే!
శంకరుఁ డైన నాతనికి సాటియె సుస్థిరమానసంబునన్.

గీ. భవ్యులను ఘనప్రేమైకభాజనులును
అమలులుఁ రసికేంద్రులును ప్రాజ్ఞాధికులును
నైన కన్నబిడ్డల పీడ వడుగు నపుడు
కందుచెందని ఘనుఁ డెందుఁ గలుగునొక్కొ..!

గీ. స్వీయపట్టణ మనలంపు శిఖలఁ దగులఁ
గనుచు శాంతిమై నిలిచిన జనకుఁ డొకఁడు
పూర్వ ముండెనటంచుఁ జెప్పుదురు గాని
అట్టినిస్సంగు నేఁడిట నరయఁగంటి.

ఉ. మంచియొ చెడ్డయో జరుగ మాటికిమాటికి దానిఁ గూర్చి యే
యెంచుచుఁ గార్యముల్ విడుచుహీనుఁడొకండునొకింతయెంచినన్
బ్రాంచితకార్యరాజివిడువన్ జనకుండెడు ధీరుఁడొక్కఁడా
క్షీంచుకయున్ బొసంగనటులే స్థిరుఁడౌ మహనీయుఁ డొక్కఁడున్.

కం. ఈలీల సచివపుంగవు
డాలోచనఁ జేయుచుండు నాలో నృపుఁ డా
లోలాక్షి యెదుటఁ దెలిపెఁ బ్రి
యాలోకపుఁ గలకలమ్ము సకలముఁ గ్రమతిన్॥

మ. తనప్రాణమ్ములకన్న మిన్నగ ననంతప్రేమమ్మైఁ గాంచి పెం
చిన యాబిడ్డల నిచ్చివేయుమని ప్రశ్నింపంగ నాలేమ యి
ట్లనియెన్ మెల్లన మందహాసగతి వక్త్రాబ్జంబునన్ మూన్ప నొం
దని ధైర్యంబునుఁ దెల్పఁగాఁ బతికి నుద్య[illegible] క్రొమ్ముద్దుగన్॥

శా. "ఈమాత్రమ్మున కేల నాకడకు మీ రేతెంచి వాక్రుచ్చుటల్
వామాలోకము భర్తృవాక్యసరణిన్ వర్తించుటే కాని వే
రేమైన న్వచియించు టర్హమయి యున్నే భేదభావంబులం
దేమాత్రంబు సతీపతుల్ మనిన వారేకాత్మలం టొప్పనే!

మ. మనయీవైభవముల్ శరీరములు శుంభల్లీల సర్వప్రజా
ధనవృక్షంబులు తత్ప్రయోజననియుక్తంబుల్ తదానంద వ
ర్ధనమాత్రప్రకటంబు లౌట నవి సొంతమ్మంచు నాత్మేచ్ఛఁ ద
ద్వినియోగమ్మునఁ గాక యన్యమగు రీతిన్ జేయఁగా భావ్యమే॥

శా॥ ధృత్యుత్సాహబలాఢ్యులై యనిమొనన్ దీపింపగాఁ జేయుటన్,
బ్రత్యూహమ్ముల రాజ్యవృద్ధికరమా ప్రఖ్యాతకార్యావళిన్
ప్రత్యేకంబుగ నీసినుంగు లసువుల్ పాయంగఁ గాకిట్టి లీ
యత్యల్పంబగు ప్రాయమందు విడుటన్ స్వాంతంబువంతంగొనున్.

మ. సకలంబో మనసంపదాదులును నేస్త్రేశు కారుణ్యదృ
ష్టికిఁ బాత్రంబయినంతఁ గల్గెడినొ తచ్చిన్నాత్మత్రినేర్పాటుచే,
నొకవేళన్ విడనైన సందుఁగల యేవోకొన్ని టిన్ నేఁడు, దా
నికినై చింతనుబూను టర్హగతియానే ప్రాజ్ఞులెవ్వారికిన్! ।

చం. అని ముదమార నిర్వురగు నర్భకులన్ బిలిపించి ప్రేమమ్మె
ననుపమసుందరాంగులగు నాసుగుణాకరులన్ గరంబు, బ్రీ
తిని గడుముద్దులాడుచుఁ బతింగని బిడ్డలనొప్పగించె నా,
పిన నిల క్రొశు లిర్వురకు వేఁ గడుధారలు కార నేత్రులై.

శా. ప్రారబ్ధస్థితిచేఁ బొసంగెడు సుఖప్రాప్తిన్ వ్యథాప్రాప్తినిన్
స్ఫారాహ్లాదము దుఃఖమున్ గనక యెవ్వండోపఁగా నేర్చుఁ దా
నారీతిన్ సుఖదుఃఖసంహతుల నిత్యంబున్ గనుంగొంచు యో
గారూఢస్థితిఁ బాయకుండును బుధుం డానందసంపూర్ణుఁడై.

చం. ఇరువుర బిడ్డలన్ గొని యహీనశమంబున తేను మంత్రిశే
ఖరుని కరమ్ములన్ గరము గౌరవమొప్పఁగ నుంచినన్ బ్రజో
త్కరములు గాంచి వారల యఖండవిరాగము నెంచి బిట్టున
చ్చెరువడి రందు కొంద రిటు చేసితిమే యని కుంతి రాత్మలన్.

ఉ. వారలలోన కొంద రతిభాసురబుద్ధివిశాలులంచుఁ బెం
పారినవారు వారలను నారహిమింఛమనంగనీయ భూ
దారుని బుద్ధిమాలి పెడదారిని ద్రిరిన, వారిఁ గ్రమ్మఱన్
జేంచి రాజ్యమిచ్చునెడఁ జేయునదేమి యటంచు పల్కినన్.

కం. క్రమమున నేతదభిప్రా
యమె యుక్తమటంచు జనములందుఁ బలువు రా
సమయంబునఁ బసివావల
సమయించి శుభంబుఁ గూర్ప సమయము సేయున్.

కం. అటు లవ్వారలు పల్కెడు
స్ఫుటవాక్యంబులకు సచివపుంగవుఁ డెంతే
గటకటపడి యర్భకులను
నటవికి ననుపుటలు చాలదా! యని వారిన్.

ఆ.వె వారివారి వాదవారంబులను మార్చి
యుత్తమమగురీతి నొప్పగించి
అతిరయంబుమీర నర్భకు లిరువుర
నంపినైచె వారు హర్షమొంద.

మ. జరిగెన్ బిమ్మటఁ గొన్నివర్షము లటుల్ శాంతంబుగా నైన ను
ర్వరకున్ రాణిగ వారుకోరుకొను సద్వంశోద్భవన్ రాజు తా
నరయన్ లేదిఁక నాప్రజాప్రతినిధుల్ యత్నంబులెన్నేనిఁ జే
సిరిగా కెందును గాంచలే రటులు వాసింగన్న కన్యామణిన్.

మ. అలినీలాలక యామె యుండ, నిఁకిదా నన్యాంగనన్ బెండ్లికిన్
గలయంజూడఁగ రేఁడు, వారుగనినం గాంతామహాసక్తుఁడౌ
నలభూకాంతుని పెండ్లియాడఁగల యజ్ఞాక్షిన్ గనన్ జాలరి
ట్టాలు గాలంబగునంచు సందసులు బెట్టున్ రేగి రాజ్యంబునన్

మ. అతిన్ దద్పతి పూర్వరీతిగ సరణ్యంబందుఁ జేర్పించి స
మ్మతిమై వారల రీతినే సుముఖతన్ బద్మాక్షికై యత్నము
ద్ధతిఁ గావింపక రాజ్యమేలుఁ దనసత్సంతానమేరీతిగా
నతఁడొందంగలవాఁ డటన్న నుడి రాజ్యంబందు మార్మ్రోగఁగన్.

చం. అది విని ధారుణీరమణు డావిషయమ్ము సతీలలామ కు
న్నది కలరీతిఁ దెల్పుటయు నాతి సమస్తము నాలకించి నె
మ్మదిఁ బదిలంబుఁ జేసి పలుమాఱుఁ బరేశుఁ దలంచి నాథునిన్
సదమలభక్తి మ్రొక్కి సువచఃపరిపాక మెలర్ప నిట్లనున్.

గీ. "ఆగమాపాయములును ననిత్యములు నగుచుఁ
బొలుచు వైభవాదుల రాకపోకలందు
మోదఖేదాళి నరుఁ డొందఁ బోలు నొక్క
తనకు వానికిఁ గల్గు ఖేదంబుఁ దెలిసి.

చ. జనహితకార్యమై యిది యొసంగుట, మీరలు కూడ నిట్టులే
యొనరుప మేలటంచు మదినూహనొనర్చుట, నంతకంటె నా
కు నిఁక హితంబు కల్గునొకో! కూరిమిమీఱఁగఁ గాన కేఁగి యా
ఘనుఁడగు సన్మునీశ్వరు నఖండధృతిన్ భజియింతుఁ గ్రమ్మఱన్.

గీ. అంచులకుఁ గట్టబడి నట్టి జ్యానుఁ ద్రుంపఁ
దగ యథాస్థితిఁ గొను బాణదండ మట్లు
పౌరవాసకారణులగు మీరు విడినఁ
బూర్వ వనవాసమున కేను బోదుసుండు!

చ. ఎసఁగు సుఖాసుఖమ్ముల కొకించుక మాఱవి పూర్ణశాంతితోఁ
బసమెయి సర్వకార్యముల వర్తిలఁగల్గిన మేటి నేర్పుతో
నసలఁగలట్టి మానవుఁడె మానవులం గడు మిన్న కాని యే
దెస కెదిత్రోయ నాదెస నతివ్యథఁ గూలెడు వాఁడు మర్త్యుడే?

మ. ప్రజలందే యొకమాటనుం బడని దివ్యంబౌ పథంబందు బి
ట్టుఁ జరింపంగల యద్వితీయ చరితాఢ్యుండైన శ్రీరామచం
ద్రు జయింపన్ దగు ధీరవర్తనులు మీఘోరంపుఁ దీర్మాన రీ
తిఁ జరింపం గని ధన్యఁగా గలుగుటల్ దేటక్కు మజ్జన్మమున్.

మ. అని హర్షంబు మెయిన్ వచించి మహితోద్యత్ప్రేమ నొక్కుమ్మడిన్
దన ప్రాణేశుఁ గవుంగిలించికొని కాంతారత్న మొక్కింత సే
పునకున్ లోపలి కేగి భూషణతతిన్ బుట్టంబుల న్వీడుచున్
వనవాసార్హపు దుస్తులంగొని ప్రియాణాంబై పతిం గాంచుచున్.

ఉ. "ఎచ్చట నెంతదూరమున సీతనువున్నను స్వాంతమెప్పుడున్
త్వచ్చరణాంబుజాతముల సజ్జనె సుమ్ము నిరంతరం బిటుల్
హెచ్చగు భక్తిఁ గ్రాలెడు, నహింసచరిత్రిక! దూగమొల్లు భా
స్వచ్చిరమైత్రికిఁ గలదు భంగమొకింతయు నెట్టివారికిన్"

గీ. బర్హి మేఘంబులకు సరోత్పల హిమాంశు
లకును బద్మినీ దిననాథులకును దూర
మెంతయుండిన మైత్రి కేయుగ్గు కలిగె!
దూరమెందు సుజనమైత్రిఁ ద్రోయఁ గలదె?

ఉ. స్వాంతము మీపయిం దనుపవారితలీలవనంబులోన న
త్యంతము నిల్చియుండును, ధరాధిప! పట్టునుబట్టి య య్యయ
స్కాంతమునుండి లాగఁబడి క్రాలు నయోమయ సూచిపోలె నీ
చెంతనె దృష్టిగల్గి విధిచేత వనస్థలి నేను నిల్చినన్.

మ. అతులంబైన విశాలభావములు సౌమ్యా మీకు పెంపారుటన్
సతినిం బిల్చి పరిస్థితుల్ తెలిపి స్వేచ్ఛన్ యుక్తమార్గంబుఁ జొచ్చి
దరింపన్ దరుణంబు గూర్చితి, యశశ్శ్రీగౌరి మార్మ్రోలలన్ జతు
గత్యంబున గానకంపక, కృతజ్ఞన్ నీకు, ప్రాణేశ్వరా!

చ. సకలజనంబు సంస్తుతులు సల్పఁగ సద్గుణశోభితుండవై
ప్రకటవివేకమేర్పడగ రాజ్యజనుల్ కడుం మెచ్చునట్లు సా
ధ్వికిఁ బతివై సమస్తమగు దివ్యసుఖంబులఁ బొందుచున్
ప్రజాళికి సుఖదాయకుండవయి లీలమెలంగుము ప్రాణనాయకా!

శా. ఏనారీమణి నిన్నుఁ జేకొనిన నేనీర్ష్యంగొనంబోనుసూ
నేనీదాననెగాన! నీజయసుఖానీకాదులే నావిగా
నానందించుచుఁ దద్వనాంతరములం దావాసముం జేయుదున్
నేనెట్లుంటకుఁ జింతనొందకు, మని స్నేమోదమే పొందుటన్.

కం. కృపమాత్ర మెపుడు నాపై
నృపనాయక వీడఁబోకు! నీవేగతిగా
విపినస్థలి వసియించెద
నపరిమితప్రియము నయము హర్షము నెసఁగన్!

శా. ప్రేమంబెంతయు నాపయిన్ గల మిమ్ముం వీడన్ మహాదుఃఖం
బై మత్ప్రాణము పోవనున్నను త్వదీయాదేశముంగొంచు మీ
యామోదంబె మదీయమోదముగ మత్స్వాంతంబునం దెంచి యీ
సీమన్ వీడుచునుంటి మీపటమె మచ్చిత్తంబునన్ హత్తుచున్.

చ. సురుచిరహాసము దృష్టజనశుద్ధికరమ్ము శుభావహమ్ము భా
స్వరకరుణామయమ్ము సువిశాలము సంతతమందహాసభా
సురమును దీర్ఘనేత్రయుగశోభిత మార్యసుసేవ్యమానమై
వరలెడి నీముఖేందురుచి భావనదీపిక నాకు కానలోన్.

చ. బహుజన్మార్జిత భూరిపుణ్య ఫలసర్వస్వంబునై ఘోరదు
స్సహదుఃఖప్రవిదారకంబు విలసత్సౌఖ్యప్రదంబున్ శుభా
వహమున్ సంతతచింతనీయమగు నీపాదాబ్జయుగ్మంబుబ్రి
త్యహమున్ ధ్యానముఁజేసి కొందుబలమున్ దక్షానలోనిల్వఁగన్."

చ॥ అని నృపహాళిగొయ్యిద్ద సెలవందుచుఁ జిన్నలమందహాసశా
జని, ఘనులన్ నతిన్, సములశ్రీకరదృష్టిని, గౌరవించుచున్
వనికిఁబ్రయాణమై చనె నృపాలుఁడు మంత్రికి నర్ధరీతిమై
వని వనితామణిన్ విడిచివచ్చుట కాజ్ఞనొసంగి పంపఁగన్.

క. తప్పని సరిగాఁ దనపై
నప్పని భారంబుఁ బడుట కాపగసుంతే
నప్పుడు శక్యముగామికి
నప్పట్టునఁ జింతముగ్గ యూసచివుండున్.

శా. కార్యోద్యోగము వారువప్రతతివేగంబున్ గనున్ మీర సౌ
కర్యప్రాపకయోజనావళియుఁ జక్రింబట్టుదోర్లంగ, నౌ
గార్యోదంచిత రాణిసైపు మదియున్ దత్పట్టణాశన్ దవీ
యార్యస్తోము నహార్యధైర్యఘనదేహంబున్ జనన్ గానలోన్.

శా. నానాఘన్ దనకాప కానిగతినిన్ వ్యాపారముల్ సీమనెం
తేనిన్ జిత్రముగాగ మాయటయుఁ గానే మార్పునన్ జేయలే
కానారీమణిఁ జేతులారగ సరణ్యంబందునన్ జేర్పగా
నానాకర్మముఁ గాంచుచున్ సచివుఁ డత్యంతవ్యథాపూర్ణుడై.

మ. యతివేషంబునఁ గోసలావనిని నేయత్నించి యొల్లెట్లో యీ
సతిమార్గ్రిల్ల మొనర్చినట్టి చెయువుల్ సర్వమ్మునున్ బైకిఁదె
చ్చితి నైనన్ దదధీశుఁ డామెఁగనఁ బిచ్చెంజెంది దేశంబువీ
డి తదారంభముగాఁ గనంబడమి నెండన్ మన్మహాశాలతల్

ఉ. "మర్మము లేని నిర్మలిన మానసమేర్పడనేని యుక్తమా
కర్మమొనర్పనేని మహికాంతుడురాణియునట్టివేళలన్
ధర్మముతప్పనట్టి మహితప్రతిభాన్వితు లేని దేవుఁడే
ధర్మముబ్రోచునేని యటతప్పక నాకృషిపాగి తీరెడిన్."

ఉ. గణ్యతమీంద్రపుణ్యుఁడయి కాంతిలెడి దీనశరణ్య దుర్గమా
రణ్యగహానిరాట్సమువిరాగమనస్కుల సత్ప్రభుత్వమై
పుణ్యమునందు గణ్యుఁడగు భూపవరేణ్యశరణ్యునంత బ
హ్మణ్యుని నెల్లఁ జూడ మనసాడక యేమొ సనెన్ దినేశుఁడున్.

మ. దినమెల్లన్ బలశౌర్యముల్ సెరయ మందేహాదిదైత్యాళి సం
హానక్రీడనుసల్పి సల్పి నిజశౌర్యాటోపముల్ దగ్గఁ జే
సి, నిరాకంగకమూర్తియై కమలినీచేతంబు లల్లాడఁగాఁ
జనె దిక్చక్రముచాటుగా నినుఁడు విశ్రాంతిగ్రహింపన్ సామమున్.

క. స్ఫురితతరవారుచామీ
కరహయఖురపరివృత్తరేణు ఘనరాగమునా
నరుణాహర్ప్రగభస్తులు
ఖరకరుఁ డరిగిన పథానఁ గనఁబడె నంతన్ |

చ. సమముగ జారచోరజనసంఘముదావహమై యటంగ్రమ
క్రమత బ్రపంచమంతయు నరాసరిగా మసిఁబూసినట్లు గా
ఢముగనుఁ గన్నుఁగన్నుగనుటల్ గడుఁగష్టమునొంచుఁ దోఁప సం
తమసము నిండె లోకమునొసఁగెడి లోకము నెల్ల బ్రేల్చెడిన్ ||

చం. సచివునివంబు నిందెసగు సాంద్రితమంబగు సంధకారపున్
ఝరయమనోరమ కొట్టికిడుట నిల్చినటుల్ సబిడీకృతంబు వి
ల్సదలముపై తెసంబెసఁగ నంసనమందున కేగ లేక తా
నుచితముగాఁగలంగె సచివోత్తము గందున గొంతనిర్ఘనన్

గీ. ఇనుఁడు గ్రుంకినరాత్రి కాట్యమునను పేఁగి
పలుతెరంగుల లేచు శత్రులను గాంచి
ఇనుడు గ్రుంకినతరిఁ నభమ్మునను దాఁ
లోకపతిక్కడు కనిపించె రాజవెలయ.

సీ. ప్రభుకార్యములఁ దీర్పపనిపైని
దినరాజు నిల్వఁజేసిన ప్రతినిధి యనంగ
సౌషధలమికాంతిన భివృద్ధిసందింప
విధవిధగాచిన వైద్యవిధుఁ డనంగ

కల దేష్టగమనింప నలచిత్రగుప్తుండు
జగములనిల్పిన సాక్షి యనఁగ
సృష్టిని సాగింప శృంగారమును బెంపఁ
గామునిఁ గోరైన ఘనుడనంగ

గీ. సకలజీవిజీవనసుసౌఖ్యప్రదుండు
మహితహిమకాంతికాంతసమస్తలోకుఁ
డనుచు ఘనకీర్తి గంట సుధాంశుఁ డనఁగ
నలరె షంబునఁ గ[illegible]వాఁ డంబరమున.

చం. జనహితకాంక్షఁ జో నృపతి సద్యశమున్ సితత్వమొప్పు కాం
తిని జగమెల్ల వెండికరణిన్ గనఁజేయుచు సర్వలోకజీ
వనముగ నొక్కటన్ బ్రకృతిపక్షమున నవ్వినయుల్ల నిందుజ్యో
త్స్నను వెలయించె లోకమునఁ దివ్యమధామృఁడు మోహనంబుగన్.

మ. ఒక గ్రంథాన నొకొక్క సంగతిని సత్యోత్సాహియై గొంచు స్వీ
యకవిత్వంబునఁ జేర్చి కొంచుఁ దనదుర్వ్యాపారముల్ దాఁచు నా
కుకవింబోలుచు భాస్కరాదులకతల్ గొన్నట్టి యవ్వాని భూ
మికిఁజూపించుచు వెన్క భాగమును నెమ్మిన్ దాఁచుఁ జంతాదురిందుఁడున్.

గీ. తిమిరమునందును స్పష్టముదృష్టమగుఁగాని
హాసవృత్తియు తెమ్మెర వ్యయమ్ము మితము
నంటిమెఁ చెలుపంగనే మొ నయ్యాగ్గృనేరి
యుంచుమించుల కాంతుల నిచ్చుదిశల.

చం. అధిపులచే మహాగ్రహులు అద్భుతశక్తులనందుచున్న నె
వ్విగ్రహమున్నైనన స్వీయపదవిన్ విడలేనినియోజితుం గలెన్
విధుఁడు కళంకితుండై యుగుల పేరిటి సభ్యులఁ గూడి యెట్లలో
కథనడిపింపఁ జూచె ననుగా పదసీమనుఁ గాక చాతురిన్.

మ. తిగుళ్ళెలన్ ఏమదేశమాభ్యుదయమందం జేయ భూనాథుతెం
తెగ శస్త్రాల్ గలిగించినన్ జనులకున్ దర్పాచ దుఃఖంబునీ
యఁగ నుద్యోగితలంచునట్లు శశి యుష్ణాంశుల్ దినేశాదులో
ద్గుఁగొనున్ గాసి జగాలకిచ్చునవి వంతెల్ శైత్యకామాదులున్.

ఆ.వె. అలుకుబోఁడి ఘర్మ మని నవ్వెసవిధాన
పుచ్చపువ్వులొకట విచ్చినట్లు
పిండియారఁబోయు వెరవున వెన్నెల
వెలయు వేళ మంత్రి విపినమందు

మ. వసుధామండలమున్ సుధామయముగా భాసిల్ల సేయంగ నో
పుసుధాంశుండు దిటుండెగా సదివుడప్ప్రాజ్యన్ మహారాజ్ఞినిన్
వెస వీక్షించు దిశాతటుల్ వలెనె తెల్వొంబొందు సంశుద్ధమా
నసమేపారఁ బురమ్ముసేరఁగ బ్రయాణంబయ్యె నమ్మంత్రియున్.

శా. తద్రాత్రిన్ భవితవ్య మేమగునొ యేతన్మామకస్తోమముల్
తద్రాజ్యంబున నేమొనర్తురో నిజోద్యద్వృత్త మేమౌనొ యే
తద్రాజన్యవతంసుధర్మవిధమేదారిం బ్రవర్తిల్లునో
భద్రింబేగతిఁ గల్గునో యని తలంపంజొచ్చె నెంతేనియున్.

గీ. ఘోరమృగముల క్రూరంపు టారవములు
నతులసంకుల ఝిల్లీరవావళియును
నతిమనోహరవిపినదృశ్యప్రకరము
చలితుఁ జేయ వాని యోడనలసఁగ.

కం. ప్రాన్నృపరదవారము
లో వెలవడి మొఱపుకరణి లోచనము మెఱలం
గా వెలిగెడి యాలోచన
మా విస్తృతిఁ దేర్పనాత డాపురిఁ జేరన్.

చం. పలువురు నేకతంత్రములఁ బన్నుచునుండి తదీసురాక నె
ట్టులొ విని మెల్లజారెడునటుల్ దిననాథుని రాక వేగుచేఁ
దెలిసి మొకోత్కటేయుగుల దృశ్యముగా శశి పట్టుబడ్డదోం
గలుగునుపట్లు తెల్లనయి కన్పడె నంబరవీథి వింతగన్.

ఆ.వె. కాలగతిని నొకట జ్ఞానవాసన సోక
వ్యాపితమము లెల్లఁ బాయుకరణి
సుమచింపుగాఁగ సూర్యోదయము గోప
దమములెల్లఁ గ్రమతఁ దలఁగఁ జొచ్చె.

గీ. ప్రజలు గర్జించు దుష్టవర్తనముల
కుక్కు రొక్కొక్కు యటంచు నాకుక్కుటములు
జీవనంబులు స్థిరములు కావు కావ
టంచుఁ గాకులు కూసె దిగంతములకు.

చ. తమసము నోవ నీరజవితానము లుబ్బున లేవ శీతవా
తము లిల వీవ హైమకణతండము తళ్తళలాడిపోవ దు
ర్దమఘనజారచోరనికరమ్ములు మూలలదూఱ లేవ నా
ద్యుమణి నభస్థలిన్ బొడిచె నుత్తమలోకము సంస్తుతింపగన్.

గీ. ఘనతమోవృత్తమైన యజ్ఞానిహృదయ
మున మహాశాకిరణ మ్మొగ్గి బొల్చి పొడమె
ఘనతమోవృతమైన జగమ్మునను స
హస్రకరుఁడు ప్రభువు శక్రాశయందు.

గీ. గుములుగాఁ గూడి విహరించు నమితమైన
తూటగములాది భీకరజంతుతతు లెల్ల
హరికిశోరరవాస మాయమగునట్టు
లుడుహిమాంశులు సనిరి సూర్యుండు పొడమ.

శా. ప్రోద్యన్మేఘసమావృతుండయిన సూర్యుం డాత్మతేజోరమన్
జోద్యంబొప్పఁ దదంబుదప్రతతిన్ సూక్ష్మంబుగాఁ ద్రోలి ని
ర్భేద్యజ్యోతి వెలుంగునట్లు నృపుడున్ వేధించు కష్టావలిన్
దద్యత్నంబునఁ ద్రోలి దీప్తిఁ గన నాత్మన్ మంత్రి యూహించెడిన్.

మ. ధరణీజాహృదయాబ్జమిత్ర! జలదోద్యద్గాత్ర! నీరేజనే
త్ర! రసోదంచితసచ్చరిత్ర! విబుధత్రాణైక దీక్షాపవి
త్ర! రణోద్ఘాటితశత్రుగాత్ర! బుధసంతాపాటవీవీతిహో
త్ర! రఘూద్వంశపవిత్ర! ధీరనుతిపాత్రా! మిత్రగోత్రోద్భవా.

భూతిలకము: శిష్టజనావళిపోషణా! నృపశేఖరాన్వయభూషణా!
దుష్టపిశాచరభంజనా! పరితుష్టమానసరంజనా!
దృష్టివినిర్జితదానవా! నిజధీసముద్ధితమానవా!
సృష్టలసద్గుణభాస్వరా! మహిజాహృదంబుజభాస్వరా!॥

తోదకము:- కామ్యఫలప్రదగౌరవనామా!
సౌమ్యజనస్తుతసద్గుణధామా!
రమ్యశరీరనిరాకృతకామా!
భూమ్యధిపస్తుతభూపలలామా?

ఇది శ్రీరామానుకంపాకటాక్షలబ్ధకవితాధౌరేయ
కౌండిన్యగోత్రపవిత్ర ముత్యవంశపయః
పారావారరాకాసుధానిలయ కామేశ్వ
రాంబాసూర్యనారాయణార్యతనయ
విబుధవిధేయ శ్రీ సుబ్బరాయ
ప్రణీతంబైన నిశ్శ్రేయ
సానందకావ్య మండలి
తృతీయాశ్వాసము

సంపూర్ణము.

# నిశ్శ్రేయసానందము.

## చతుర్థాశ్వాసము

కం. శ్రీజయబలదచరిత్రా!
నైజదయాపూర్ణనేత్ర! నారదగాత్రా!
భూజానికులపవిత్రా!
భూజాహృదయాబ్జమిత్ర! బుధనుతిపాత్రా! ॥ 1

శా. శ్రీయందుఁ విభవంబునందు గడువాసిన్ గన్నవాఁడైన న
న్నొక్క యిక్కట్టులపాలు జేసి మతిశాంత్యుత్సాహముల్ పాయఁగా
జేయున్ గర్మమదెట్టిచిత్రమొకదా జేజేలనుంగూడ! వి
జ్ఞేయజ్ఞాతయు నొందకుండునె విరక్తిప్రాభవోపేతుఁడై. 2

ఉ. కాననమందు రాణివిడి గణ్యచతురుఁడు బుద్ధిసాగరుం
డానయవర్త్మ కట్టిగతి నావగలేమికి నెంతయేనిఁ దా
నానన మెత్తలేని త్రప నందుచునుండుటఁజూచి నాయకుల్
వానిసమగ్రశీలిగనె భావముఁజేయుచుఁ దేర్చిరెంతయున్. 3

చ. క్రమమున నాసుశీల నటుకాననమందున వీడువార్త రా
జ్యమునఁ బ్రకాశితంబగుట నట్టిసులక్షణపోవ నింకసౌ
ఖ్యము గననేర్తుమే యనుచు నాడెడువారును నట్టియద్వితీ
యమహిళ నింకగాంచమని యాడెడువారును నైరి తత్పురిన్. 4

ఉ. అందలికొందఱన్నిటను నావరపాలునకర్హమైనదా
సుందరకన్యకామణిని జూచి వివాహము సల్పితీరఁగా
డెందములందుఁ దీవ్రమగు తేవలబూనుచు నెన్నియేని మొ
న్నందగు కన్యకామణుల నవ్యపటంబులఁ దెచ్చిచేర్చినన్. 5

క. ఎన్నన్ని చిత్రపటముల
నన్నరనాయకులుదెచ్చి యధిపున కిడుచు
నన్నరపతి యంతొందును
తన్నక యన్నిటినిమున్న మెంతయుఁద్రోసెన్. 6

ఉ. అన్నృతము నట్టివేళలను నాఁడియెఱుంగనివాఁడు నచ్చటుం
డినవొకకన్నె నచ్చెనటు నెమ్మివచింపఁగలేఁడు తజ్జన
మ్మునకుముదమ్ముఁగూర్ప, నిజముంగన నాతనియాత్మకెక్కఁజా
లిన పలవగాజనమ్మునిడలే రిటువంటను బొందిరెంతియున్. 7

ఉ. రమ్యతయున్న నుండదటపాత్రభవ. యొక్కట నద్దియుండినన్
సౌమ్యతతోన్య యద్దియు నెసంగినచోటఁ గులంబు నందువై
షమ్యము దోఁచు నందుఁ గకుజక్కఁగనున్న మహోక్కలోటునై
భూమ్యధిపాగ్రగణ్యమది పూర్తిగనొందును నచ్చుటంటచేన్. 8

మ. కడకానాయకు లెన్నియేజతినముల్ గాథమ్ముగాసల్పి యె
క్కుడు తన్మంత్రియు సాయమున్ సలుపఁ జేకొగల్గ రాసింధురా
జడుతత్పుత్రికచిత్ర మిద్దిగని యన్యోన్యాక్షి యేనచ్చితీ
రెడునాభూపునకంచు నెంచికడుహర్షంపంగ నైరెల్లరున్. 9

మ. సకలంబౌశుభలక్షణంబులను భాస్వద్వర్ణనంబందు రూ
పకళాశోభలఁ బూర్వరాజ్ఞివలెఁ గల్పద్మాక్షి భాసిల్లి యిం
చుక పాత్రియంబున లేత్రైయె చుకుకుసన్ సుస్ఫారలావణ్యమం
దకలంకమ్మగనుంట నాపెను నృపుం డాసించునంచెంచుచున్. 10

ఉ. వారు తదీయచిత్రమును పార్థివచంద్రునకిచ్చి యామెసు
స్ఫారగుణాదులన్ మిగులసంస్తుతిచేసి వచించి యట్టిస
ద్ధీరసులక్షణాఢ్య తమదేశమునఁ జేరిన సర్వశోభల
వ్యాదిగఁ గల్గితికునని వారు పదింబది యెల్కమండగన్. 11

ఉ. కన్యకలక్షణావళులఁ గాంచఁగ నట్రివయంచు రాజనన్
ధన్యతనందురీతిగనె తజ్జ్ఞులెంచి నృపాలుచిత్ర మా
కన్యకకందఁజేయఁగ నఖండగుణాన్వితయైనయట్టి యా
మాన్యయుఁ దచ్చరిత్రము సమస్తమెఱింగికొనంగఁ జూచుచున్ 12

శా. కర్ణాకర్ణికగా నరాధిపుడు మున్ గాడంబుగా నెంతొసం
పూర్ణప్రేమ వివాహమాడిన పువుంబోడిన్ మహాసత్త్వసం
కీర్ణంబౌనసమందు వీడెనని పంకేజాక్షియాలించుటన్.
దూర్ణప్రక్రియ నామెనొక్కపరి దానున్ జూడఁగాఁ గోరినన్. 13

చ. తదవ్వులనుండి దేశములఁ దద్దయుఁ గ్రుమ్మరి చెందుచున్న య
య్యుదుమలు నాఁటితోనుడుగ నెంచుచు నుండెడువారి కామెయు
వ్వడువునఁ బట్టి నానుడు లపారముగా వ్యధగూర్చె నింతకున్
బడినవ్యాధాళి వ్యర్థముగుమాదిరి తోఁచుటచేత వారికిన్. 14

కం. పిడుగులు వడివడిఁ బడియెడు
వడువున నుడివిన నుడువుల భయపడిరి కడున్
బడతుక నుడివిన వడువున
నుడివిన నవ్వుడఁతి కేమి నుడువునొ యంచున్. 15

కం. అవ్వాగిఁ దవ్వ్యధిని బడు
నవ్వగఁ దిలకించి మంత్రి నేర్పుమెయి ధృతిన్
నివ్వటిలఁ జేసి వారల
కవ్వసతి గుణాళిఁ దెలిపి యతివిపులముగన్. 16

మ. సచివాగ్రేసరుఁ డాధరాధిపుని పజ్జన్ నిల్చి సర్వస్వమున్
వచియింపన్ బటమందు లేమఁ గనులన్ గంటాదిగా నన్యకా
ర్య చయంబేమియుఁ దోఁచ కొక్కపరిఁ బద్మాక్షిన్ గనన్ గోర్కితో
చుమి వాత్సల్యము పేర్మి యోకలచు నంచు న్బల్కె తేడంతటన్.

కం. ఒక్కరిపసముననువిడి యయా
రికి రవ్వ్యాసు రాణి పేరఁ బ్రేమంబున లే
ఖిక నొసఁగు వారిను నదిగొని
యుకలంకుఁడు మంత్రి వోయె నావనమునకున్. 18

మ. 'కడుధన్యంబున బద్ధుఁడై క్షుధఁ గొనంగా నెక్కిగా దాస్యమే
చెడివేళన్ గడుఁ గ్రూరిఁ గాఁగఁ, దతిఁ నీక్షింపన్ దరిన్ నిల్చు నా
తఁడు సిద్ధుఁడుగాఁగ హేయమతిఁ గుత్సాకర్మనై ముఖ్యమూ
నెడివేళన్ విరసుండుగాఁ దలచుటల్ నీచంబు ధీరాత్మునిన్'. 19

శా. ఎంతే నీగతినున్నతస్థితిని మంత్రీశుండు డెందంబునన్
జింతంజేయుచు భక్తిరక్తిఁ గదురన్ నిశ్శ్రేయసానందములం
దెంతేఁ బొల్చెడి సద్గుణంబులనుఁ దానే గన్నసిన్ శేర స
ర్వాంతర్యామినిఁ దాఁ దలంచుపని సాయంబోటకున్ బ్రొక్కుచున్.

శా. ఉత్సాహంబున సద్ద్విజావళులతో నుత్కంఠనై గాడుచున్
వాత్సల్యంబున నేణులంగలిసి సద్భావంబుమైనాడుచున్
జిత్సంవిత్సుఖహాసలీలలను మౌనిం జేరి భాషించుచున్
సత్సాంగత్యముమై సునీకృతమహానందమ్ముతోఁ గ్రాలుచున్. 21

చం. తనచిరునవ్వు వెన్నెలల దద్వనమెల్లఁ గడున్ బ్రకాశితం
బొనరుచు మృదుప్రియమాలోకుల నవ్వనవాటికాసఖీ
మనముల నుల్లసంబడుచు మంజులభాషలచేత సేవచే
మహాహృదయప్రమోదదగఁ బొల్చుచు రూపముఁగొన్న మోదమై.

శా. ఉత్కంఠన్ మునిరాజునొద్ద నిగమాంతోక్తుల్ విమర్శించు నే
తత్కాంతాజనసంస్తుతాంచితచరిత్రిన్ లేమ నిశ్శ్రేయసన్
దత్కాంతారమునందుఁ జూచి వినయోద్యద్భక్తి నెమ్మెక్కి తా
నుత్కంఠన్నచిపుండు లేఖకనుఁ జేనుంపంగ నారాణియున్. 23

ఆ వె. 'కర్మమునఁ బొసఁగు నగర్భ్యచిత్రింబుఁ
దెలియఁగలుగువాఁడు గలరె యెందు?
సంభవముల వడి నసంభవములు సేయుఁ
దలఁపనట్టివనులు గలుగఁజేయు 24

చం. ఒకనియనుగ్రహంబునకు నొక్కని యాగ్రహదృష్టికిన్ మఱొ
క్కకనిమహోన్నతస్థితికి నొక్కని నీచపుమన్కికిన్ జనుల్
ప్రకటితకర్మమొండె నుడువందగు కారణమంచు నెంచనే
రక యితరంబు నెంతురవురా, కతమించు విమోహమూలకమ్. 25

శా. పంకేజాసనవాసవప్రముఖదేవస్తోమముస్తూడ ని
శ్శంకప్రక్రియ నిచ్చఁదిప్పఁగల ప్రజ్ఞంగల్గు నాకర్మమీ
వంకన్ రాజ్యముఁ జేరినన్న నియమింపన్ గోప కింకేటి కా
టంకం? బెల్లరునన్నుఁ బంపరె సుహృత్సస్వాంతులై యందుఁదాన్.

వ. తలపగ నామదిం నిలుచు తద్విభుహాసయుతాస్యచంద్రమం
డలమును గాంచుచున్ నిలుచు డెంబున నాతని భూరిసద్గుణా
వళియు విశాలభావములుఁ బాయక నాదుమనంబునందుఁ ని
చ్చలు వెలయున్ గదా! నృపుని సంతతదర్శనమెట్టిభాగ్యమో? 27

శా. ఆధీరాత్ముని యాజ్ఞచేత విధిచే నత్యంతమున్ బద్ధనై
యాధారంబు నృపుండుగా నటని సేనావాసమున్ జేయ నం
తేధన్యాత్మునినొందనోపక పురమర్త్యేప్సంబునన్ నన్ను
మన్మధుం డచ్చటికేగుదెమ్మనుచు నానంబుచ్చినం బ్రేముడిన్". 28

కం. అని యిట్లు పరిపరివిధములఁ
దనవాధుని సన్నుతించి తనమతి యో
చనసేయుచు నిశ్శ్రేయస
తనుపు ప్రియాణప్రయత్నతత్పరతఁ గడున్. 29

చ. మునుపలినొక్క నావిహారము స్వర్గోరెడు ప్రాణతుల్యలౌ
ముదితలనొక్క నన్ సెలవుఁ బొందుచుఁ బెంపుడులేళ్ళఁ బ్రీతిమై
గదిసి సఖాలఁద్రువ్వి సుమకాండములొక్కటముద్దువెట్టి తాఁ
గదలె నమాత్యుఁ డాయితముగా నొనరించిన తేరునెక్కుచున్. 30

శా. ఈనిశ్శ్రేయస శాసవిడి పురికై యేతెంచు టాలించుచున్
దానేమెంచెనో కాని, సింధుపతి యుద్యత్సత్సభన్ జేసి, యా
యానందప్రభుసిన్ జనావళినయుగ్ర్యాక్షి, నిశ్శ్రేయసన్
దానాహ్వానముఁ జేసె గౌరవముసానందంబు లేపారగన్. 31

మ. సచివాగ్రేసరు ప్రోగ్ధ్వలంబుపయి నాసర్వాంగసౌవాలకం
డుచితంబౌ పరివారమును సఖియు నత్యుత్కంఠయై నాయకా
ళి చమూరాజితు కొండించఁగ మహాలీలన్ సభన్ జేరఁ గో
రి చనెన్ భావిగతిన్ రచింతియున నేరీతిన్ విమర్శింపకే. 32

శా. ఈరీతిన్ దను దేశమున్ వదలి సుంతేదూర మవ్వారలే
తేరన్ యుద్ధపువాద్యముల్ పిడుగఁ దద్విఖ్యాతు సైన్యంబుపై
నారాగమ్ములు రాగ సింధుపతి తన్మర్యాదకై యెంచి తా
నారీతిన్ బొసరంచియుండునని యూహించె స వ్వారలున్. 33

చం. క్రమమున ముందువెన్కల నగణ్యబలమ్ములు మూగి బాణవ
ర్షము గురియుంగ నెల్లసుఁ గరమ్ము మహామ్భగమంది మంత్రిధీ
రమతిబయల్పడన్ ద్రుటినిగా ప్రిలుఁగఁ జేసిన మోహరానను
త్తమగతి నిల్పి సల్పె రతిదారుణరీతి మహాహవమ్మటన్. 34

ఉ. సీరియు శౌరి భార్గవులు చాలగ నోడు పరీక్షపమొప్ప భూ
దారుని నాటిసంగరవిధాన మొసంగె మహాద్భుతంబుగా
నారవిజీవభార్గవుల కందగరాని విచిత్రలీలఁ జెం
పారెను ధీరధీఘటిమ నాసచివాగ్రణి గ్రాలినాడటన్. 35

చం. అధిపుపరీక్షణాపశక్తియును నాసచివాగ్రణిమంత్రయుక్తియున్
మధురవచః ప్రభావయుగమానిసియుత్సుకవర్ధకోక్తియు
త్యధికమయైన తత్ప్రజలపాలించితమా ప్రభుభక్తియున్ మహా
విధులయి యుగ్రరీతిగ ననిన్ బొనరింపగఁ జేసె వారికిన్. 36

శా. ఆసైన్యంబులకోసలాధిపుని సైన్యవ్యూహమ్మటయున్ రాజుతే
జాసైన్యంబును మంత్రిమేసడుపగా నైయుంట వీక్షించుచున్
వీసంబైనను యుద్ధకారణములన్ వీక్షింపలేకున్నతే
డాసైన్యంబులఁ దూలనేసె ఘనశౌర్యాటోపమేపారగన్. 37

ఉ. ఆహవమందు నెల్లెడల నానగనాయకపాళియై చమూ
వాహినిఁ నెల్ల వారలకుఁ బాయనియుండగనై మహాబలో
త్సాహముఁ బ్రస్ఫుటిల్ల రిపుసైన్యము విధ్వసనంగఁ జేసెఁ ద
త్సాహసవృష్టిఁ గనుచు సాధ్వసమందె దిశ్యుల సంతతుల్. 38

చం. మొఱిముఖవంటి సైనికు లమేయబలాన్వితు లవ్విదేహభూ
వరపరిరక్షితుల్ కుధరభాస్వరధైర్యులు జూపు సూరసం
గరకుశలత్వముం గని యఖండముగా నెఱగంది దిక్కులన్
బరి తెగిపోవుచున్న నిజవర్గముఁ ద్రిప్పుచు వారిమంత్రియున్. 39

మ. అతికోపాకుఁడై తాత్ర్సుఁడై చు నతిశౌర్యక్రోధముల్ మీఱ శ
త్రుతతిన్ మగ్గువాసర్పిగాంచు ఘనవిద్యుద్వేగ మొప్పన్ మహా
ద్రతిఁ జేరంజని బుద్ధిసాగరుడి యుద్ధస్యందనంబున్ వడిన్
శతబాణమ్ముల నొవ్వనేసి పలికెన్ సక్రోధుఁడై యాగతిన్. 40

శా. "దోర్దండాంచిత చాపశింజినిగడున్ దూర్ణంబుగా లాగి మ
ద్దుర్దాంతాద్భుతవిక్రమంబు మెయి నీదుర్గర్వసర్వస్వ మా
యుద్ధాయంబు సమాప్తిఁ జేసి భవదీయోర్వీశుబంధింతు వే
మర్దింతుఁ భవదీయసైన్యముల నామర్థ్యంబు దీపింతగన్. 41

శా. యతివేషంబున లోనఁజొచ్చి యెపుడో యైనట్టి సందర్భముల్
జతురత్వంబునఁ జైకొలాగి యెటో మత్స్యాంగనాథునిన్
మతిమోహంబొనరించి రాజ్యమున సంబద్ధుండుగాఁ జేసి తీ
వతిదౌష్ట్యంబున, గాచితో మ్ముగ్ర భవదీయాధీశు నిప్పట్టువన్! 42

శా. "సామర్థ్యంబున నేను రాజ్యమును నిశ్చల్ శ్రీవకేయున్న చో
నేనైయుండునో వీతులంపుమెయి నే డింతేల నే నెంచిన
ట్టీమార్గంబున మీరు వచ్చినను టే యెంతేని తారాళ్లగామహా
నా నానాధుగు మాధవున్ వనుపసుస్వాంతుండుగా నుంటకున్."

మ. అని యోనే మొనచించుచుండ నవి హాహాకారముల్ రేగ ని
మ్నసనానందన్రుపుంగుకోసల వమూపున్ కూర్రనా రాచపం
క్తిని ఘూర్ణిల్లఁగ నేసియుండుటను, నాత్రిన్ తచ్చమూసంతతుల్
కనగా దిక్కులు లేక పారి రిలలెక్కన్ మీఱి యొక్కమ్మడిన్. 44

శా. స్థైర్యప్రక్రియ శౌర్యధుర్యులగు యోధగ్రామణుల్ వచ్చి సా
కర్యంబేర్పడ మంత్రినాసచివముఖ్యస్నేహితాళిన్ రణా
చార్యుండౌ నలబుద్ధినాగుని యాజ్ఞారీతిబంధించి యూ
దార్యంబొప్ప విదేహరాజ్యమునకుద్యద్రీతిమైఁ జేర్చగన్. 45

చం. ఉచితగతిన్ విదేహకు మహోత్తమ ఋక్షణమీయఁగా నమే
యచతురతన్ దనీయసచివాదులఁ గాచుచునుండ నప్తులన్
సచివుఁడధీసుఁడున్ నియమనంబొనరించి ప్రయాణమైరి, సై
న్యచమజయుధ్వనుల్ నభమునంటఁగ, సింధుపతిన్ గనుంగొనన్.

కం. అనుకొనని హాగాత్సంఘుల
నను రాజ్యామాత్యవరుల నైజబలమతుల్
గనితత్ప్రజలెల్లరు గోను
ఘనమోదముఁ దెల్పదగమె కంజభవునకున్! 47

కం. వీరరుదెంచుచునుండుట
వీరుండగు సింధురాజు విని ముదమలరన్
వీరికిఁ గౌరవమీయగ
స్ఫారవివేకులను బనిచె వారికెదురుగన్. 48

కం. ఆరాజమహాళియును న
వ్వారలఁ దగురీతి గౌరవముఁ జేయుచు న
వ్వారల కుచితస్థలు ల
వ్వారిగ నేర్పాట్లుసేసె ప్రాభవమొసఁగన్. 49

మ. తనదౌ నెచ్చలిపిండుతోఁ గడలి సమ్మేతత్సింధురాట్పత్ని యు
మ్మున నిశ్శ్రేయస నాపెనిచ్చెలుల సంపూర్ణప్రభాగౌరవా
ళిని సమ్మానముఁజేసి యంతిపురి నోలిన్ జేర్చి తానెంతయున్
జనవొప్పన్ గడువిష్ణుగోష్ఠిఁ గడపెం గాలంబు మోదంబునన్. 50

శా. శ్రద్ధాభక్తుల సర్వదేశవిబుధవ్రాతమ్ములన్ జేర్చి స
మ్యద్ధిన్ ధార్మికశాస్త్రచర్చలను సంపూర్ణంబుగాఁ జేయ సం
శిద్ధుండౌ పరిణద్ధబుద్ధియగు రాజున్ దానికధ్యక్షుఁడై
సిద్ధింపన్ బొనరించె భూరిసభ నాసింధుక్షితీశుండటన్. 51

శా. ఆయానందనృపాలుపాండితికి యుక్తాయుక్తసంవిత్కగా
నేమప్రజ్ఞకు వాదశక్తికిని సంప్రీతాత్ములై పండితుల్
ధీయుక్ వైభవమున్ బలంబొకట సందీపించెసం చెంతయోఁ
జేయంజొచ్చిరి వానిసద్గుణతతిన్ జిత్రంబుగా స్తోత్రముల్. 52

పంచ. అశేష శేముషీ యశోసుఖాధభోగభాగ్యముల్
విశేషసంపదాయురిష్టవిత్తసాధవాదులన్
నిశాపహాళి నిచ్చి ప్రోవ నెమ్మివేసిరాజభుక్
దిశల్ కడున్ వెలుంగిన విదేహరాజశేఖరున్. 53

చం. ధనమధికారమున్ గలిగి ధార్మికవిద్యలయందు నీగతిన్
ఘనమగు శ్రద్ధయాదరముఁ గౌతుకమాస్థయు భక్తిగౌరవా
ళిని గొని యుంట నెల్లరు భళీ యితఁడే తగురాజటంచు బి
ట్టనుకొని రెల్లచోటులను నాఘనసింధునృపాలచంద్రునిన్. 54

ఉ. ఆసభయైనవెన్క వినయాన విదేహనృపాలుఁ జేరి తా
నాసమయాన నంతిపురినాయితముంబొనరించుచున్న యా
దోసభలోని కొక్కపరి నోపిక రమ్మని సింధురాజనన్
దాసచివుండు వెంటఁజనఁ దత్సభఁ జేరె నతండు వేడుకన్. 55

గీ. ప్రభువు మంత్రిని నాయక వ్రాతములను
నంతిపురికాంత లెఱుఁగని యట్టిరీతి
హారివచనంబులెల్ల నవ్వారిఁ దెలియ
వారు కోరునటులె చేర్చె వారిమంత్రి. 56

మ. అచటన్ గేలిగుచోటఁ జాటున నమాత్యశ్రేష్ఠునిన్ దత్ప్రజా
నిచయంబున్ విభుఁగూరుచుండునటు నిర్ణీతంబు నామంత్రిచే
యుచు నిశ్శ్రేయసఁ జేర నవ్విభువు నత్యుత్కంఠఁ బిల్పింప నా
వచనంబున్ విని భూషితాంగియయి యాపద్మాక్షి యేతెంచుచున్.

మ. ఋతుపాళిఁ గుసుమాకరంబుపగిది న్వ్రత్తాళి నశ్వత్థమ
ట్లు తురంగంబుల శక్రివాహువమఱుల్ మోదార్థ్యగాఁ బూతగా
నుతిపాత్రామలగా నెసంగియచ్చటన్ గూర్చున్న కాంతాళి దృ
ష్టితతిన్ వెల్గెడు భూరిరూపగుణరాశిన్ రాణి నిశ్శ్రేయసన్. 58

సీ. దోషరాజిఃలీలఁ దోషిరాజముఖీల
నెఱినొప్పు నునుసోఁగ కురులతోడ
పంకజాళిని నెంచి వంకలుంచి హసించు
సదమల మోహనాస్యంబుతోడ
పటుతర మోహారపహాచు భవ్య మోదదమన
చంద్రికఁ గేరు హాసంబుతోడ
నట్టివారలనైన నిట్టిమార్పగనైన
సిద్ధకోమలశీత దృష్టితోడ

గీ. చూచుజూడంగ నింకను జూచుకోర్కె
దరికిఁ జేరంగఁ గుగుణాళిఁ దెలుపుకోర్కె
భాషవినగ నుచ్చైర్గతి పలుకుకోర్కె
పొడమిన్ మేలిపరాత్పరకఁ జేయు మాత్రతోడ. 59

కం. శిరకేశనవిధిరాజ్ఞులు
భువి నేకత నామెనూపమునను గోనిరన స
ర్వవిమలగుణముల వెలయుచు
యువతీలోకంబునందు నొప్పెడు నాపెన్. 60

శా. ఆకర్ణాయతలోచనంబు నవసంఖ్యంబోలు కర్ణంబు శో
భాకీర్ణంబయి నువ్వుపువ్వునగు రమ్యంబైనదౌ నాస యా
యాకాశంబును బోలు నెన్నడుము సొంపైనట్టి పాలిండ్లు వ
ల్లీకాండంబుల నేలు బాహువులు నోలిం గాంచిలు నిశ్రేయసన్. 61

మ. కని యాకన్నియ భక్తిమీర నటునాకంజాస్యపాదాల చెం
తను సంప్రీతినమస్కృతుల్ సలిపి యేతద్ధ్యాననిర్మగ్నయౌ
చు నిమేషంబట్టి దేహమున్మఱవఁ జుంచుంద్రివ్వి యారాణియా
పెనుబైకెత్తి శిరంబు మూర్కొని మహాపేక్షన్ దరింజేయుచున్. 62

గీ. జలజజంబీరజంబాల జాలములను
గగనగోస్తనిగాంగేయ గజములోడు
నానన కుచాంగరాగ దృగావళియును
నుదరవాగ్గేహగమనమ్ము లొప్పుదాని. 63

సీ. మందాకినీఫేన మందహాసముదాని
గిండ్లనుమీరు పాలిండ్లదాని
స్వర్ణకాంతులమీరు భవ్యదేహముదాని
వజ్రాలమీరు పల్వరుసదాని
కాలసర్పముఁబోలు ఘనవేణి కలదాని
కంబునుం గెల్చు కంఠంబుదాని
స్మరధనుస్సునునోపఁ జాలు కన్బొమదాని
మీలనుబోలు నేత్రాలదాని

గీ. కంజశోభనుమీరు వక్త్రంబుదాని
బింబమునుబోలు ప్రవిమలోష్ఠంబుదాని
వరమిళిందపంక్తిఁ గేను ముంగురులదాని
గేయమైనొప్పుసొబగునఁ గేరుదాని. 64

గీ. అతులకమనీయము విమలహార్దదంబు
నిరతమందస్మితవికాస సురుచిరంబు
భాసజితసుధాధామబింబంబునైన
యతులవికసిత కోమలాస్యంబుదాని. 65

కం. రూపమునానందంబును
నేపగుసుగుణాళిఁ జేర్చి యిటులీకన్యా
రూపము నవ్విధి సేయుట
చూపించుచునున్న మూర్తి దోఁచెడుదానిన్. 65

ఉ. అట్లటఁ దన్నుఁబోలు రుచిరాంగకముల్ మృదుహాసచంద్రికల్.
దివ్యసుభాషలుం గలుగు లేమను, యౌవనరాశిఁ గాంచి యే
తెన్నున నాపినట్లుగ తేఁకువఁ బొంగెడు ప్రేమమూఱ నా
మెన్నమితంబు కౌఁగిలిసి మేలుగఁ జేరిచి రాణి పిమ్మటన్. 67

మ. మృదువాక్యంబుల బిల్చి పల్కె. నటఁ దానేమేమి భాషించునో
ధనికవ్యాప్తియత్నమే ఫలమునందుం బొందునో యంచుఁ దా
నెంతభావించుచు నూపిరిన్విడువ కెంతే నాయకుల్ ప్రోడఁ ద
న్నొసఁటిచిత్రము నేఁడమీఱు ఘనసంతోషాన నాలింపగన్. 68

మ సకలంబౌ శుభమంగళంబులను సిద్ధింబట్టుచేకూర్చుచున్
ప్రకటప్రాభవశోభలంగనుచు సంవర్ధిల్ల నాశీర్వదిం
చి కడుం బ్రేమను ముద్దుపెట్టుచుఁ నాసీమంతినిన్ దన్ను నా
డకనాసక్తనము సేయు కారణము వింటన్ గోర నాకన్యయున్. 69

ఉ. "మీపవిహారసీమున వర్తనము మీమృదుభాషలు మీలసద్గుణా
స్తోమముఁ గూర్చి వింటి మిముఁ జూచి సమస్తసుకృతిఁ జేసినంత శో
భాసురసానుభావమును వాంఛను మిమ్మిటుఁ బిల్వనంపితిన్
మీమహితానుకంపను క్షమింపఁగఁగోరెద నాశిశుక్రియన్. 70

ఉ. నాకములోనివారలకునైన నలభ్యములైన సద్గుణా
నీకము శోడ గాత్రలెను నసింద్యచరిత్రలు మీకులాన్నికై
వ్యాకులమంది శంకఁగొను వారల చిత్తములక్కడుండఁగాఁ
జీకటిపింఁజియుండు గుహసీమలటంచుఁ దలంతు నెంతయున్. 71

ఉ. అప్పవి మేషినైనను మహాద్భుతమందఁగఁ జేయునట్టిదై
యొప్పెడి మీప్రవర్తనమె యుత్తమరీతిని ద్వత్కులోన్నతిన్
జెప్పక చెప్పుచుండఁగ, సిసీ! యనుమానమదెట్లుగల్గెనో
యప్పరివారు మెచ్చునటు లన్యులికెవ్వరునుందురే భువిన్. 72

చం. అతులితశాంతిదాంతుల, సమంచితశీలుర, నాగమాంతబో
ధితసుపథంబునన్ మెలఁగి దివ్యయశంబునఁ గ్రాలుచున్న యు
న్నతులను మిమ్ము నీగతి నొనర్చిన నన్ను లు నిల్పుచిట్టు ల
బ్బ తలఁపు చేర్చులే తినెడువారల కిప్పుడ మొక్కు టెక్కయే. 73

మ. తలఁకొనాల్కగ నెల్లడల మోఁగి యుద్యత్కీర్తి నార్జించు వే
శిలు, మీబిడ్డలఁ జేతులార వికృతాలంబంబును, సంపత్సుఖం
బులవీడ్కొంచు వనంబుఁ జేరుతతి నీస్తున్ మిమ్ము గిమ్మంచు నిం
దులకున్ బిల్చిన వేళ మా బని భవన్నందంబె చిత్రంబుగన్. 74

మ. వనితాడంబరురాలుగాఁగ మిరు నిన్ భాసిల్లు మీ చెంత దా
సిగ నా పర్ణలనెంతయో వినుదివాంఛింతున్ సదా కాని మ
మ్మొకరీతిన్ బలవేసి మా పూజనులంచిన్ రాణివాసాత్రి ముం
టను వాంఛింపను సుమ్ము సుంతయును, నా సంగప్రజ్ఞాప్తికా. 75

ఉ. చూచి సుఖాంతమాత్రమున సుజ్ఞవిబోధసనైన సత్ప్రసం
కోచము లేని స్వచ్ఛమగు కీర్తిమిఁ గ్రాలఁగఁ జేయఁజాలు మీ
దౌ చిఱునవ్వు కొట్టిన లయాందున నేటికి రీతి వత్తయెనో
శోచమునాకు, నా మతిదోషము చేతనె యేమొ! మాతరో! 76

మ. అనగన్ జిత్రము తేసి చిత్రము పటీ ధాత్రిఁ గనుంగొన్న దా
ది సితాంతాన్వితభక్తి నాహితులెఁ దెప్పింపుగాఁ బూజసే
యన శోచకు మది సన్నభావమును నుంగొన్నన్ సరంబోవ ని
జనమెంతెంతయు చూచి మాల్ సలిపినన్. సర్వేశు డేమెంచెనో! 77

ఉ. దృష్టులమి మ్మ్ముఁ జూపకయు సిద్ధతరంబును సజ్జనాళిసం
తుష్టిని గామ్మునై వెలయు తోరపుపర్వమిందు వింట నే
కష్టము నొందయైన మిముఁ గాంచి నమస్కృతిఁ జేసి జన్మమున్
శిష్టము జేయు నిష్టమతి శ్రేష్ఠతఁ గన్న నవార్యమైకడున్. 78

మ. అని భాషించు విఘూర్ణితంసమును ప్రేమారూఢినై బుజ్జగిం
చి, నయంబొప్పఁగ నాయమే సుగుణశ్రీయైన నిశ్శ్రేయసా
వనితారత్నము మాఱునల్కఁ దొడఁగెన్ వాక్యంబు వాక్యంబునం
దును నేమాగునో యీమెయంచు జనులందున్ గాంక్ష నాలింపఁగన్.

చం. "బాలికలాటచేతను బ్రపంచపుఁదీరు నెఱుంగనేరక
లీలవచింతు, వేషనుడు లీలమెయిన్ దమ తెల్వినున్నతిం
గాలిలుట తెల్వి లేమినివగంగొనుచుంటయు మందునే? నయం
బేలవ్యథాళిఁగుందెదు నొకింతుకమార్చెడి శక్తియున్నచోన్! 80

ఉ. సజ్జనసప్రకారమును మానసమందు నెఱుంగలేని దు
ర్జనమల్లు శంకను వితాకును బొందుట వింతయౌఁచునే
సజ్జనుఁడున్ వచించునొకో! సత్కులసంభవుఁడే నృపుండుగా
నిజ్జగమందు గోరుదురొ యెవ్వరుగాని; తలంచిచూడుమా! 81

చం. జనమొకనొయుచున్న నెఱసల్పినమాత్రముచేతఁ గాని నా
మనము నెఱుంగఁగోరుచు సమస్తముఁదెల్పినపై ననుజ్ఞని
చ్చిన విషయానఁగాని నృపుఁ జిన్నగనెంచకు! మాప్రజాప్రియం
బునుఁ బరిపాలనావ్యవహృతమున్ వెలయించుఁ దదీయకార్యముల్.

మ. ఎగ సైన్యప్రవిదారణంబువను, శుంభన్నీతిసాదక్షతా
భిగతిన ద్విపతతిప్రకర్షమయినన్ విశ్వాసులోకప్రజల్
సంసంబొప్పసమాజసంబయినవో శంకల్ కనన్సల్పువో
విసుంపెట్టులు వీర్యమొప్ప నెఱపన్ విఖ్యాతియే, యెంచుమా. 83

కం. సత్యమును దూరదృష్టిని
నత్యంతము నరయు దేవియాత్మన్ దోఁచున్.
గత్యంతర మిక లేకా
గ్రస్త్యంతః ధానుసర్తి సుపథమె సరిగన్. 84

ఉ. అన్నిటనామహామహులకు న్యాయంతము మెచ్చిన కన్నె నన్నుచుం
గొన్నదిగాని తజ్జనులకోరిక బిడ్డల నన్నుపీడి యీ
తెన్నునఁ దత్ప్రజాతతులు తీరుగఁ గోరిన సత్కులోద్భవున్
మిన్నకనెంటగాని కడుమేలును బట్టు సమంజసంబగున్. 85

ఉ. సద్గుణపాలికిన్, యుగయు సంస్తుతసర్వసులక్షణాఢ్యయై
సద్గతిదాయకుండునయి శౌర్యపరాక్రమరమ్యతాదిభా
స్వద్గుణమండితుండగు యశంబునుబొందినమేటిఁ జేసు చే
త్వద్గుణవీయపుత్త్రమని తప్పకనమ్ముము! శంక లేటికిన్. 86

శా. త్వత్సంపత్సుఖశోభలంగనుచు మత్స్వాంతంబునం దెంతయే
నుత్సాహంబును బొందుచుండుమనుగా కోయమ్మ! యీర్ష్యాదులన్
ద్వత్సౌఖ్యాదులకంతరాయము ను నేభావింప, నెంతేనియున్
మత్సేవాదులఁ దృప్తిఁ జేసెదనుఁ జుమ్మా. మిమ్ము ముమ్మాటికిన్.

చం. అతివగజన్మమందిన మహాత్మసుపుణ్యుఁడు మీరజ నామహో
న్నతుని గృహంబుఁ జేరుచు ననారతసౌఖ్యములందుచుమ్మ, భూ
పతిముదిరెక్క నీవుభయవంశపవిత్రిగ వర్ణనీయ స
త్సతిగ కృపాప్రపూర్ణగ విశాలమనఃపటకీర్తినీయగన్." 88

మ. ఇటులేమే మొనచించుచున్న తఱి నయ్యెక్కడాంబ ప్రవేశించుచున్
భటుఁడొక్కఁడు "స్వపాలచిహ్నములతో భాసిల్లు నవ్యాగతుం
డట ద్వారమ్మున వేచియుండె" నన హేఁడాశ్చర్యముం బొంది య
చ్చటికిన్ ప్రేరేపఁ దేల సంశ్లేషన శ్లేష సేయు వాఁడేగినన్. 89

మ. పులిపైపుట్టకసంకసేనాముసిగెంబోయుంపు నచ్చోటివా
రలు సాశ్చర్యభయామ్ములై కనఁగఁ దద్రాక్షీముఖాజ్ఞానవా
వళి విఘ్నమ్మును బొందియూగి యెచటన్ బ్రేక్కన్ జయంబున్న జా
డలకున్ వింతను బొంది రంతిపురివారెల్లన్ సంశయస్వాంతులై. 90

మణిగణ:— శ్రీమద్రఘువంశక్షీరాంబుధిసోమా!
సామాంకముఖాశ్రితసూరిస్తుతనామా!
భూమీసుతపురసంపూజితగుణధామా!
క్షేమాకరసమాసక్తితాంగలలామా!

మాలిని.- సరసిజసిథహస్తా సర్వలోకప్రశస్తా
స్మరదమనకీర్తీ సుందరోదారమూర్తీ
ఖరకరశశినేత్రా గాఢజీమూతగాత్రా
స్మరహరసుమిత్రా నైధ్రుచిత్తచోరా.

తోటకము:— వినమాశ్రితసంరక్షణవరా!
దిననాథకులాంబుధికీర్తికరా
మునిశేఖరహృత్పుటమోదకరా
ఘనగాత్రిరమాజితకంబుధరా!

ఇది శ్రీరామానుకంపాకటాక్షలబ్ధకవితాధారేయ
కౌండిన్యగోత్రపవిత్ర ముత్యవంశపయః
పారావారరాకాసుధానిలయ కామేశ్వ
రాంబాసూర్యనారాయణార్యతనయ
విబుధవిధేయ శ్రీ సుబ్బరాయ
ప్రణీతంబైన నిశ్శ్రేయ
సానందకావ్య మందలి
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

# నిశ్శ్రేయసానందము.

## పంచమాశ్వాసము.

శ్రీ జనకసుతాహృదయస
రోజాతజలరుహమిత్రరూక్షకటాక్ష
త్రేజోజితరిపురాజీ
రాజీవవిశాలనేత్ర ప్రకటచరిత్రా. 1

కం. నచ్చెడిసంగతులను గన
నచ్చెరువుగ నచటివారలందఱు మిగులం
బొచ్చెంబులేని యాత్రం
బచ్చుపడఁగ, నెఱుఁగుచూచు నాసమయమునన్. 2

ఉ. అంతట నేగుదెంచె నటకంగభవప్రతిమానరూపుఁ డా
క్రాంతనయస్ఫురచ్ఛ్రిత యహీనబలాఢ్యుఁడు రాజగిరిష్ణుఁ
డంతకుబల్కి వేఁడు తనచేతువనాసనమందుఁ జేర్చి య
త్యంతము గౌరవానఁ గుశలాదులఁ బృచ్ఛను సేయ నాతఁడున్. 3

కం. హర్షంబెసఁగఁగ గోసల
వర్షాధిపుఁ రాఁగఁ దన్నుఁ బలికికొని సమా
కర్షం వెనచటివారిని
శీర్షముఁ డింపై పు వారుచేరిచివినఁగన్ 4

శా. "ఈరీతిం దమరీపహాస్యసభయం దేపారుటాలించియున్
నేరాకుండవిలంగ లేనికతమున్విన్నింతు, భూనాయకా!
ఘోర వ్యాకులమిచ్చమచ్చరితమీకుం దెల్ప మీకున్నయీ
న్యారానందము భంగమొందునని మఱి శంకింతు నాత్మన్ గడున్".

కం. అసిగాంభీర్యము ధైర్యము
నను తాపముగదురఁబల్కి యానరపతిదృ
ష్టినిస్పృహాప్రసూచనఁ
గనితనకథఁ గ్లుబులుకఁగాఁజనె వడిగన్. 6

చం. అతులితసౌమ్యలక్షణసమన్వితయై విలసిల్లునట్టిస
త్సుతఁగనినాఁడు తొంటిసతి తూర్ణముగా దివికేగఁ దానుత
త్సుతనొకతూరియుందిరిగిచూడక, తత్సుతఁజూచిపండిత
ప్రతతిమహోన్నతస్థితిని భాసిలనంచు వచించెనంతయున్. 7

ఉ. తత్తరపాటు వియోగమునఁ దద్దయుఁ గుందుచుఁ గొన్నఁగా
బిత్తరి నొగ్గు బెండ్లిఁగొని పిమ్మట నాల్గుసమల్ సుఖంబుగా
నత్తఱిఁ బుచ్చితిన్, బిదప నైనది యేమని తెల్పువాఁడ! నా
చిత్తము తల్లడిల్లునది చెప్పఁగఁబూనినయంత నెంతయున్. 8

ఉ. ఏనొక యేడునాళ్ళకును యేగితిఁ గానకు వేటఁగోరి! యా
లోననె నాదుపుత్రి పరలోకముఁజేరుట వింటి నామెమో
మైనను జూడనోచికొననైతిని, నాఁడటఁ బండితావళుల్
దానినిఁగూర్చి పల్కిన విధంబెటుఁబోయెనో! వింతయయ్యెడిన్. 9

కం. జననిని బోలినసుతుఁడును
జనకునిఁ బోలిన సుగాత్రి చయ్యన నెంతే
ఘనుతాటవిందునామెయి
ననుసరిగాఁ బోలియుంట నమ్మితిబుధులన్. 10

ఉ. ఇర్వదియైదువత్సరము లెట్లొ గతించె ననంతరంబు, నే
నుర్వి వసించియుంటిఁ దదుత్తమపుత్రికవీడి యిట్లు, నా
గర్వము సర్వమున్ మడిసె, గొంతయునాలుగు వత్సరాలకున్
బూర్వము లోకంబున్విడిచిపోయె గృహస్థలిశూన్యమౌగతిన్. 11

కం. తద్రీతి నెతలమునిఁగడి
మద్రాజ్యమునందు నపుడు మసలఁదొడగెఁ భా
స్వద్రుచిర వచనములఁ జం
చద్రీతి జనాళి నేలు నటియొకఁ డెలమిన్. 12

ఉ. పువ్వులు కాసిలీలసరిపోలెడిరూపము దేవపూజ్యనిన్
నవ్వుమతిప్రభావమును నల్వగునావర యోగిమౌళి నా
యవ్వపుత్రిచావమియు హాయిగనొక్కటనుంటయున్ గడున్
మవ్వపుఁ బ్రేమఁదెల్పి కడు చమ్మల నమ్మఁగఁ జేసె లీలగన్. 13

ఉ. మంత్రుల తెల్వి నానలఁ గ్రమంబుగఁ గాంచఁగనయ్యె నెంతయో
దంత్రమునన్ ద్వితీయ సతితత్సుతఁ గానను బారవేయు నా
మంత్రము, నాఁటఁ గోలె యిడుమల్ పడి తేల్చఁగొనంగనయ్యె మా
మంత్రులు నేను నాదు సుకుమారి చరించిన కాననంబులన్. 14

ఉ. త్యాజ్యమెసన్నుఁ బోలి యథఃపతితాగ్రణికంచు మంత్రికిన్
రాజ్యము నొప్పగించి సుతఁ జెల్వుచోఁటును గూర్చి యెందటే
పూజ్యులఁ జేరి యారయుచు బోఁటిని గాంచఁగలేమి మేనుజంతుసం
భోజ్యముఁ గావసన్ విడుగొ పోలునటంచు వనాలఁ గ్రుమ్మఱన్. 15

మ. చిరకాలంబు నశేషపుణ్యఁ గ్రాలునల కాశ్మీర ప్రభుండాయమన్
గరుణం జేరిచి పెంచి విద్యలిడి తాఁ గల్యాణముం జేయుటన్
సరవిన్ వింటిఁ దదీయ ఘోరసి చరిస్మాజ్ఞాతింబుఁ జేరి మీ
చరితంబెల్ల నిదే యుపాసకడ సన్నిద్వింటి, రాజోత్తమా! 15

మ. మద్గృహమం దెయుండిఁ గుమారికంతటి సద్గుశీలా భా
స్వద్గతియున్ సువిద్యలును బ్రాపును బాల్పడియుండు నొక్కొ త
త్పద్గుప నిత్యసేవఫలితంబుగ నయ్యెవికర్తఁగాని! యే
తద్గుణసద్గుణానఁగడ దక్కను నాకసుపుల్ కుమారియున్! 17

మ. రానని యెంతపల్కినను ప్రార్థనఁ జేయుచు నామెసత్తన్ముని
న్నేపలుకోడి తెచ్చియిటపిల్చితి మీపురమందిరంబునన్
గానఁగనిండుమత్సుతను గన్నులపండువుగాఁ గనొక్క మా
ఱో నరనాథ"! యంచుఁ గడు నార్చుచుఁ బల్కుచు తేనిఁ గాంచుచున్.

ఉ. సత్కృపమై మదీయసుతవృత్తముఁ దెల్పె యెటుల్లొమేమటన్
దత్కథలన్ బయల్పరుపఁ దద్గయుపీలును తెల్పినట్టియే
తత్కమనీయ యోగి, భళి! త్వత్సచివాగ్రణిఁ గోలియుండెడిన్
తత్కళలన్నిటన్ గనఁ నతండని యేకడుఁ గొమమస్మలిన్." 91

కం. తచ్చిత్రకథను విని జను
లచ్చోనాశ్చర్యశోకహర్షాఢ్యులుఁగా
నచ్చటికి రాణిఁ దెమ్మని
యచ్చట నానందభూపుఁ డానతినిచ్చెన్. 20

గీ. దైవికమ్ముగ నట లటస్థమ్ములయిన
చిత్రసంఘటనలకు నచ్చెరువునంది
కరిము నానందబుద్ధిసాగరులు దైన
శక్తి యద్వితీయనుగుట జాలఁ గలఁచి 21

కం. ఎన్నెన్నిమార్గ రీతులని
యన్నను దనతోడరాని యామునిపురికిన్
దిన్నగవిచ్చేయుట విని
యన్నరపతి యలరుచు సచివావాయులతోడన్. 22

మ. చని యా రాజమునీంద్రమూర్తికి నమస్కారంబుగావించి యు
ర్వ్యనుల న్బేర్మినొసర్చి యంతిపురికర్హంబైన మర్యాదఁ దో
డ్కొనిసతేఱ్చెన్ గని ప్రీతి నెల్లరును నర్కాంగాంచు కంజాళిరీ
తినె యుత్ఫుల్లమనస్కులై నతిముదుద్రేకంబునం జేయఁగన్. 23

కం. ఆయుత్సవసమయంబున
నాయూరిజనంబులెల్ల నంతిపురి మహా
మేయమొదంబునఁ జేరఁగ
నేయెడఁ గ్రిక్కిరిసియుండె నెంతయు నదియున్. 24

శా. ఆవిశ్వామిత్రముని మూర్తి గోన్న వినయంబాయన్నరూపంబుతోఁ
దా నెతెంచుచుఁ గోసలాధిపునకున్ దద్యోగికిన్ మొక్కి నా
భూనాథుండును కవుంగిలించి శిరమున్మూర్కొంచు దేహంబునే
త్రానందంబులఁ జెన్ క్షణంబు ఘనమోదంబుందిరం దెల్లరున్. 25

కం. జనకుఁడును సుతయును రూపం
బున నొకతీరితినుండుఁ బోల్చుచు వారల్
వినినట్టికథనుఁ దలఁచుచు
మునుపటి దమచెవ్వులకటఁ బొగులుచు మదులన్. 26

కం. నిష్కారణాంగ నేత
న్నిష్కల్మషపుత్రులను వనిన్ విడ నెంతే
ముష్కరగతి ననియుంటను
శుష్కంబుగ నప్డు పగవఁజొచ్చిరి వారల్. 27

కం. నిర్భరవిపులానందా
విర్భావముగాఁగ వాఁడు వెనుకను దత్సం
దర్భంబెఱుఁగక యాడిన
దుర్భాషల కాత్మ నదలఁదొడఁగిరి మిగులన్ 28

మ. తమరాజ్ఞీమణి సద్గుణాంబుల మహోద్యద్భాగ్యమందున్ జరి
త్రమునందుఁగా యశమందెకాక విలసద్వంశంబునన్ మిన్నయౌ
ట మహానందమునొంది యెల్లరును నిష్టంబొప్పఁగా నామెపా
దములన్ వ్రాలి క్షమాపణంబడిగి రాత్రంబొప్ప దోషాళికిన్. 29

కం. ఆనందనృపుని సచివుం
డానందముఁ బట్టలేక యాఁదటిలోనన్
దా [illegible] దోసెనెను
ధీనిధియును యెల్లవారుఁ గృశి[illegible]హింపన్ 30

ఉ. ఆవిధి కోసలన్ వివిధయత్నము లామె జనిపత్రికారమై
ట్రపెలిసేయ శిక్షనహియించుచు సిగ్గుటఁబైసివాలు నా
యావివిధవ్యధాహతుల కచ్చపుచార్గముఁ బెంచి మంచు నే
సీపిథిసింధుసందు వ్యధనేమియుఁదోచక గ్రమ్మినస్ గడున్. 31

ఉ. మానవసాధ్యయత్నముల మానక యున్నియుసల్పియున్ విచి
త్రానఁ బయింబయింబడు వ్యధాహతులన్నిటి నాపలేక దై
వానని భారముంచి సలుపందొగకొంటి సమర్థమైన శా
ర్వాన విధానలోపము గంతియు గల్గనీక యిచ్చ్యన్ 32

ఉ. తావినిబట్టి పుష్పవిధంబునుఁ దావుతెలుంగఁజాలు న
న్నై విమలంబుగా నెఱుఁగు నీమహాహోత్సవదర్శనంబు స
ద్భావము నీకెఱుఁగుల మవారితలీలలఁ దెల్పుచున్న నే
నేవిధిఁ దెల్పినన్ విసువ రీయనువాసము నీప్రజాతతుల్. 33

ఉ. వారలకోర్కె- రీతిగనె వారికిఁ బిడ్డలనప్పగింప భూ
పాకుఁడు పాలెయుంటయును దట్స్నేయుల న్వధియింపఁగోరు న
వ్వారల మందలించి వెలివారిల నీడుదు సంచుఁ గొంచు న
వ్వారల నీన్నృపాలునకుఁ బంపెనుతింపఁగఁ బెంపఁగానిటన్. 34

ఉ. బిడ్డలు లేని సేతువున బిట్టును గుందుచునుంటచేత నీ
బిడ్డలఁగన్న బిడ్డలటు ప్రేమను బెంచుచు సర్వవిద్యలన్
దొడ్డతనంబునన్ శిశులఁ దోరముగా యశమందఁజేసి నా
బిడ్డలు నీనృపాలు నెడఁ జేర్మిపొసంగ నెసంగి రెంతయున్. 35

కం. రూపమునఁ గలదు తినసతి
కాపెకు నొకయింతపోల్కి యసి ప్పుడనఁగా
నాపెనతఁడు కోరెననుచు
నీపెను జతసంబుఁ జేసి రీవరముఖ్యుల్. 36

శా. తద్వశ్యంబున వారలున్నతితి సత్యంబున్ బ్రజారాజికిన్
వేద్యంబుం బొనరించు కోరికను గావింపంగ నేనీసభన్
జోద్యంబొప్ప సమస్తసంగతులు పద్యావెల్లడిం బొందుచున్
మద్యత్నాళికఁ బూర్ణసత్ఫలము సంపాదించి నీరీతిగన్. 37

కం. ఆలోన నేను మిగులన్
నాలోనను వెతఁలబడి రయొనర్చిన కృషి ని
వ్వేళను మీకెఱిఁగించుట
పోలదనుచు నోఁచు నాకుఁ బూర్ణముగాగన్. 38

చం. కరిమమునఁ గోసలన్ మన్ననఁగాఁబడి యుండినయట్టి రాణి జ
న్మముతధ నెల్ల నెల్లరఘునవ్యధమై వెలిసేసి తత్సమ
స్తముఁ బ్రిభువక్ష్యద్యష్టులకు సాగఁగఁజేసితి నందుఁగల్గు స
త్యము సుజవోనటంచు నొకయాశను నెమ్మదిఁబూని యెంతయున్.

ఉ. అంపలిపత్యమాత్మఁగని యంతన తేఁడు విచారమంది కా
నం దొరఁగఁగొఁడంగె లలనామణికై యని వించుఁ గుందుచుం
డెందమునందు తేనిఁగను తేవ నెఱుంగఁగఁగోరి పీసలన్
గొండఁబంపి యుండితి నహింరచరిత్రినిఁ దోడితేరఁగన్. 39

ఉ. ఎచ్చల నానృపాలు విధనేకనలేమి నికట్టిరీతిగా
హెచ్చము లేక యీచరిత పూర్ణతినొందునటంచు నెంచుచున్.
రిచ్చను జెంది నేను నలుక్రేవలఁ జూచుచునుంటిగాని యీ
మచ్చిన దైవలీలకధను మంజులరీతిని మార్చె, జూడుడీ! 40

కం. ఏనీచేసిం బూని యె
టేనిన్ బంధించి యుంచునే మొ యనుచు న
న్మానిత సచివ్రుఁగు పొంచుచుఁ
గ్రొంబడె మోన్న మామ్ముగఁ బ్రాగ్రనంగన్. 41

ఉ. సుస్తుత్యమైన యీసతి ఎచోవిధియుక్ సుగుణప్రకాండమున్
శస్త్ర సతీత్వధర్మమును సాయమవంగా సిట నేనొనర్చనీ
ప్రస్తుతయత్నమంతయుఁ బరాత్పరుఁడే ఫలియింపఁజేయుచున్
సిస్తులధర్మమే యిటులు నిల్వఁగఁజేసె ననున్ సభాస్థలిన్. 42

చం. ఎవడతిఘోర్నరపాలుఁడు సిద్ధచరిత్రుఁడునై యొసంగు నా
పవిత్రమగుఁ డైన వాసికల బాసటయై నిలుచుండుఁ గోరిభూ
తవితతి కాలమున్, త్రిలు దక్షిణ జంతుగణంబుఁ బొల్చ రా
ఘవునకు వానరుల్ శిలలుఁ గంధియు బాసటలైన కైవడిన్ 43

మ. ఒకటన్ ధర్మపథానువర్తనుసికే యుర్వ్యావ్యథల్ గల్గుచుం
టకు మూలంబు శివుండుఁ దత్సముఁడు నెన్నన్ స్త్రీ కాని యే
రికి శక్యంబగుఁ దెల్ప నాన్యథలు నేకేరిన్ దదున్ దుర్నిన్
వికలంబుం బొనరింప వాఁడెపుడున్ విజ్ఞాసయై యుంటచేన్. 44

కం. తెదీర్తింబలుకుచు మో
దోద్రేకముచేత సలివె నొక సరి యతడే
తెద్రాజవరుల జనముల
ముదితచిత్తంబులో లెఁ బోడ సనుచునటన్. 45

శా. అత్యానందమునొందు నాసమయమం దానందుఁడై కోసలా
మాత్యాలిన్ బిలిపించి వారలు నిజత్వన్నాథునిన్ దత్క్షధా
సత్యంబున్ గని వింతనంది రములస్వాంతుండు తద్యోగితా
నత్యంతంబు సమర్థి వర్తనుల కీర్తునిన్ గడున్ మెచ్చఁగన్. 46

శా. త్యాజ్యంబైన పుణ్యనంచుఁ గోసలవిభుం డావేళ నవ్వారి గో
రాజ్యంబెల్లఁ దదీయపుత్రికకుఁ దోడంబొప్పఁగా నిచ్చి తాఁ
బూజ్యుండో నలయోగిపుంగవునితోఁ బోఁబోవు నవ్వేళ యం
దీజ్యానుండలి యే విధంబయిన యశ్లో వారుసానందమై. 47

ఉ. కోల్పడిపోతిమంచు నను కొన్న శిశుల్ ప్రతిభాఢ్యు లద్వయా
నల్పకళాఢ్యులై తమను నల్పుగఁ జేసుటచేత సిద్ధసం
కల్పుఁడు యోగిచంద్రుఁడు ప్రగాఢదయన్ దయచేయుటన్ మదిన్
దెల్పఁగరాని మోదమునఁ దేరిరి రాణియు రాజు నెల్లరున్. 48

చం. అకలుషు డాసృప్రుండు తినయూపలమొంగని యామెఁగాంచఁ బ్రే
మకలనఁ గోరె భక్తిని కుమారియుఁ దన్నుప్రఫుఁ జూడఁ గోరె నీ
ప్రకృతిరహస్యమారయుఁ గరిమ్మును నేరమి సంచిరేడా నా
యకు లితరమ్మటంచు జన మచ్చట నెంచఁగఁ జొచ్చి రెంతయున్. 49

మ. నరుకన్నన్ బ్రిబలంపుశక్తి నసుప్తున్ సల్పొప్పగా నెలైడన్
నరునిన్, సత్యము నీనిజంబు గుజ్జైనసం గూడ నన్యున్ దనున్
నరవిన్ నేతలుగాఁ దలంచు నరుఁ డీసత్యంబు ప్రాంతాన వి
స్మరణంబున్ బోసరించుకొంటగద సంబద్ధుండగున్ హీనుఁడై. 50

మ. దురహంకారము లేక తృష్ణ మొయి నెంచుంగూలఁ జాత్మమ్మలిన్
బోరియంబోవ కమేయవర్తనసతింబున్ నిల్చి యన్యుల్ నిరం
తరమున్ దప్పని వారివర్తనల దిద్దంగల్గురీతిన్ ధరన్
జరియింపంగలవాఁడె జ్ఞానియని యెంచం జొచ్చి రందెల్లరున్. 51

శా. ఆవాఁడిష్ట క్రిమక్రమంబుగ సంఖ్యంబౌను మోదప్రదం
బౌ నాసప్సమి నాము లచ్చట ససంఖ్యాకంబుగాఁ గల్గుటన్
గా నం... గా యుండఁజాల లోకమ్ము మీటి యానాఁడు గా
... స ... బు లంతిపురిలో నీరీతిగాఁ జేరిరే! 52

ఉ. ఆ... సుంబునం దచటి యార్యజనంబటు యోగిచంద్రునిన్
గో... రా... గ... గూరిమిఁగన్గొని మోదపూర్ణతన్
భాసిలె వాసి... శుభప్రదు చంద్రునిఁగాంచినంత నా
శ్వాసముఁజె... వన్ధల పొంగి జెలంగు భంగిగన్. 53

ఉ. కూర్మి విదేహరాజ్యమునఁ గోసలసింధుల నేలుకొమ్మటం
చర్మిలి బిట్టఁ జిత్తు లుదంచితలీల వచించినంత న
య్యార్మిక పూర్ణమహీశుఁ డధిపూర్ణదినా నన్ను మోదపుం
బేర్మినిఁ బొంగి ఘోషిలె నమేయగతిం జనమెల్ల నచ్చటన్ 54

ము. "పరధర్మంబున దూర కెందుఁ దనదై భాసిల్లు ధర్మంబునన్
స్థిరతన్ నిల్పుచుఁ దాను గాక తను హృచ్చిత్రంబులన్ దాను గా
నరయంగాక సమష్టికార్యరచనంబం దన్యమస్వార్థత
త్తరహింపంగనువాఁడె ధీరుఁడని రక్తిన్ నేర్చుభాసిల్లుఁడీ!" 55

కం. అని యా రాజర్షివరుఁడు
ఘనతరకరుణాంతరంగకమనీయుండై
జనములకాశీర్వచనము
లనుపమలీలల నొసంగ నలరిరి వారల్. 56

చం. ఘనతఁ బ్రసాదనామమునఁ గ్రాలెడు నయ్యువరాజు నిర్మలా
ఖ్యను విలసిల్లు కన్నియను సంతట నారి పురమ్ము జేరఁగాఁ
గనుసమయంబునన్ జనులకున్ గల మోదము వైభవోత్సవా
ళిని వివరింపఁగాఁ దరమె లేఖకుఁ డెవ్వఁడికేని సుంతియున్! 57

ము. తీరనికష్టమంచుఁ బలు తెన్నుల బాధలనొందు తమ్మునా
తీరునఁ దేల్చువారల యదృష్టము గూర్చి వచించువారు గం
భీరమతిప్రభావము పేర్మికథన్ గడుఁజిత్రలీలలన్
పూఁటచినట్టి మంత్రి మతిమాన్యత మెచ్చెడువారు నైరటన్. 58

ము. నరనాథాగ్రణులందు నెంతయును నానందముంగను, నిశ్శ్రేయసా
తరుణీరత్నము స్త్రీలయందును నమాత్యశ్రేష్ఠులన్ బుద్ధిసా
గరుఁ డాదర్శగతిన్ బ్రసాదుఁడట యువప్రాయుఁడౌ నంతకున్
బరిపాలించిరి వేదశీర్షవచనప్రాశస్త్య మింపొందఁగన్. 59

ము. అతిసేవ్యంబు యతిస్తుతంబునగు నాత్మానందమింపొందు ధీ
చతురుం డొక్కఁడె యీప్రపంచమునఁ గష్టంబుల్ కలంగింపకుం
డి తరింపంగలమేటియౌచు ఘనతుష్టిన్ బొందఁగాఁ గల్గుఁ గా
కితరుల్ నిల్వఁగ నేర్తురే యదలుపై యీసౌఖ్యదుఃఖాదులన్. 50

శా. ఇష్టంబైనను గష్టమైన మఱియెంతేనష్టమేయైన నే
క్లిష్టంబైన పరిస్థితిం బడిన శంకింపండు విజ్ఞాని ఆ
శిష్టస్వీయసుధర్మవర్తనమునై జెన్నారగా నిల్చెడిన్
శిష్టుండై పరమేష్ఠి యిష్టమిడు తచ్చేష్టావళీహృష్టుఁడై. 61

మ. తమధర్మంబునువీడి యన్యమగు నాధర్మంబునన్ లాభలో
భమునన్ జొచ్చి పరస్పరేర్ష్యలను సర్వధ్వంసమున్ జేసి లో
కము దావాప్తికి సర్వమానవులు శంకల్ స్వార్థతాధిక్యము
ఖ్యమహాభేదములందలంగి మనెనో నన్యోన్యసఖ్యంబునన్. 62

చం. చివరికి వాసిదేజయముఁ జన్మయసౌఖ్యముఁ బంచభూతస
త్త్వవిమలసేవయున్ యశముఁ బ్రాభవరీతి. స్వధర్మమార్గమే
తవిలి చరించు నెవ్వఁడు వృథన్ సుఖరాజిఁ గలంగకుండ న
న్యవివిధ ధర్మరాజిని రవంతయు జూరక లాభవాంఛలన్. 63

శా. ఆదర్శంబితఁడే యటంచు సకలాశాంతస్థవిజ్ఞానులుల్
వాదంబుల్ వొనరింప భూరిగుణసంపన్నుండు ప్రజ్ఞాయుతుం
డౌదార్యాన్వితుఁడున్ సువిక్రముఁడునై యత్యంతమున్ దత్ప్రజన్
వేదోక్తంబగురీతిఁ బాలనముఁ దెల్విన్ జేసె నాత్మోన్నతిన్. 64

ఉ. సార్థకనాముఁడై సకలసద్గుణధాముఁడునై యమేయుఁడై
వర్ధిలు బుద్ధిసాగరుని ప్రజ్ఞయు సాయముగాఁ బ్రసాదుఁ డే
స్పర్ధలు లేక శాంతిమెయిఁ బాలనఁజేయఁగఁగల్గె సౌఖ్యసం
వర్ధిలెల రాజ్యమును భ్రాభవమేర్పడ రక్తిఁ జొప్పడన్. 65

ఉ. శ్రీయుతమై యమేయము, నజేయమునై, ఘనరమ్యహర్మ్యశో
భాయుతమై, సమస్త విభవస్ఫుటమై విబుధాళిసేవ్యమై
న్యాయమహాపథానుసరణస్ఫురణాఢ్యజనప్రకీర్ణమై
హాయినిఁగూర్చె వారిపురి మిన్నపురంబుల మేలుబంతిగన్. 66

సీ. రాగంబు శూన్యంబు రాగమేయున్నచో
ఘనభవబంధమోక్షంబునందె
క్రోధంబు శూన్యంబు, క్రోధమే యున్నచో
బహుజన్మకారణ వ్యాప్తిమందె
లోభంబు శూన్యంబు లోభమే యున్నచో
నార్జితశాంత శమాదులందె
మోహంబు శూన్యంబు మోహమేయున్నచో
ప్రత్యగాత్మైక్య పథమునందె

గీ. మదమహంకారమ్యంబు మదముచ్చు మమత నణప
మత్సరముకామ్య మదియున్న మలములందె
భువిని దివిఁ జేయు కీలకముఁ గను ఘనులు
నాపురములోనఁ బొల్చు శాస్త్రిస్వాములు మనులు. 67

ఉ. వేదములంబఠించుటయొ వేదమహార్థములన్ వచించుటో
శ్రౌతమఖముల్ ఘటించి సుఖియించులఁ దేలఁగఁ జాలు సంతతా
హ్లాదప్రధాన నెల్లరు మెలంగఁగ నేర్చు విధిన్ విధించుటో
కాదని స్వప్రయోజనముఁ గాంక్ష స్వధర్మము వీడరాద్విజుల్. 68

కం. బాహుబలమునఁ జతుర్భుజ
నాహవముల గెలువఁ జాలు నపరిమిత బలో
త్సాహాన్వితులుఁ బరార్థ
స్నేహితులుఁ బ్రపంచహితులు నిఖిలనృపసుతుల్. 69

కం. తమబలవిద్యాసర్వ
స్వము నెల్లస్వామిను ధర్మసంస్థాపనఁగా
క మదమ్మునఁ దుచ్ఛపు స్వా
ర్థమునకునై వాడరచటి రాజకుమారుల్. 70

చం. ఒకటను లేసి వస్తువుల నొక్కటఁ దెచ్చుచు నొంచుఁగూడ మా
లకుఁ బడకుండ, సుంత మిగులంగఁ గ్రయించియు శ్రీలనర్థనా
యకుఁ బుకుడింపజాలియును న్యాయమదప్పర కష్టదైన న
త్యకలు మజీఫులర్యజను లార్యమహాజను లన్నిభంగులన్. 71

కం. వినయము, భయమును, భక్తియు
ననుకూలతఁ, బ్రియము, క్షమయు నలర ద్విజులకో
పిడకోలఁది సమితినాహో
యస్త్రనిరూషి మెలంగుచుందు రచ్చటిశూద్రుల్. 72

మ. తనదాన్యంబుల నేసమస్త్రయయినన్ దారొక్కన్నఁ దామన్యుల
ట్లు మహోద్యోగులైనను 'ఏమయిన' దంటల్ మాని తామందునన్
దమకర్తవ్యముఁ బూర్తిఁ జేసి తుత్రిలోఁ దన్ముక్తులై యెల్లరున్
విమతివ్యాళిమృగేంద్రులై యతులశాంతిన్ గాంతు రెల్లప్పుడున్.

మ. నడువంగష్టమటంచుఁగాని నడువంగష్టంబులౌ వానినిన్
విడువన్భావ్యమటంచుఁగాని విధులన్ వీడంగ నూహింప, కె
క్కుడుశ్రద్ధన్ విహితప్రకారముల సంకోచంబు లేకుండ నె
య్యెడ నెవ్వారికి వారు వర్తిలుదు రెంతే మోదమేపారఁగన్ 74

శా. తద్రాజ్యాంతరసీమలన్ వెలయు కాంతల్, సర్వవిద్యాప్తులన్
భద్రోపాయములన్ బలాఢ్యులను రూపంబందునున్ మించి ని
ర్నిద్రప్రక్రియ భర్తలన్ శిశువులన్ స్నేహస్వభావానఁ జం
చత్ప్రీతిన్ గడుసాయపడుదురు మహోత్సాహోన్నతిన్ బేర్చుచున్.

చ తమతమజాతికిం దగు విధంబగు ధర్మము నెల్ల వారు ని
త్యముగను సమాచరించి, యిసుమంతపరస్పరభేదబుద్ధియున్
భ్రమయును న్యూనతాధికతరస్థితులు న్మద మీసు లేక శాం
తిమెయిని వర్తిలంగలరు తెనవమీఱఁ బ్రజాళి యచ్చటన్. 76

మ నికసద్గ్రామయోగ్యధర్మతతులన్ నిత్యప్రమోదంబుఁ గూ
ర్ప జనుల్ వర్తిలువారె కాన పరధర్మంబందు సంప్రీతి ని
ల్పి జడత్వంబున యుక్తపూ తమక్రియాళిన్ హీనులై యున్నతిన్
బ్రజలందున్ గనఁగోరువారి నటఁ జూపన్ నేర మేమెక్కరిన్. 77

మ. పటుయంత్రమ్మున నెట్టిదోషముల సమర్పింపంబడ్డ భాగాముల
చ్చటనేయుండక మారుచున్నయెడ నీమన్మాత్రమున్ యంత్రమె
ప్పటియట్లాపనిరీతి జాతులను నిల్పంబడ్డ ధర్మాళి నుం
డుబఁగోనాఁడె కలంగుచున్న యెడఁ గీడుల్గల్గు నృపోత్తమా! 78

శా. ఆయంత్రమ్మున నేవిభాగమును నాయాస్థానరాజిన్ మహా
మేయంబౌ విలువన్ వహించునటు, నెమ్మిన్ సర్వజాతుల్ సదా
స్వీయస్థానములన్ సమానఘనతన్ జెందున్ బరస్తంబులై
పాయున్. గాన స్వధర్మమే సతము సల్పన్ జూతు రెందున్ బ్రజల్॥

మ. ఎపుడున్ బైపయిఁ దోఁచు భేదములు లేకీజాతు లేపారునం
టపహాస్యప్రద, మైనఁ గన్పడు విభేదానీకముల్ లేవి స
ర్వపదార్థస్థితసచ్చిదాత్మ, కలతత్వమ్మెంచి యానంగపూ
ర్ణపథంబందుఁ బరస్పరప్రియముమై రంజింతు రెల్లారలున్। 80

మ॥ సతతమున్ భేదములన్ గనంబడుట నైజంబౌ జగంబందు భే
దతతుల్ బాపి సమంబు సేయుటకు యత్నంబుల్ వృథా యంచు సం
తతమా భేదములన్ మునుంగని యభేదజ్ఞానమున్ నేర్చి ధీ
రత వర్తిల్లెద రీ పరస్పరమ దేశ్యత్యక్త పేమాత్ములై. 81

మ. అవివేకంబునఁ బరస్పరేర్ష్యలును గార్పణ్యంబున్ వివాదంబులున్ దృ
ష్టిఁ విడంగన్ జనుల్ కులంబులను దన్నర్ష్యంబులౌ వృత్తులా
ద్యవినిగ్రహవిధానకర్తలుచు నుద్యచ్ఛాంతి నేవారుచున్
భువి దారిద్ర్యపిశాచముక్తులయి సమ్మోదింతు రెంతేనియున్॥ 82

కం. న్యూనాధిక జాతులలో
న్యూనాధిక వైభవము నుండిన జనులన్
బూనుచు నీచోచ్చతనము
లానంద మెసంగదు సమానభావతతిన్॥ 83

చ. హృదయములన్ బరస్పరవిభేదముల గారవిశాలభావముల్
సదమలతన్ వివేకమును జక్కఁగ నేర్పకయున్న నేరతన్
బొదలఁగ జేయ నైక్యమునఁ బూనెడి యత్నములెల్ల వ్యర్థమౌ
టఁ దలఁచుచున్ సమత్వమును బోషింగ నవేస్తురు భేదరాజినిన్. 84

క॥ స్థిరుఁడై సుఖకరుఁడై గుణ
వరుఁడై యతులచతురంగబలభాస్వరుఁడై
సురుచిరుఁడై రిపుహరుఁడై
నరవరుఁ డనవరతము బోలగి సకలలను బ్రోచెన్॥ 85

గీ. సకలసద్గుణములు గల్గి చతురుఁ డగుచుఁ
బ్రజల బిడ్డల రీతి, గాపాడుచుండి
వారి విశ్వాసమున్ బొంది పతి యుండు బ్రజలు
నలరిరి శిరమ్ము నిలువ రావయవము లట్లు. 86

సీ. ఘనసుదర్శనుఁడౌట జ్ఞానధాముఁడునౌట
నగధరుం డెలమిఁ బన్నగధరుండు
శ్రీశోభితుండౌట జితమన్మథుండౌట
మారతాత మతికుమారతాత

సద్వనమాలియై సదిహీనమాలియై
మాధవుండాతడు మాధవుండు
భోగమాధవుఁడౌట భోగదీప్తతవీశ
వాహనుండుఁ గవీశవాహనుండు

గీ. రూపవిక్రమశాలి సుకీర్తిభోగి
ఘనవివేకాదియుక్తుఁ డానవపతియు
సకలమున దేవసేవితసచ్చరిత్ర
నాగ్రపీఠమి శ్రీఘనుం డాతఁడగును. 87

కం. రూపంబు [illegible]
మెప్పును [illegible] చింతియు నాగా
[illegible]
[illegible] ంటిమించి సృష్టిసఁ బొందెన్ 88

మ. [illegible] గ్రీష్మమునందు జలమాకర్షించి యాలోకమి
[illegible] సస్యవృద్ధస్థిమై
యమున [illegible] బన్నులంగాంచు న
య్యాదుమాల్ [illegible] సమస్తక్షితిన్.

మ. [illegible] సంరక్షింపగా [illegible]
[illegible] వృద్ధుఁడై [illegible]
[illegible] సస్యవిపక్వ [illegible] మ్యముల్ తీర్చుకో
[illegible] సస్యంబునన్ 90

మ. [illegible] నాప్రపాలుఁ [illegible]
యుక్తమిత్రాప్తపురోహితాదిపరివారావేష్టితుండై సభన్
[illegible] బోయలును [illegible] ముల్ వచ్చి కా
నుకలన్ దీర్చి [illegible] మొక్కి వినయానూనాత్ములై నిల్చుచున్.

మ. అమి [illegible] సింహాశ [illegible] భల్లూకఖ
[illegible] దినాటముల్ మిగుల లెక్కన్నిక్కి రొక్కమ్ములన్
[illegible] సీమలను స్వేచ్ఛన్ దొచ్చి తామెల్లచో
ట్ల మదింబొప్పుఁ [illegible] గుచుంట [illegible] నాథుఁ డాలించుచున్.

ఉ. ఇంతగ క్రూరసత్త్వములు వృద్ధినిఁ జెందెడిదాఁక నేల ర
క్షాంతయు శ్రద్ధఁదీసికొన సైరని మంత్రులవైపుఁ జూచి గో
రంతకొఱంత లేక మృగయార్థము సర్వము నాయితంబుగా
వింగుకుగాక శీఘ్రమని వేగము యానతినిచ్చె నయ్యెడన్. 93

ఆ. అలఘుతరముల్గల యద్రికార్యావళి
పూత్రఁదీర్చి యుష ఉమాందిగతిసి
వెటఁగోర్కె సభనునాటికిఁ జాలిం దె
రిగావిజితరిపుండు పృథునకుండు, 94

మ. దిరి శరీసింపవానకాదులును నుద్యద్వ్రాంగగోవక్రముల్
మురియున్ విగ్నునుఁగంపలున్ నలులుకుల్ ఘగాగంగాకోష్ఠంబ్రు దు
ర్భరశాసనగాంకాంతపరిపువాత్రతాగిశాతాయు
ర్వారిముల్ గోటుల గలగుల్ గాని మహోత్కటంబన్వెజృంభింపగన్.

చ. ప్రభుతింకుంను భూభరణభార మమాత్యులకప్పగించి జం
తుభయము మాన్చ గుణోన్నతి నందరిఁ బెట్ట ప్రభాకరాభస
న్నిభఘన తేజమొప్ప గణేయము గగ్రచమూసమేతుఁడై
సభయముగన్ రిపుగాత్రమము సంచలమాఁ ప్రయాణమైతగన్.

క. అవనీసురసుభనూ ప్తులు
నన గానావితుల తగులు నకైవనుతులున్
కవిగాయక సన్నుతులును
సవినళిముగ నెలను నధిప పరిగన్ వసికిన్. 97

క. కతిపయప్రయనంబుల న
త్యతిలోకపరాక్రమాట్యుఁ డరిగి యరిగి యు
న్నతిఁ జేరెఁ బుణ్యగణ్యము
సతులప్రగిరిగణ్యమును మహారణ్యమటన్. 98

ఉ. మాటులఁ బెట్టియున్ వలలుపాయలఁ బన్నియుమచ్చులుంచియున్.
వాటపుఁగాపుగాయుమను వన్యమృగప్రకరమ్ములన్ సమ
ఘాటిత చిత్రవాద్యములఁ దత్తలముల్ విడనాడఁజేసి యా
రాటమునన్ గలంగి చెదరంగ నొనర్చిరి వేటకుల్ వెసన్. 99

ఉ. కొన్నిటి బాణజాలములఁ, గొన్నిటి శూలపుఁబోటులన్ గడన్
గొన్నిటి ముష్టిఘాతములఁ గొన్నిటిఁ గ్రూరమృగావళిన్
మహాపన్నతనొందఁ జేయుచు నృపాలుఁడు భూరివినోదమొప్ప
వేటన్నడిపించె సిస్తులభటప్రకరంబులతో వనంబునన్. 100

గీ. క్రూరమృగములఁ బెక్కింటిఁ గూలనేసి
చెంతవిశ్రాంతిఁ గొనఁ జింతసుంత పొడమ
పాదచారియై వనిని నృపాలవరుఁడు
చనియె నొకస్రవంతీతటమ్మునకు డీల. 101

గీ. చెంతనున్నట్టి మునిపల్లెఁ జేరి యచట
తపస్సీయులతో ఘనులఁ బెద్దలను గొలిచి
భవ్యవిషయాళి నెఱిఁగి దీవనలనొంగి
యటులితాకర్షణీయ దృశ్యములఁ గాంచి. 102

కం. సైన్యవర్గాలు బరివారము
లన్యులు సచివులును దన్ను నచ్చట కొలువ
మాన్యుఁడు ప్రసాదనరపతి
వన్యస్థలి వీడి యరిగి స్వపురోన్ముఖుఁడై. 103

కం. రాకాశశిరాకకుప్పి
రాకరము కరంగి కోరలు నాకగతి ప్రా
మీఁకాంతి రాక కలరి పు
రౌకసు లుప్పొంగి చెలగి రుత్సాహమునన్. 104

చం. మదమునఁ గత్తిఁ జూపి కడునన్నసగన్న నృపుండు కాపెస్
ముడమునఁ బ్రేమఁ జూపి మనముల్ గొని యుండిన నేతఁ గూటం స
ద్ధృదయము మీఱి నెల్లరును దీవన లాగతులిచ్చి పొల్చిరొ
ప్పిదముగు నెమ్మనమ్ములను పెద్దలుఁ బిన్నలు సంతసంబునన్. 105

మ. అకలంకార్థికతౌక్యసాంఘికమహోద్యోగ్యోన్నతాముష్మికై
హికసన్నైతికరాజకీయవిధులం డెందంతేనియారోగ్యవ
ర్ధకమార్గంబులఁ జేరఁగా బ్రతినరం బ్రజ్ఞాన్వితుం జేయుటన్
సుకరంబయ్యెను వారిపాలనము విజ్ఞుండైన యాతేనికిన్. 106

మ. సచివశ్రేష్ఠుడు బుద్ధిసాగరుని ప్రజ్ఞాయుక్తిశక్తుల్ స్వకీ
యచమూరాజియు నాత్మబుద్ధియు ప్రసాదాఖ్యావనీపాలు శ
స్త్రచయార్తిప్రదుఁ డాగ స్వీయజనసంతోషప్రదుండౌ గానొన
ర్చి చతుర్వ్యాప్తి పరీత క్రియయుక్తిఁ జెచ్చొందఁ జేసెం గడున్. 107

ఉ. ఎట్టియనర్థము లొనగూడు నట్టి విరుద్ధనాసక్తి ద్రోచుచున్
జట్టము జేయలేని పని చక్రిశిబోధిలోనఁ బ్రసంగము నా
దిట్ట సుగోష్ఠులన్ మిగుల దీప్తని వ్యాప్తి నొసర్చి యెల్లెడన్
గట్టిగ నీతిమార్గమునఁ గట్టి దివంగమనుఁ జేసె భూస్థలిన్. 108

మ. ఎది నేర్వంగని యున్న నన్యమగు నెన్నో విద్యలున్ లొంగు నె
య్యది నేర్వంగనకున్న నన్యమగు విద్యల్ వ్యర్థతం గూర్చునో
యది నేర్వంగని యుంటఁ బెక్కురిహలోకాముష్మికాధ్యాత్మకే
తదుగూఢాంతిసుజ్ఞాని సిద్ధమొయి పొందంగ్ర ప్రెక్కువ్వడిన్.

మ. బలమున్ రూపము వైభవంబుఁ బలమున్ భాగ్యమున్ గల్గియు
న్నలవంబున్ విషయప్రసక్తి మగనాఁ దంభంబునుం బొందమిన్
వెలయుప్రాంతాల విరక్తమై పతి కెలిన్వెంగు నయ్యేడు విం
తంతుకుం దాంటిగ నిల్చియుండగు నెన్నం జూచ్చి రెల్లారటన్.

శా. వేదాంతప్రతిపాదితాంచిత మహావిజ్ఞానమార్గంబునన్
దేదీప్యుండు మనోపచక్రియల యం దేహప్రవర్తిల్లునో
మోహంబాతిశయం బడ్డు సుగుణముల్ పూర్ణంబుగాఁ బొంది యా
హ్లాదించెన్ ఘనశాంతియున్న కచెట్టుబ్బురనం తోఁచెన్. 111

మంజుభాషిణి: సుకృతార్యగణ్యవిచారభాసురా!
శ్రితజనస్తుకామ్యవిశుభ్రమందిరా!
దితిజాళిభీతికరధీరసంగరా!
క్షితిజామనఃకమలచిత్రభంగరా! 112

కవిరంజ సాహేషము--

మహనీయదివ్యమహిమాపూర్ణపోషితసర్వలోకధీరా
మహితాళిభీకర మహాసమరాంగణనైపుణీవిచారా
తుహినాంశువక్త్రపరితుష్టబహుక్రతుభుజ్మనుష్యవారా
మహిజామనఃప్రియతమప్రతిభాయుతచారుసంప్రచారా!

మంగళమహాశ్రీవృత్తము:—

అర్కకులజాతమునియాగజయదాతినగజాధిపశరాసనవిరామా
తర్క—నిరవద్యాగమశాస్త్రసువిచారమహితేక్షి, విభవాహృదయధామా
కర్క-శవివాదరిపుకాంతయముదాల దశకంఠమదభంగకరనామా
మర్క-టపతీశఘనమానిహృదయధైర్యశగమిత్రమహిజయరామా.

గద్యం.— ఇది శ్రీగాంధారానుకంపాకటాక్షలబ్ధకవితాధారేయ
కౌండిన్యగోత్రపవిత్ర ముక్త్యావంశేయ
పారానారాకాసుధానిలయ కామేశ్వ
రాంబాపూర్వనారాయణార్యతనయ
విబుధవిధేయ శ్రీసుబ్బరాయ
ప్రణీతంబైన నిరోష్ఠ్య
సానంద కావ్య మంజరి
పంచమాశ్వాసము

సంపూర్ణము.

# తప్పొప్పుల పట్టిక.

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 1 | 3 | సకలాప | సకలావ |
| 3 | 5 | మిత్ధజగత్పరితోషతంబు | మిద్ధజగత్పరితోషదంబు |
| 3 | 6 | శాపనిమత్ప్రతిపాది | దాగమశీర్షనిబోధి |
| 3 | 15 | యడియాప | యడియాస |
| 8 | 5 | నఘపొంత | ఘనఘనాఘనముపొంత |
| 9 | 15 | కోశలన్ | కోసలన్ |
| 9 | 24 | మంతుర్ | మఱతుర్ |
| 10 | 2 | కళన్ | కళల్ |
| 10 | 22 | దిట్టవౌయూ | దిటవమానీ |
| 13 | 11 | ధారిణీతలికిన్ | ధారిణీస్థలికిన్ |
| 14 | 7 | నీరదు | న్నీరద |
| 14 | 10 | ఖజ్యోతనా | ఖద్యోతనా |
| 16 | 4 | గాసి | గాన |
| 16 | 14 | కోమలత | కోమలతర |
| 17 | 14 | ప్రత్త్రాదుల | పుత్త్రాదుల |
| 18 | 6 | కాంచు | కొంచు |
| 18 | 14 | స్త్రీ | నీస్త్రీ |
| 20 | 3 | దుతులిత | దతులిత |
| 22 | 4 | నిశ్శేష్టులై | నిశ్చేష్టులై |
| 22 | 5 | దబృషి | నాఋషి |
| 22 | 23 | నెతిగు | నెఱుగు |
| 23 | 22 | నిజేసు | నిజేశు |
| 24 | 7 | దద్సంగాన | దత్సంగాన |
| 24 | 16 | లేము | లేదు |
| 25 | 4 | గూర్చునన్ | గూర్చున్ |
| 27 | 8 | నెవ్వాకిన్ | నెవ్వానికిన్ |
| 27 | 18 | తతాత్మజుఁడు | దదాత్మజుఁడు |
| 28 | 17 | డగ్గి | డద్ది |
| 32 | 19 | దన | గల |

| | | | |
|---|---|---|---|
| 34 | 7 | దరింపన్ | ధరింపఁగ |
| 34 | 10 | నట్టు | నట్టి |
| 34 | 25 | దృష్టు | దృష్ట |
| 35 | 20 | పూర్ణుడై | పూర్ణుఁడై |
| 35 | 24 | నెండఁ | నెండెఁ |
| 36 | 1 | గణ్వత | గణ్యత |
| ,, | 6 | హానక్రీడ | హాననక్రీడ |
| ,, | 18 | మెట్టిఘట | నెట్టెదుట |
| ,, | 19 | బెనంగ | బెనఁగ |
| 37 | 15 | కతల్ | కడఁ |
| ,, | 13 | నత్వోత్సాహి | సత్యోత్సాహి |
| ,, | 16 | జంతాంద్రిదుఁ | జంద్రిందుతాఁ |
| 38 | 6 | తుండగా | తుండుగా |
| ,, | 9 | మేతన్నామక | మేతన్నాయక |
| 38 | 15 | జేయ | జేయవు |
| ,, | 16 | చలిమయ | చలితుఁజేయవు |
| ,, | 25 | దశత | వశత |
| ,, | 28 | కన్పడెనంబరవీథి | కానగనవ్యోమమింట |
| 39 | 1 | వర్తనముల | వర్తనమునూల |
| ,, | 24 | రఘూద్వంశ | రఘూద్వంశ |
| ,, | 28 | స్పృష్ట | స్పష్ట |
| 41 | 9 | చతుర్రిదు | చరితుర్రిడు |
| 41 | 22 | న్నన్నర | నన్నర |
| 42 | 2 | నచ్చైనటు | నచ్చినటు |
| 42 | 3 | యాత్మైకేక్ర | యాత్మకేక |
| 42 | 20 | వ్యాదిగ | వారిన |
| 43 | 3 | బట్కి | బల్కు |
| 43 | 1 | తదవులనుండీ | తడవులనుండి |
| 43 | 4 | వ్యాధాళి | వ్యధాళి |
| 43 | 4 | వ్యర్దమగు | వ్యర్థమగు |
| 44 | 8 | ముహృదయ | మునిహృదయ |
| 44 | 10 | (నిశ్శ్రేయసగన్ | నిశ్శ్రేయసఁ |

| | | | |
|---|---|---|---|
| 45 | 1 | యూజ్ఞ | యాజ్ఞ |
| 45 | 1 | సత్మ్రంతముఁ | సత్యాంతమున్ |
| 45 | 3 | ధన్వత్వము | ధన్యత్వము |
| 45 | 4 | న్మధుండు | నాధుండ |
| 46 | 1 | సీరియుశౌరి | శౌరియుసీరి |
| 46 | 22 | మ గ్గునొనర్చి | నుగ్గునొనర్చి |
| 47 | 22 | రాజ్యామాత్య | రాజామాత్య |
| 48 | 11 | శిద్దుండౌ | సిద్ధుండౌ |
| 49 | 5 | దత్ప్రిజాని | దత్రుపజా |
| 49 | 11 | యచ్ఛ్చటన్ | యచటన్ |
| 50 | 7 | నిమేషంబట్టి | నిమేషంబటి |
| 53 | 1 | శాలికలోట | బాలికవోట |
| 53 | 25 | కికయాయి | కిక్కుయాయి |
| 53 | 27 | మండితుండూగు | మండితుండునగు |
| 54 | 10 | డొక్కుడు | డొక్కుండు |
| 57 | 4 | వచించిరెంత | వచించెనెంత |
| 58 | 3 | నాటిఁగోతె | నాఁటఁగోతె |
| 60 | 3 | బంపెనతింపగ | బంపితినంపగ |
| 62 | 24 | కెల్లారన్గదుఁ | మర్త్యానీకముల్ |
| 64 | 2 | న్నిల్పుచు | నిల్పుచు |
| 64 | 3 | దుస్సాఢ | దుస్సాధ |
| 67 | 13 | నిక | నిజ |
| 67 | 17 | సమర్పం | సమర్పం |
| 67 | 28 | రెల్లారలుఁ | తమ్మెల్లరకుఁ |
| 68 | 12 | జేదతతిన్ | భేదతతిఁ |
| 69 | 5 | సుసిక్షి | సుశిక్షి |
| 70 | 21 | పయనంబుల | గమనంబుల |
| 71 | 5 | కూర | క్రూర |
| 71 | 21 | కాపెన్ | కాకపెన్ |
| 72 | 9 | నెన్వే | నెన్నె |
| 72 | 16 | రెల్లారటఁ | రండెల్లరుఁ |